

# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు

**Voice of the leader**

జూలై 21వ తేదీ నుంచి నెల రోజుల పాటు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రవ్యాప్తంగా ఓటర్ల జాబితా సమగ్ర సవరణ కార్యక్రమం జరుగనుంది. బూత్‌స్థాయి అధికారులు ఇంటింటికి వచ్చి ఓటర్ వెరిఫికేషన్ చేపడతారు. ఈ సందర్భంగా మీ ఓటు ఉందో లేదో చెక్ చేసుకోండి. ఓటు లేకపోతే తక్షణమే ఓటరుగా మీ పేరు నమోదు చేసుకోండి. ఓటు వేయడం మన బాధ్యత. - చంద్రబాబునాయుడు

FIRST TELUGU MULTIMEDIA E-PAPER

## "నా కనుమూతతోనైనా నీ కళ్లు తెరువు జగన్‌రెడ్డీ!"




చిత్తూరు జిల్లా కుప్పం శాసనసభ నియోజకవర్గంలో శనివారం రాత్రి ఒక దారుణం జరిగింది. జగన్‌రెడ్డి అధికారంలోకి వచ్చినప్పటి నుంచి విచ్చలవిడిగా జరుగుతున్న భూకబ్జాలకు అడ్డం పడుతూ ఒక పేద రైతు ఉరి వేసుకుని ప్రాణం తీసుకున్నాడు. ఎంతో మంది అధికారులను ఎంత వేడుకున్నా, ప్రాధేయపడినా తనకున్న ఒకే ఒక ఎకరం పొలాన్ని వైసీపీ నేతల కబంధహస్తాల నుంచి కాపాడుకోలేక ఆపేద రైతు అసువులు బాశాడు.

కుప్పం నియోజకవర్గం గుడిపల్లి మండలానికి చెందిన ఆ పేదరైతు పేరు గోవిందప్ప. తనకున్న ఎకరం పొలంపై ఆధారపడి కుటుంబాన్ని లాక్కొస్తున్నాడు. ఆయన పొలంపై అధికార వైసీపీ రాబందుల కళ్లు పడ్డాయి. ఇంకేముంది.. దొంగ సంతకాలతో ఆక్రమించుకున్నారు. తనకు మిగిలిన జీవనాధారమైన ఆఎకరం పొలాన్ని దక్కించుకోవడానికి గోవిందప్ప నానా పాట్లు పడ్డాడు. అయినా వైసీపీ రాబందులు, వారు చెప్పినట్లు నడుచుకునే అధికారులు ఏమాత్రం కనికరించలేదు. దీంతో విసిగి వేసారిన గోవిందప్ప బ్రతుకు పట్ల ఆశలు కనుమరుగవడంతో ప్రాణాలు తీసుకోవాలనుకున్నాడు. గుడుపల్లె మండల కార్యాలయంలోనే ఫ్యానుకు ఉరేసుకుని తనువు చాలించాడు గోవిందప్ప. ఆఫీసులోని ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి ఫొటో సాక్షిగా ఈ హృదయ విదారకమైన సంఘటన జరిగింది. ప్రాణాలు తీసుకుంటూ... "జగన్‌రెడ్డీ! నీ పాలనలో నాలాంటివారికి న్యాయం దొరకని దుస్థితికి నేను బలౌతున్నాను, ఇకనైనా నువ్వు కళ్లు తెరువు" అంటూ గోవిందప్ప తుదిశ్వాస వీడాడని ఈ దారుణ ఘటనకు సంబంధించిన వివరాలు తెలిసిన స్థానికులు అంటున్నారు.

కానీ.. ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి కళ్లు తెరుస్తాడా? తన జుగుప్సాకరమైన పాలనలో ఇష్టారాజ్యంగా ఏలుతున్న భూకబ్జాదారులను అదుపు చేస్తాడా? అది జరిగే పనికాదంటున్నారు ఆయన నైజం పూర్తిగా తెలిసినవారంతా.

## ఓటరు మహాశయులారా మేల్కొండి

**చంద్రబాబు పిలుపు**



అమరావతి: చెక్ యువర్ ఓట్.... గెట్ యువర్ ఓట్..అంటూ టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు ప్రజలను చైతన్యం చేస్తున్నారు. ఓటు మన బాధ్యత... ఓటుతో భద్రత....ఓటుతోనే భవిష్యత్తుకు భరోసా అన్నారు. ఈ నెల 21వ తేదీ నుంచి ఎలక్షన్ కమిషన్ తలపెట్టిన ఓటర్‌జాబితా పరిశీలన కార్యక్రమంలో భాగస్వాములు కావాలి అంటూ సోమవారం ట్విట్టర్‌లో పిలుపు ఇచ్చారు. జూలై 21వ తేదీ నుంచి నెలరోజుల పాటు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా ఓటర్ల జాబితా సమగ్ర సవరణ కార్యక్రమం జరుగనుంది.

మిగతా 3వ పేజీలో..

## అధికారంలోకి వచ్చాక సహకార డెయిరీలను తెరిపిస్తాం!



- ఏపీ పాడిపరిశ్రమను దేశంలోనే నెం.1గా తీర్చిదిద్దుతాం
- ఒంగోలుజాతి పశు అభివృద్ధికి చర్యలు చేపడతాం
- పాత గ్రానైట్ పాలసీతో ఉపాధి అవకాశాలు కల్పిస్తాం
- పాడిరైతులతో రచ్చబండ కార్యక్రమంలో లోకేష్

5

నరసరావుపేట డాక్టర్...

## దోపిడీ మాస్టర్



- అధికారం అండగా అడ్డగోలు దందాలు
- వృత్తిపరంగా వైద్యుడు.. మచ్చుకైనా కనిపించని సేవా గుణం
- ఎమ్మెల్యే కబ్జా కోరల్లో నియోజకవర్గం
- రుషికొండలా మారిన కోటప్పకొండ
- వసూళ్ల రాణిగా మారిన ఎమ్మెల్యే భార్య

10,11

| యువగళం పాదయాత్ర | ఇప్పటి వరకు నడిచిన దూరం: 2082.9 కి.మీ. | 17-7-2023 నడిచిన దూరం: 12.8 కి.మీ. |
|---|---|---|

# జీవనాడి పోలవరంపై గళమెత్తండి

- విభజన చట్టం హామీల అమలులో వైసీపీ ఘోర వైఫల్యం
- 31 మంది ఎంపీలు ఉండి సాధించింది ఏంటి?
- వారున్నది జగన్ కేసుల లాబీయింగ్ కోసమే తప్ప...రాష్ట్రం కోసం కాదు
- రాష్ట్రంలో విధ్వంసక పాలన, గాడి తప్పిన శాంతి,భద్రతలపై పార్లమెంట్‌లో మాట్లాడండి
- జాతీయ ప్రాజెక్టుపై రాష్ట్ర ప్రభుత్వ తప్పిదాలను కేంద్రం దృష్టికి తీసుకువెళ్లండి
- టీడీపీ పార్లమెంటరీ పార్టీ సమావేశంలో ఎంపీలకు చంద్రబాబు సూచన



హైదరాబాద్:రాష్ట్ర జీవనాడి పోలవరం ప్రాజెక్టుపై పార్లమెంటులో గళమెత్తాలని పార్టీ ఎంపీలకు టీడీపీ అధినేత నారా చంద్రబాబునాయుడు సూచించారు. విభజన చట్టం హామీల అమలు ద్వారా రాష్ట్ర ప్రయోజనాలు కాపాడడంలో వైసీపీ ప్రభుత్వం పూర్తిగా విఫలం అయ్యిందన్నారు.ఈనెల 20వ తేదీ నుంచి పార్లమెంట్ సమావేశాలు జరగనున్న నేపథ్యంలో పార్టీ ఎంపీలతో చంద్రబాబునాయుడు హైదరాబాద్‌లోని తన నివాసంలో సోమవారం సమావే శం అయ్యారు. పార్లమెంట్ సమావేశాల్లో రాష్ట్రానికి సంబంధించి ప్రస్తావించాల్సినసమస్యలపై చర్చించారు.

10 ఏళ్ల రాష్ట్ర విభజన చట్ట కాలపరిమితి మరి కొద్ది నెలల్లో ముగుస్తున్నా...వైసీపీ ప్రభుత్వం రాష్ట్ర హక్కులు కాపాడ లేకపోయిందని చంద్రబాబు అన్నారు. 31 మంది ఎంపీలు ఉండి....కేంద్రం నుంచి రాష్ట్రానికి వీళ్లు ఏం సాధించారో ప్రజలకు చెప్పాలన్నారు. ప్రత్యేక హోదా తెస్తానని ఊరూరా తిరిగి ఓట్లు వేయించుకున్న జగన్‌రెడ్డి... ఈ నాలుగేళ్ల కాలంలో రాష్ట్రానికి కనీసం ఒక ప్రాజెక్టు గానీ, ఒక సంస్థనుగాని తెచ్చారా అని ప్రశ్నించారు. టీడీపీ చొరవతో రాష్ట్రంలో ఏర్పాటు అయిన కేంద్ర సంస్థలకు ఈ నాలుగేళ్లలో కనీసం నిధులు కూడా తేలేక పోయారని విమర్శించారు. రాష్ట్రంలో ప్రజా సమస్యలపై, ప్రాజెక్టులపై ఒక్క ఎంపీ కూడా ఒక్క సారి కూడా కేంద్రానికి విన్నపం చేసిన దాఖలాలు లేవని ఆయన అన్నారు. విశాఖ రైల్వే జోన్, మెట్రోరైలు, వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి నిధులు సహా ఏ ఒక్క ప్రాజెక్టు విషయంలో కూడా వైసీపీ ప్రభుత్వం కేంద్రం నుంచి ఏమీ తేలేకపోయిందని విమర్శించారు. జగన్ తన కేసుల విషయంలో లాబీయింగ్ కోసమే తన పార్టీ ఎంపీలను వాడుతున్నారు తప్ప... రాష్ట్ర ప్రయోజనాలపై వారికి కనీస బాధ్యత లేదన్నారు. వైసీపీ ప్రభుత్వానికి అప్పులు తెచ్చుకోవడంపై ఉన్న శ్రద్ధహక్కులు సాధించడంలో లేదన్నారు. తాము ఎంపీలమన్న విషయం వైసీపీ ఎంపీలు ఎప్పుడో మరిచిపోయారని... వాళ్లు ఎంపీలు అని ఇటు రాష్ట్ర ప్రజలూ గుర్తించడం లేదన్నారు. వారి పనితీరు అంత దారుణంగా ఉందని చంద్రబాబు నాయుడు అన్నారు. రాష్ట్రంలో పూర్తిగా గాడి తప్పిన శాంతి, భద్రతలు, విధ్వంసక పాలనపై పార్లమెంట్‌లో మాట్లాడాలని ఎంపీలకు చంద్రబాబు సూచించారు. స్వయంగా కేంద్ర మంత్రులే రాష్ట్రంలో పరిస్థితులపై ఆవేదన వ్యక్తం చేసిన నేపథ్యంలో... రాష్ట్ర పరిస్థితులను పార్లమెంట్ వరకు తీసుకువెళ్లాలని సూచించారు. అక్రమ కేసులు, దళిత గిరిజనులు, బీసీ, మైనారిటీ వర్గాలపై జరుగుతున్న దాడులను పార్లమెంట్ దృష్టికి తీసుకువెళ్లాలన్నారు.

రాష్ట్ర ప్రభుత్వం తన అసమర్థత కారణంగా తప్పుల మీద తప్పులు చేసి జాతీయ ప్రాజెక్టు పోలవరాన్ని ఎలా నాశనం చేసిందో కూడా పార్లమెంట్‌లో లేవనెత్తాలని చంద్రబాబు సూచించారు. పీపీఏ హెచ్చరికలు,కేంద్రప్రభుత్వ సూచనలు పక్కనపెట్టి... రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న రివర్స్ నిర్ణయాల వల్ల పోలవరానికి జరిగిన నష్టాన్ని పార్లమెంట్‌లో చర్చించి... సమస్య పరిష్కారానికి కృషి చేయాలన్నారు. నదుల అనుసంధానం వల్ల జరిగే లబ్ధి ప్రత్యేకంగా పార్లమెంట్‌లో చర్చించాలని... టీడీపీ హయాంలో నదుల అనుసంధానంపై మన ప్రభుత్వం చేసిన ప్రయత్నాలు... వాటి వల్ల వచ్చే ఫలితాలను కూడా చర్చకు తీసుకురావాలని కోరారు. కేంద్రం కూడా దేశంలో నదుల అనుసంధానంపై దృష్టిపెట్టాలని చంద్రబాబు అభిప్రాయపడ్డారు. ఇకపోతే పార్లమెంట్‌లో రానున్న బిల్లులపై ఆయా సందర్భాలకు అనుగుణంగా పార్టీలో చర్చించి నిర్ణయాలు తీసుకుంటామని పార్టీ ఎంపీలకు చంద్రబాబు నాయుడు తెలిపారు. ఈ సమావేశంలో పార్టీ ఎంపీలు రామ్మోహన్ నాయుడు, గల్లా జయదేవ్, కేశినేని నాని, కనకమేడల రవీంద్ర కుమార్, మాజీ ఎంపీ కంభంపాటి రామ్మోహన్ రావు పాల్గొన్నారు.

## ఓటరు మహాశయులారా మేల్కోండి

బూత్ స్థాయి అధికారులు ఇంటింటికి వచ్చి ఓటర్ వెరిఫికేషన్ చేపడతారు. ఈ సందర్భంగా మీ ఓటు ఉందో లేదో చెక్ చేసుకోండి. ఓటు లేకపోతే తక్షణమే ఓటరుగా మీ పేరు నమోదు చేసుకోండి అని చంద్రబాబు ట్వీట్ చేశారు. వచ్చే ఎన్నికల్లో ఓటమి తథ్యమని తేలటంతో అధికార వైసీపీ నేతలు ఓటరు జాబితాల్లో భారీగా అక్రమాలకు పాల్పడుతున్నారు. వేలకు వేలు నకిలీ ఓట్లు చేర్పిస్తున్నారు. పట్టణాలు, నగరాల్లో ఒకే ఇంటి నెంబరుతో వందలాది ఓట్లు ఉన్నట్లు బయట పడటమే ఇందుకు నిదర్శనం. అదే విధంగా తమకు పడవని అనుమానం వచ్చిన కుటుంబాల ఓట్లను వివిధ బూత్‌ల్లోకి చెల్లాచెదురు చేస్తున్నారు. ఈ అక్రమాలపై ఫిర్యాదులు వెల్లువెత్తటంతో కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఓటర్ల జాబితా పరిశీలన కార్యక్రమం నిర్వహిస్తున్నారు.



మార్పు కోసం యువగళం

చైతన్యరథం

## కొండపి నియోజకవర్గంలో

# ఉత్సాహంగా సాగిన యువగళం



- అడుగడుగునా జన నీరాజనం... వినతుల వెల్లువ
- నేడు కె.అగ్రహారం బహిరంగ సభలో లోకేష్ ప్రసంగం

కొండపి: యువనేత నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర కొండపి అసెంబ్లీ నియోజకవర్గంలో విజయవంతంగా ముందు కు సాగుతోంది. అడుగడుగునా ప్రజలు యువ నేతకు హారతులిస్తూ నీరాజనాలు పట్టారు. 157వరోజు యువగళం పాదయాత్ర మాలె పాడు క్యాంప్ సైట్ నుంచి ప్రారంభ మైంది. దారిపొడవునా వివిధ గ్రామాల ప్రజలు యువనేతతో ఫోటోలు దిగేందుకు పోటీపడ్డా రు. కొండపి నియోజకవర్గ ప్రజలు యువనేత కు పెద్దఎత్తున సమస్యలు చెప్పుకున్నారు. మరికొద్దినెలల్లో రాబోయే చంద్రన్న ప్రభుత్వం అందరి సమస్యలకు పరిష్కారం చూపుతుందని భరోసా ఇస్తూ యువనేత ముందుకు సాగారు. మాలెపాడులో పాడిరైతులతో రచ్చబండ కార్య క్రమం నిర్వహించిన లోకేష్ వారి సమస్యలను తెలుసుకున్నారు. మాలెపాడు శివారు నుంచి ప్రారంభమైన పాదయాత్ర... చుండిమడుగు, తిమ్మపాలెం, అంకిరెడ్డిపాలెం, చెరుకువారి పాలెం, భోగనంపాడు, చెరువుకొమ్ముపాలెం మీదుగా చెరుకూరివారిపాలెం క్యాంప్ సైట్ కు చేరుకుంది. 157వరోజు యువనేత లోకేష్ 12.8 కి.మీ. పాదయాత్ర చేశారు. ఇప్పటి వరకు యువగళం పాదయాత్ర 2082.9 కి.మీ. మేర పూర్తయింది. మంగళవారం యువనేత లోకేష్ కొండపి నియోజక వర్గం కె.అగ్రహారంలో జరిగే బహిరంగ సభలో ప్రసం గించనున్నారు. అనంతరం పాలేటిగంగ వద్ద యువగళం పాదయాత్ర కనిగిరి అసెంబ్లీ నియోజక వర్గంలోకి ప్రవేశించనుంది.

### సెల్ఫీచాలెంజ్‌తో ప్రభుత్వాన్ని తూర్పారబట్టిన లోకేష్

కొండపి నియోజకవర్గంలో యువగళం పాద యాత్ర సందర్భంగా సోమవారం సెల్ఫీ చాలెంజ్ లతో యువనేత లోకేష్ కాకపుట్టిం చారు. అధికార పార్టీ అరాచకాలను ఎండగడుతూ పలుచోట్ల సెల్ఫీ చాలెంజ్‌లు విసిరారు.

రైతుబాంధవుడు చంద్రన్న... యమకింకరుడు జగన్!

ఇవి గత టిడిపి ప్రభుత్వంలో అన్నదాత లకు ఇచ్చిన రైతురథాలు. యువగళం పాదయాత్ర సంద ర్భంగా మాలేపాడు శివార్లలో నాకు తారసపడ్డాయి. ఒక్క కొండపి నియోజకవర్గంలోనే 150 ట్రాక్టర్లు అందజేశాం. రైతును రాజుగా నిలపాలన్న లక్ష్యంతో చంద్రబాబు పనిచేస్తే, జగన్మోహన్‌రెడ్డి నేతృత్వం లోని సైకో ప్రభుత్వం అన్నదాతలను ఉరికంభ మెక్కిస్తోంది. ఈరోజు తెల్లవారుజామున కుప్పం నియోజకవర్గం గుడిపల్లిలో వైసిపి సర్కారు వేధిం పులు తాళలేక ఎండిఓ కార్యాలయంలోనే గోవిం దప్ప అనే రైతన్న ఫ్యాన్ కు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. ఎవరు రైతు బాంధవుడు? ఎవరు రైతుల పాలిట యమకింకరుడు?!



## బిసిలపైకి బుల్డోజర్లు పంపిస్తావా జగన్...

### నీ సైకో ప్రభుత్వానికి ఘోరీ కట్టేది వాళ్లే... రాసిపెట్టుకో!

రాష్ట్రంలో సైకో సర్కారు వికృత చేష్టల కు పరాకాష్ట ఈ దృశ్యం. పంచాయితీ ఎన్నికల్లో వైసిపికి మద్దతు ఇవ్వలేదన్న కక్షతో కొండపి నియోజకవర్గం తిమ్మపాలెం లో బిసి సోదరుడు మోరబోయిన మాల్యాద్రికి చెందిన కిరాణా షాపును జగన్ ప్రభుత్వం బుల్డోజర్‌తో కూల్చేసింది. 20ఏళ్లుగా నడుపుకుంటున్న దుకాణాన్ని కూల్చి వేయడంతో మాల్యాద్రి పొట్ట చేతబట్టు కొని కనిగిరి ప్రాంతానికి వలసవెళ్లాడు. ఎస్సీ, ఎస్టీ, బిసిల ఓట్లతో అధికారం చేపట్టిన జగన్ ఆ వర్గాల పైనే ఉక్కుపాదం మోపుతూ అరాచకం సృష్టిస్తు న్నాడు. ఏ బిసిలనైతే నువ్వు అణచివేస్తున్నావో... వారే నీ అరాచక ప్రభుత్వానికి ఘోరీ కట్టబోతున్నారు... రాసి పెట్టుకో జగన్మోహన్‌రెడ్డీ!!





మార్పు కోసం యువగళం

చైతన్యరథం

# అధికారంలోకి వచ్చాక సహకార డెయిరీలను తెరిపిస్తాం!

- ఎపి పాడిపరిశ్రమను దేశంలోనే నెం.1గా తీర్చిదిద్దుతాం
- ఒంగోలు జాతి పశు అభివృద్ధికి చర్యలు చేపడతాం
- పాత గ్రానైట్ పాలసీతో ఉపాధి అవకాశాలు కల్పిస్తాం
- పాడిరైతులతో రచ్చబండ కార్యక్రమంలో నారా లోకేష్



కొండపి: టిడిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మూతపడిన సహకార డైరీలన్నింటినీ తెరిపించి, పాడిరైతులకు లబ్ధి కలిగిస్తామని యువనేత నారా లోకేష్ పేర్కొన్నారు. కొండపి నియోజకవర్గం మాలెపాడులో పాడిరైతులతో నిర్వహించిన రచ్చబండ కార్యక్రమంలో లోకేష్ మాట్లాడుతూ... ఒంగోలు డైరీని అమూల్ కు అప్పగించేశారు, జగన్ కోఆపరేటివ్ డైరీల ఆస్తులన్నింటీ అమూల్ కి ధారాదత్తం చేస్తున్నాడు. గతంలో జగన్ హెరిటేజ్ పాడి రైతుల్ని దోచుకుంటుందని తప్పుడు ప్రచారం చేశారు. వ్యవసాయం తో పాటు పాడి పరిశ్రమ ను కూడా పెద్ద ఎత్తున ప్రోత్సాహం అందించాలి అనేది టిడిపి విధానం. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే పాడి రైతుల పెట్టుబడి తగ్గిస్తాం. పశువులు కొనడం దగ్గర నుండి పశుగ్రాసం, దాణా, మందులు సరఫరా వరకూ అన్ని సబ్సిడీలో అందిస్తాం. మినీ గోకులాలను ఏర్పాటుచేసి, పశుసంపదను పరిరక్షిస్తాం. ఆంధ్రప్రదేశ్ పాడి పరిశ్రమను దేశంలోనే నంబర్ 1 చేసే లక్ష్యంతో పనిచేస్తాం. గతంలోడ ఒంగోలు డైరీ మూతపడే పరిస్థితి వస్తే రూ.35 కోట్లు గ్రాంట్ ఇచ్చి డైరీ ని నడిపించాం. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే మూసేసిన ఒంగోలు డైరీని తిరిగి ప్రారంభిస్తాం.

## పాడిరైతులను మోసం చేసిన జగన్!

టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే విద్యుత్ ధరలు తగ్గిస్తాం. పాడి రైతులకు అనేక హామీలు ఇచ్చి జగన్ మోసం చేసాడు. లీటర్ కి అదనంగా రూ.4 బోనస్ ఇస్తానని మోసం చేసాడు. పాడిరైతులకు పెట్టుబడి విపరీతంగా పెరిగిపోయిం ది. టిడిపి హయాంలో పశువులు కొనడం దగ్గర నుండి పశుగ్రాసం, దాణా, మందులు సబ్సిడీలో అందించాం. జగన్ అన్ని సబ్సిడీలు ఎత్తేసాడు. టిడిపి హయాంలో గోపాలమిత్ర లను పెట్టి పశువులకు వైద్యం ఉచితంగా అందించాం. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే గతంలో పాడి రైతులకు ఇచ్చిన అన్ని సబ్సిడీలు అందిస్తాం.

## మేము ఎప్పుడూ రైతులపై వత్తిడి తేలేదు!

విజయ డైరీ తెరుస్తామని చెప్పి ఆస్తులు అన్ని అమూల్ కి కట్టబెట్టాడు జగన్. 1992 లో హెరిటేజ్ డైరీ ని చంద్రబాబు ప్రారంభించారు. మేము విలువలతో హెరిటేజ్ కంపెనీ ని నడిపిస్తున్నాం. రైతులకు సమయానికి డబ్బులు ఇస్తుంది హెరిటేజ్ కంపెనీ. చంద్రబాబునాయుడు కోఆపరేటివ్ డైరీ లను ఆదుకున్నారు. ప్రైవేట్, ప్రభుత్వ డైరీలు ఉన్నప్పుడే పాడి రైతులకు మేలు జరుగుతుంది. మన రాష్ట్రంలో ఉన్న కోఆపరేటివ్ డైరీలను అభివృద్ధి చెయ్యాలని నేను బలంగా నమ్ముతున్నాను. వేరే రాష్ట్రానికి చెందిన అమూల్ కంపెనీ కి జగన్ వేల కోట్ల ఆస్తులు కట్టబెడుతున్నాడు. మాకు ఫీడ్ కంపెనీ కూడా ఉంది కానీ టిడిపి అధికారంలో ఉన్నప్పుడు మా కంపెనీ ఫీడ్ కొనాలి, హెరిటేజ్ కే పాలు పొయ్యాలి అని ఎప్పుడూ వత్తిడి చెయ్యలేదు. జగన్ మాత్రం ఒక్క అమూల్ కే పాలు అమ్మాలి అనే నిబంధన పెడుతున్నారు. గుజరాత్ కి చెందిన కంపెనీ పై అంత ప్రేమ ఎందుకు? విజయ, సంఘం, విశాఖ, విజయ లాంటి కోపరేటివ్ డైరీలను పెద్ద ఎత్తున ప్రోత్సాహం అందించాలి అనేది టిడిపి ఆలోచన.

## కోఆపరేటవ్ ఆస్తులు కట్టబెట్టడం సరికాదు!

గుజరాత్‌కి చెందిన అమూల్ కంపెనీకి కోఆపరేటివ్ డైరీల ఆస్తులు అప్పన్నంగా కట్టబెట్టడం మంచిది కాదు. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే ఒంగోలు జాతి ఆవులు, ఎద్దుల అభివృద్ధి కోసం ప్రత్యేక ప్రణాళిక అమలు చేస్తాం. హెరిటేజ్ కంపెనీ లో పని చేసినప్పుడు పాడి రైతులకు ఉపయోగపడే అనేక కార్యక్రమాలు అమలు చేశాను. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే వాటర్ గ్రిడ్ పథకం ద్వారా ప్రతి ఇంటికి కుళాయి ద్వారా త్రాగునీరు అందిస్తాం.జగన్ గ్రానైట్ పరిశ్రమను దెబ్బతీశాడు. కరెంట్ ఛార్జీలు, రాయల్టీ విపరీతంగా పెంచేసి పరిశ్రమలు మూతపడేలా చేసాడు. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే పాత గ్రానైట్ పాలసీ అమలు చేస్తాం. పెంచిన పన్నులు తగ్గిస్తాం. మూసేసిన గ్రానైట్ పరిశ్రమలను తెరుస్తాం. 2019 గాలిలో కూడా ప్రకాశం జిల్లా ప్రజలు మా గౌరవాన్ని కాపాడారు. మిమ్మలని గుండెల్లో పెట్టుకుంటాం. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే పెద్ద ఎత్తున పరిశ్రమలు తీసుకొచ్చి ప్రకాశం జిల్లా యువత కు ఇక్కడే ఉద్యోగాలు కల్పిస్తాం.

## ఎమ్మెల్యే బాల వీరాంజనేయస్వామి మాట్లాడుతూ...

టిడిపి హయాంలో పాడి రైతుల్ని ఆదుకున్నాం. 25 వేల కే లక్ష రూపాయలు విలువ చేసే గేదెలు సబ్సిడీలో అందించాం. సైలేజ్, మినరల్ మిశ్చర్ సబ్సిడీలో అందించాం. ఇప్పుడు జగన్ అన్ని కార్యక్రమాలు రద్దు చేసి పాడి రైతుల్ని దెబ్బతీశాడు.

## పాడిరైతులు మాట్లాడుతూ...

టిడిపి హయాంలో సైలేజ్, మినరల్ మిశ్చర్ సబ్సిడీ లో అందించేవారు. జగన్ పాలనలో పాడి రైతులకు ఇచ్చే అన్ని సంక్షేమ కార్యక్రమాలు రద్దు చేశాడు. ఒంగోలు డైరీని అముల్ కి ఇచ్చేశారు. ఇప్పుడు అమూల్ కూడా ఆ డైరీ నీ మూసేసింది. జగన్ కోఆపరేటివ్ డైరీల ఆస్తులను అమూల్ కి అప్పగిస్తున్నాడు. ఒంగోలు జాతి ఆవులు, ఎద్దులు అభివృద్ధి కోసం జగన్ ప్రభుత్వం ఒక్క రూపాయి కూడా కేటాయించలేదు. టిడిపి హయాంలో పశువులు కొనడానికి సబ్సిడీ లో రుణాలు ఇచ్చేవారు. ఇప్పుడు జగన్ అ పథకాన్ని ఆపేసింది. తాగునీటి సమస్య తీవ్రంగా ఉంది. క్లోరైడ్ వలన అనేక ఆరోగ్య సమస్యలతో ఇబ్బంది పడుతున్నాం.









చైతన్యరథం

# వైసిపికి మద్దతు ఇవ్వలేదని షాపు కూల్చేశారు!

లోకేష్ ఎదుట ఓ బాధితుడు ఆవేదన

అధికారపార్టీ తొత్తులుగా పనిచేసే పోలీసులకు అరదండాలు తప్పవు



పంచాయితీ ఎన్నికల్లో వైసిపికి మద్దతు ఇవ్వలేదని 20ఏళ్లుగా నడుపుకుంటున్న నా కిరాణా షాపును వైసిపి నాయకుల వత్తిడితో అధికారులు కూల్చేశారని కొండపి నియోజకవర్గం తిమ్మపాలెం కు చెందిన మోరబోయిన మాల్యాద్రి ఆవేదన వ్యక్తం చేశారు. యువగళం పాదయాత్ర సందర్భంగా మాల్యాద్రి సోమవారం లోకేష్‌ను కలిసి తమ ఆవేదనను తెలియజేస్తూ... మా గ్రామంలోని గ్రామ కంఠం సర్వే నంబర్ 769లో 20ఏళ్లుగా నేను కిరాణా దుకాణం నడుపుకుంటూ జీవనం సాగిస్తున్నాను. నేను బీసీ సామాజికవర్గానికి చెందిన వ్యక్తిని. గత పంచాయితీ ఎన్నికల్లో నన్ను వైసిపివారు సపోర్ట్ చేయాలని అడిగితే, నేను నిరాకరించాను. దీంతో వైసిపి నాయకుల వత్తిడితో పోలీసులు, రెవెన్యూ అధికారులు జేసీబీని తెచ్చి నా షాపును సరుకుతో సహా కూల్చేశారు. షాపులోని సరుకులు వేరొకచోటుకు మార్చుకునేందుకు 2రోజుల సమయం ఇవ్వాలని అడిగినా కనికరించలేదు. దీంతో నేను రూ.4లక్షలు వరకు నష్టపోయాను. ఆ తర్వాత బతుకుదెరువు కోసం కనిగిరి ప్రాంతానికి వలస వెళ్లానని ఆవేదన చెందాడు.

## తాలిబాన్ తరహా పాలన సాగుతోంది

రాష్ట్రంలో జగన్మోహన్‌రెడ్డి నేతృత్వంలో తాలిబాన్ తరహా పాలన కొనసాగుతోంది. ప్రజాస్వామ్యబద్ధంగా పాలన చేయడం చేతగాని జగన్... బుల్డోజర్లతో పాలన సాగిస్తున్నాడు. బలహీనవర్గాలపై జగన్ కక్షగట్టినట్లుగా వ్యవహరిస్తున్నాడు. ఇటువంటి అరాచకాలు చూసిన తర్వాతే బిసిల రక్షణ కోసం ప్రత్యేక చట్టంతేవాలని నిర్ణయించాం. బిసిలపై వేధింపులకు పాల్పడిన ఎవరినీ వదలం. మాల్యాద్రి కుటుంబాన్ని వేధించిన వైసిపి నాయకులు, అధికారులను కఠినంగా శిక్షిస్తాం. ప్రజాస్వామ్యబద్ధంగా పనిచేయకుండా వైసిపి నేతల వత్తిడితో అడ్డగోలుగా పనిచేసే పోలీసు అధికారులపై ప్రత్యేక విచారణ జరిపి, ఉద్యోగాల నుంచి తొలగించడమే గాక జైలుకు పంపుతాం. మాల్యాద్రి కుటుంబానికి తెలుగుదేశం పార్టీ అండగా నిలుస్తుంది.

## అభివృద్ధి కార్యక్రమాలు ఆపేశారు: మూలెవారిపాలెం గ్రామస్తులు

కొండపి నియోజకవర్గం మూలెవారిపాలెం గ్రామస్తులు యువనేత లోకేష్‌ను కలిసి వినతిపత్రం సమర్పించారు. మా గ్రామంలో అత్యధికులు టీడిపి సానుభూతిపరులన్న కక్షతో అభివృద్ధి కార్యక్రమాలు ఆపేశారు. మా గ్రామంలో రోడ్డు పనులు సగంలో నిలిపేశారు. ఇళ్ల స్థలాలు ఇచ్చిన సమయంలో మాకు స్థలాలు ఇవ్వలేదు. మా గ్రామంలో 60 కుటుంబాలున్నాయి, నీటి సదుపాయం లేదు. మా గ్రామం పక్కన వాగు ఉంది. దీనిపై చెక్ డ్యామ్ నిర్మించాలి. మీరు అధికారంలోకి వచ్చాక మా గ్రామ సమస్యలు పరిష్కరించాలి.

## అన్నీ పూర్తి చేస్తాం

రాష్ట్రంలో జగన్... ప్రభుత్వాన్ని ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ మాదిరిగా మార్చేశారు. సెంటుపట్టా పేరుతో 7వేల కోట్లు దోచుకున్న జగన్ అండ్ కో తమ వారికి మాత్రమే పట్టాలు ఇచ్చుకున్నారు. సంక్షేమ పథకాల అమలులో కులం, మతం, ప్రాంతం చూడమని ముఖ్యమంత్రి కల్లబొల్లి కబుర్లు చెబుతున్నారు. టీడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే మూలెవారిపాలెంలో పేదలందరికీ ఇళ్లు మంజూరు చేస్తాం. ప్రతి ఇంటికీ తాగునీటి కుళాయి అందజేసి, 24/7 నీరు సరఫరా అయ్యేలా చూస్తాం. గ్రామంలో రోడ్లు, డ్రైనేజీ, ఇతర అభివృద్ధి కార్యక్రమాలను పూర్తిచేస్తాం.

## డయాలసిస్ కేంద్రంలో వసతులు లేవు: మాలేపాడు గ్రామస్తులు

కొండపి నియోజకవర్గం మాలేపాడు గ్రామస్తులు యువనేత లోకేష్‌ను కలిసి వినతిపత్రం సమర్పించారు. కందుకూరు ఆసుపత్రి డయాలసిస్ కేంద్రంలో వసతులు లేవు. దీనివల్ల డయాలసిస్ పేషెంట్లు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కందుకూరు నుండి మాలేపాడుకు రవాణా సౌకర్యం లేదు, అంబులెన్సు సౌకర్యం కల్పించాలి. ఐరన్, ఎరిత్రోపాయిటిన్ ఇంజెక్షన్లు ప్రతివారం ఇచ్చేలా చర్యలు తీసుకోవాలి. డయాలసిస్ పేషెంట్లకు ప్రభుత్వం ఇచ్చే రూ.10వేలు పెన్షన్ మందుల ఖర్చుకు సరిపోవడం లేదు. రూ.20వేలకు పెంచాలి. ఆసుపత్రిలో డయాలసిస్ పేషెంట్లకు విశ్రాంతి గదులు ఏర్పాటు చేయించాలి. కందుకూరు ఆసుపత్రిలో నెఫ్రాలజీ డాక్టర్‌ను నియమించాలి.

## పరిస్థితి చక్క దిద్దుతాం

జగన్మోహన్‌రెడ్డి పాలనలో వైద్య రంగం పూర్తిగా అస్వస్థతకు గురైంది. ప్రభుత్వ ఆసుపత్రుల్లో మౌలిక సదుపాయాలు, మందులు, ఇంజక్షన్లు, దూది కూడా లేని దుస్థితి నెలకొంది. టీడిపి హయాంలో కమ్యూనిటీ హెల్త్ సెంటర్ల ద్వారా 23రకాల మందులు అందించగా, ప్రస్తుతం కాల్షియం, ఐరన్ బిళ్లలు ఇచ్చి చేతులు దులుపుకుంటున్నారు. రాష్ట్రవ్యాప్తంగా రూ.1400 కోట్ల ఆరోగ్యశ్రీ బిల్లులు పెండింగ్ లో పెట్టడంతో ప్రైవేటు ఆసుపత్రుల్లో పేదవాడికి వైద్యం చేయడానికి నిరాకరిస్తున్నారు. టీడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే నెఫ్రాలజిస్టుల నియామకం, విశ్రాంతి గదులు ఏర్పాటుచేస్తాం. కిడ్నీబాధితులకు అవసరమైన మందులు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకుంటాం.

## కులం పేరు మార్చాలి: కుంటిమల్లారెడ్డి సంక్షేమ సంఘం ప్రతినిధులు

కొండపి నియోజకవర్గం మాలెపాడు వాటర్ ట్యాంక్ వద్ద కుంటిమల్లారెడ్డి సంక్షేమ సంఘం ప్రతినిధులు యువనేత లోకేష్‌ను కలిసి వినతిపత్రం సమర్పించారు. రాష్ట్రంలో 2 లక్షల మంది కుంటి మల్లారెడ్డి కులస్తులం ఉన్నాము. రెడ్డి కులం గోత్రాలు, ఆచార అలవాట్లను కథల రూపంలో తెలియజేయడం మా వృత్తి. మా కులంలో నిరక్షరాస్యత అత్యధికంగా ఉంది. మా కులానికి చెందిన చదువుకునే పిల్లలను మిగిలిన విద్యార్థులు పిచ్చిగుంట్ల అని ఎగతాళి చేస్తున్నారు. 1996లో మా కులానికి పిచ్చిగుంట్ల/వంశరాజ్ అనే పేరుతో జీఓ ఇచ్చారు. మేము కుంటి మల్లారెడ్డి వంశస్తులము. మా కులానికి పిచ్చిగుంట్ల అనే పదం తొలగించి కుంటి మల్లారెడ్డి అనే పేరు మార్చాల్సిందిగా కోరుతున్నాము.

## ప్రత్యేక జీఓ విడుదల చేస్తాం

సమాజంలో అన్ని సామాజికవర్గాలు ఆత్మగౌరవంతో జీవించాలన్నదే తెలుగుదేశం పార్టీ లక్ష్యం. జగన్ అధికారంలోకి వచ్చాక నలుగురు తప్ప రెడ్డి సామాజికవర్గం కూడా తీవ్రంగా నష్టపోయింది. టిడిపి అధికారంలోకి వచ్చాక పిచ్చిగుంట్ల పేరును మార్పును చేస్తూ ప్రత్యేక జీఓ విడుదల చేస్తాం. కుంటిమల్లారెడ్డి కులస్తుల విద్యాపరంగా అభివృద్ధి చెందడానికి అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటాం. స్వయం ఉపాధి రుణాలను అందజేసి వారి ఆర్థికాభివృద్ధికి చేయూతనిస్తాం.



# సమస్యలు పరిష్కరించాలి: పొన్నలూరు మండల పాస్టర్లు





కొండపి నియోజకవర్గం తిమ్మపాలెం వాటర్ ట్యాంక్ వద్ద పొన్నలూరు మండల పాస్టర్లు యువనేత లోకేష్ ను కలిసి వినతిపత్రం సమర్పించారు.మా మండలంలోని పాస్టర్లకు ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలి.ప్రార్థనా మందిరాలకు ప్రహరీల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలి.మా సమస్యలపై వైసీపీ ప్రభుత్వానికి విన్నవించినా ఎలాంటి చర్యలూ తీసుకోలేదు.పాస్టర్లకు రూ.10వేలు గౌరవ వేతనం ఇప్పించాలి.పాస్టర్లు, మందిరాల మీద దాడులను అరికట్టేందుకు చర్యలు తీసుకోవాలి.శిథిలావస్థకు చేరుకున్న మందిరాల స్థానంలో కొత్తవి నిర్మించేందుకు నిధులు ఇవ్వాలి.పాస్టర్లకు ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలి.మీరు అధికారంలోకి వచ్చాక పాస్టర్ల సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోండి.

## పటిష్టమైన చర్యలు తీసుకుంటాం.

రాష్ట్రంలో రాజకీయ లబ్ధికోసం జగన్ ప్రభుత్వం కుల, మత విద్వేషాలను రెచ్చగొడుతోంది.క్రిస్టియన్ మైనారిటీలకు చెందిన వేల కోట్ల ఆస్తులను జగన్ అండ్ కో కబ్జా చేశారు.క్రైస్తవ శ్మశాన వాటికలను సైతం వైసిపి దొంగలు వదిలిపెట్టడం లేదు.టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే క్రిస్టియన్ ఆస్తుల పరిరక్షణకు చర్యలు తీసుకుంటాం. ప్రార్థనా మందిరాలు, శ్మశానవాటికలకు ప్రహరీగోడలు నిర్మిస్తాం. పాస్టర్లకు ఇళ్లస్థలాలు, ప్రమాద బీమా సౌకర్యం కల్పిస్తాం. ప్రార్థనామందిరాలపై దాడులు జరగకుండా పటిష్టమైన చర్యలు తీసుకుంటాం.

## భూముల్లోకి వెళ్లకుండా అడ్డుకుంటున్నారు: తిమ్మపాలెం గ్రామస్తులు

కొండపి నియోజకవర్గం తిమ్మపాలెం గ్రామస్తు లు యువనేత లోకేష్‌ను కలిసి వినతిపత్రం సమర్పించారు. మా గ్రామ సమీపంలోని అటవీ భూమిని తాతల కాలం నుండి సాగుచేసుకుంటున్నాం. మేమంతా సన్న, చిన్నకారు రైతులం. వైసీపీ ప్రభుత్వం అడవి పోరంబోకు భూముల్లోకి మమ్మల్ని వెళ్లకుండా అడ్డుకుంటోంది. దీంతో మేమంతా ఉపాధిని కోల్పోయి ఇబ్బందులు ఎదుర్కొంటున్నాం. మీరు అధికా రంలోకి వచ్చాక మేం సాగుచేసుకుంటున్న భూము లకు పట్టాలు ఇప్పించాలి. మేము సాగు చేసుకునే భూమిపై శాశ్వత హక్కులు కల్పించాలి.

## పట్టాలిచ్చే అంశంపై కేంద్రంతో చర్చించి, నిర్ణయం

రైతులను ఏదోవిధంగా ఇబ్బంది పెట్టడం జగన్ ప్రభుత్వానికి పరిపాటిగా మారింది.దీర్ఘకాలంగా రైతులు సాగుచేసుకుంటున్న భూముల్లోకి రైతులను వెళ్లనీయకపోవడం అన్యాయం.టిడిపి అధికారంలోకి వచ్చాక పోరంబోకు భూముల్లో రైతులు సాగు చేసుకునే అవకాశం కల్పిస్తాం. అటవీభూములకు పట్టాలిచ్చే అంశంపై కేంద్రంతో చర్చించి, నిర్ణయం తీసుకుంటాం.

## గ్రామ సమస్యలు పరిష్కరించాలి: అంకిరెడ్డిపాలెం గ్రామస్తులు

కొండపి నియోజకవర్గం అంకిరెడ్డిపాలెం గ్రామస్తులు యువనేత లోకేష్‌ను కలిసి వినతిపత్రం సమర్పించారు. మా గ్రామంలో రోడ్లు అధ్వానంగా ఉన్నాయి. సిమెంట్ రోడ్లు నిర్మించాలి. వైసీపీ పాలన లో పక్కా ఇళ్లు మంజూరు చేయడంలేదు. గ్రామం లో మాకు దేవాలయం లేదు. రామాలయం నిర్మిం చాలి. సబ్సిడీ రుణాలు ఇచ్చి ఆర్థిక తోడ్పాటునందిం చాలి.అధికారంలోకి వచ్చాక మా గ్రామ సమస్యలను పరిష్కరించాలి.

## మౌలిక సదుపాయాలు కల్పిస్తాం.

జగన్మోహన్‌రెడ్డి అధికారంలోకి వచ్చాక గ్రామ సీమలను పూర్తిగా నిర్వీర్యం చేశాడు. గ్రామ పంచాయితీలకు చెందాల్సిన రూ.9వేల కోట్ల నిధులను జగన్ ప్రభుత్వం దారిమళ్లించింది.టిడిపి అధికారంలోకి వచ్చాక గ్రామపంచాయితీలకు నిధులు కేటాయించి బలోపేతం చేస్తాం.గత టిడిపి ప్రభుత్వంలో గ్రామీణ ప్రాంతాల్లో 25వేల కి.మీ.ల సిసి రోడ్లు నిర్మించాం.జగన్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రోడ్లపై తట్టిమట్టి పోసే దిక్కులేదు. మళ్లీ టిడిపి వచ్చిన వంటనే రోడ్లు, డ్రైనేజి వంటి మౌలిక సదుపాయాలు కల్పిస్తాం.అంకిరెడ్డిపాలెంలో దేవాలయ నిర్మాణానికి చర్యలు తీసుకుంటాం.ఇల్లు లేని ప్రతి పేదవాడికి పక్కా ఇల్లు నిర్మించి ఇస్తాం.కార్పొరేషన్ల ద్వారా సబ్సిడీ రుణాలను పునరుద్ధరించి ఆర్థిక తోడ్పాటునందిస్తాం.

## లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా నీరందించాలి: జడ్. మేడపాడు గ్రామస్తులు

కొండపి నియోజకవర్గం జడ్.మేడపాడు గ్రామస్తులు యువనేత లోకేష్‌ను కలిసి వినతిపత్రం సమర్పించారు. మా గ్రామంలో సింగరామన్న చెరువు 70సంవత్సరాలుగా మనుగడలో ఉంది.వర్షాలు లేక ఈ చెరువు ఎండిపోవడంతో ఆయకట్టు రైతులు వ్యవసాయం మానేసి వలస వెళ్తున్నారు. మా చెరువుకు ఫర్లాంగు దూరంలో మాకేరు వాగు వెళ్తోంది. వెలుగొండ ప్రాజెక్టు కుడికాల్వ నుండి సంగమేశ్వర ప్రాజెక్టుకు లింకు కలిపినట్లయితేపై భాగాన ఉన్న మాసమస్య తీరుతుంది.మాకేరు వాగుపై చెక్ డ్యామ్ నిర్మించి, లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా మాకు సాగునీరు అందించాలి.

## సింగరామన్న చెరువుకు నీరందించే ఏర్పాటుచేస్తాం.

జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం చిన్ననీటివనరులను పూర్తిగా నిర్లక్ష్యం చేసింది గత ప్రభుత్వంలో ఏర్పాటు చేసిన లిఫ్ట్ ఇరిగేషన్లకు కరెంటు బిల్లులు కట్టలేక పాడుబెట్టింది.గతప్రభుత్వ హయాంలో రాష్ట్రవ్యాప్తంగా చిన్ననీటి వనరులు, చెక్ డ్యామ్‌ల నిర్మాణానికి రూ.18,265 కోట్లు వెచ్చించాం. టిడిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే లిఫ్ట్‌ఇరిగేషన్ ద్వారా సింగరామన్నచెరువుకు నీరందించే ఏర్పాటు చేస్తాం.

## వైసీపీ నేతలతో మైనింగ్ అధికారులు కుమ్మక్కు : వేంపాడు గ్రామస్తులు

కొండపి నియోజకవర్గం వేంపాడు గ్రామస్తులు యువనేత లోకేష్‌ను కలిసి వినతిపత్రం సమర్పించారు. మా గ్రామంలో సర్వే నెం.215లోని పాలేరు నదిలో ఇసుకఅక్రమ తవ్వకాలను నిషేధిస్తూ మైనింగ్, స్థానిక అధికారులకు తగిన ఆదేశాలు జారీ చేశారు.వైసీపీ నేతలతో మైనింగ్ అధికారులు కుమ్మక్కయి మా గ్రామంలో అక్రమ తవ్వకాలకు అనుమతించారు. రానున్న కాలంలో వేంపాడు పరిసర ప్రాంతాల్లో పెద్దఎత్తున తవ్వకాలకు వైసీపీ నేతలు ప్రయత్నాలు చేస్తున్నారు.ఇష్టారీతిన ఇసుక తవ్వకాల కారణంగా భూగర్భ జలాలు అడుగంటి బోర్లకు నీరు అందడం లేదు.తాగునీటి కోసం కిలోమీటర్ల దూరం వల్లి నీళ్లు తెచ్చుకోవాల్సి వస్తోంది. పశువులకు కనీసం నీరు దొరికే పరిస్థితులు లేవు. పాలేరు నదీపరివాహక ప్రాంతం ఎడారిని తలపిస్తోంది. మీరు అధికారంలోకి వచ్చాక మా గ్రామంలో ఇసుక, అక్రమ మైనింగ్ ను అడ్డుకోవాలి.

## అక్రమార్కులపై ఉక్కుపాదం

రాష్ట్రంలోఇదివరకెన్నడూ లేనివిధంగా ఇష్టారాజ్యంగా ఇసుక తవ్వకాలు చేస్తూ వైసిపి నేతలు జేబులు నింపుకుంటున్నారు.ఎన్ జిటి ఉత్తర్వులను సైతం పక్కనబెట్టి యథేచ్ఛగా ఇసుక దోపిడీకి పాల్పడుతున్నారు.గత నాలుగేళ్లలో జగన్ అండ్ కో ఇసుక తవ్వకాల ద్వారా 10వేల కోట్లరూపాయలు దోచుకున్నారు. రాష్ట్రంలో నదీతీర ప్రాంతాల ప్రజలకు అందుబాటులో లేని ఇసుక పొరుగురాష్ట్రాల్లో మాత్రం పుష్కలంగా దొరుకుతోంది.టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే ఇసుక అక్రమార్కులపై ఉక్కుపాదం మోపుతాం.భూగర్భజలాల పరిరక్షణకు పటిష్టమైన చర్యలు తీసుకుంటాం.

## అన్ని గ్రామాలకు నీరు అందించాలి:జరుగుమల్లి మండల ప్రజలు

కొండపి నియోజకవర్గం చెరువుకొమ్ముపాలెంలో జరుగుమిల్లి మండల ప్రజలు యువనేత లోకేష్‌ను కలిసి వినతిపత్రం సమర్పించారు. కొండపి నియోజకవర్గం ప్రజలు తాగునీటి కోసం వర్షాలపై ఆధారపడాల్సివస్తోంది. కలుషిత నీటివల్ల ఆర్థరైటీస్, ఇతర వ్యాధులకు గురవుతున్నారు. నియోజకవర్గంలోని 40 గ్రామాలకు కృష్ణా జలాలు అందుతున్నాయి.మా మండలంతో పాటు మిగిలిన గ్రామాలకు కృష్ణా జలాలు అందించడానికి రూ.350కోట్లు అవసరం. టీడీపీ పాలనలో అవసర మైన నిధులు మంజూరు చేస్తే, వైసీపీ వచ్చాక వాటిని రద్దుచేసింది మీరు అధికారంలోకి వచ్చాక మానియోజకవర్గంలోని అన్ని గ్రామాలకు నీరు అందించాలి.

## జరుగుమిల్లి మండలానికి కృష్ణాజలాలు

జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వానికి అడ్డగోలు దోపిడీపై ఉన్న శ్రద్ధ ప్రజా సమస్యలపై లేదు.వైసిపి అధికారంలోకి వచ్చాగ రాష్ట్రంలో సాగు,తాగునీటి ప్రాజెక్టులను పూర్తిగా నిర్లక్ష్యంచేశారు.గత టిడిపి ప్రభుత్వం సాగునీటి ప్రాజెక్టులపై రూ.68,294 కోట్లు ఖర్చుచేస్తే, వైసిపి ప్రభుత్వం నాలుగోవంతు కూడా ఖర్చుచేయలేదు. టిడిపి అధికారంలోకి వచ్చాక కృష్ణాజలాలను జరుగుమిల్లి మండలానికి అందించే ప్రాజెక్టును పూర్తిచేస్తాం. వాటర్ గ్రిడ్ ద్వారా ప్రతిఇంటికి 24/7 సురక్షితమైన తాగునీరు అందించేలా చర్యలు తీసుకుంటాం.























కొండపి అసెంబ్లీ నియోజకవర్గంలో నారా లోకేష్‌కు 157వరోజు యువగళం పాదయాత్రలో అడుగడుగునా ప్రజలు యువనేతకు హారతులిస్తూ నీరాజనాలు పట్టారు.





చైతన్యరథం

# పోలవరం పాలిట సైంధవుడు జగన్!

జగన్‌మోహన్‌రెడ్డి మూర్ఖత్వం, మొండి తనం, అబద్ధాలతో ఆంధ్రప్రదేశ్‌కు సాగునీరు, తాగునీరు, విద్యుత్తు వంటి బహుళ ప్రయోజనాలు చేకూర్చే బహుళార్ధక సాధక ప్రాజెక్టు పోలవరాన్ని బలిపీటంపైకి నెట్టి అయిదు కోట్ల ఆంధ్రుల ఉసురు పోసుకొన్న సైంధవుడు జగన్మోహన్ రెడ్డి. ప్రతిపక్ష నాయకుడుగా పోలవరం పూర్తి కావడం లేదని, పోలవరం పూర్తికాక పోతే రాష్ట్ర రైతులు,ప్రజలు ఇబ్బంది పడతారని గుండెలు బాదుకొంటూ ప్రవచనాలు చెప్పిన పెద్ద మనిషి అధికారంలోకి వచ్చాక పోలవరం పాలిట యముడు అయ్యాడు. ఆంధ్రప్రదేశ్‌కి బహుళ ప్రయోజనాలు చేకూర్చనున్న ఈ బహూళార్ధక ప్రాజెక్టు నిర్మాణం కోసం అయిదు కోట్ల ప్రజలు ఏడు దశాబ్దాలుగా ఎదురు చూస్తున్నారు. కరువును తరిమి వెయ్యడానికి కాటన్ కాలంలో తలపెట్టిన పోలవరం ప్రాజెక్టు మరో ఏడాదిన్నరలో పూర్తి కాబోతుందని ప్రజలు సంతోష పడుతున్న వేళ అధికారంలోకి వచ్చిన జగన్మోహన్ రెడ్డి పూర్తి కావచ్చిన పోలవరంపై కాలకూట విషం చిమ్మి పొట్టన పెట్టుకొని చరిత్రహీనుడుగా మిగిలిపోయ్యారు. ఇప్పటి వరకు దేశంలో ఎన్నో ప్రాజెక్టుల నిర్మాణం జరిగింది కానీ ఏ ప్రాజెక్టు నిర్మాణం కూడా ఇంత పకడ్బందీగా,ప్రణాళికా బద్ధంగా, ప్రతి నిముషం పర్యవేక్షణలో నిర్మాణం జరగడం మాత్రం ఇదే మొదటిసారి. పోలవరం ఆంధ్రప్రదేశ్‌కు జీవనాడి. రాష్ట్ర ప్రజల భవిష్యత్ ఈ ప్రాజెక్టు నిర్మాణంపై ఆధార పడివుంది. అందుకే దీని నిర్మాణానికి అత్యంత ప్రాధాన్యత ఇచ్చి ఒక బృహత్తర యజ్ఞంగా పెట్టుకొని అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రతి సోమవారాన్ని పోలవారంగా మార్చి ప్రాజెక్టు నిర్మాణ పనులు ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ 76సార్లు వర్చ్యువల్ సమీక్షలు, 26సార్లు ఫీల్డ్ విజిట్స్‌తో ఎక్కడా ఎటువంటి ఆటంకాలు రాకుండా పోలవరం సాకారం దిశగా నిర్మాణ పనులు పరుగులు పెట్టించారు చంద్రబాబు దేశంలోనే అతిపెద్ద భారీ ప్రాజెక్టు నిర్మాణం యుద్ధ ప్రాతి పదికన సాకారం దిశగా సాగటం చంద్రబాబు పట్టుదలకు, నిబద్ధతకు అద్దం పట్టింది ఆ రోజు. రైతుల బంగారు భవితకు బాటలు వేసే బహూళార్ధక సాధక ప్రాజెక్టును ఎంత తొందరగా పూర్తి చెయ్యగలిగితే రాష్ట్రానికి అంత మేలు జరుగుతుందని భావించి పోలవరాన్ని మూడేళ్లలో 72శాతం పూర్తి చేసింది అప్పటి తెలుగుదేశం ప్రభుత్వం. దీంతో పోలవరం పూర్తి అవుతుందన్న ఆశావాహ దృక్పదం రాష్ట్రం అంతా పరవళ్ళు తొక్కింది. కానీ 2019 ఎన్నికల్లో తెలుగుదేశం ఓడిపోయి అధికారం అయోగ్యులకు దక్కి పోలవరం మళ్ళీ బలిపీటమేక్కింది. 13 జిల్లాలను స్వర్గతుల్యం చేసే, ప్రతి గ్రామాన్ని పచ్చగా మార్చే, ప్రతి పౌరుడికి ఆర్థిక భద్రత కల్పించే పోలవరాన్ని అయోమయంలోకి నేట్టారు. పోలవరం ప్రాజెక్టు అధారిటీ వ్యతిరేకించినా అవినీతి జరిగిందంటూ రివర్స్ టెండర్స్ పేరుతా జగన్ రెడ్డి ఆడిన జగన్నాటకం అప్పటి వరకు పరుగులు తీసిన పోలవరం పాలిట శాపం అయింది. గతప్రభుత్వ హయాంలో పోలవరంలో భారీ అవినీతి జరిగిందని వూరు, వాడ ప్రచారం చేశారు. కేంద్రానికి లేఖలు రాశారు జగన్ రెడ్డి. కానీ అధికారంలోకి వచ్చాక ప్రాజెక్టు పనుల్లో నిబంధనల ప్రకారం కానీ,కోడ్ పరంగా కానీ



ఎటువంటి అవినీతి, ఉల్లంఘనలు జరగలేదని 2019 నవంబరు 13న జగన్ రెడ్డి ప్రభుత్వం లేఖరాసినట్లు కేంద్రమే వెల్లడించింది. గత తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో 2015 నుండి 2019 జూన్ వరకు అధికారిక నివేదిక ప్రకారం మొత్తం నిర్మాణ పనుల్లో అప్పటికి 71.2శాతం పూర్తి అయింది. జగన్ రెడ్డి అధికారంలోకి వచ్చాక 2019 జులై నుండి 2023 మే 31 వరకు 79.61 శాతం పనులు పూర్తి అయినట్లు సమాచారం.అంటే గడచిన నాలుగేళ్లలో జగన్ రెడ్డి హయాంలో జరిగిన పనులు 8.4శాతం మాత్రమే. అయినా పోలవరం పనుల్లో గణనీయమైన ప్రగతి సాధించామని పచ్చి అబద్ధాలతో ప్రకటనలు ఇచ్చారు. అట్లాగే ఎగువ కాపర్ డ్యామ్‌లోని ఖాళీలను సకాలంలో పూడ్చని కారణంగానే డయాఫ్రం వాల్ దెబ్బతిన్నదని, హైదారాబాద్ ఐఐటి నిపుణులు బృందం స్పష్టం చేసింది. దిగువ కాపర్ డ్యామ్ పనుల్లో ఆలస్యం మూలంగానే ప్రధాన ఆనకట్ట వరకు వరద ముంచెత్తిందని, కేంద్ర సంస్థల హెచ్చరికలను పెడచెవిన పెట్టారని, పోలవరం ప్రాజెక్టు ఆధారిటీ కడిగి పారేసింది. వాస్తవాలు ఇలా వుంటే తమ చేతకాని తనాన్ని,వైఫల్యాన్ని గత ప్రభుత్వం పై నేడుతున్నారు. జగన్ చేతకాని తనానికి ప్రాజెక్టులో అత్యంత కీలక మైన స్పీల్ వేకు రక్షణగా రూ.81 కోట్లతో నిర్మించిన గైడ్ బండ్ కుంగి పోయింది.కట్టిన ఏడాది లోనే గైడ్ బండ్ కుంగితే అదో చిన్న సమస్యగా తేల్చారు. అట్లాగే పని చేత కానివారికి ప్రగల్భాలు ఎక్కువని పోలవరం ప్రాజెక్టు కలను 2021 జూన్ నాటికి నిజం చేస్తామని గొప్పలు చెప్పారు. తర్వాత 2022 ఖరీఫ్ నాటికి పోలవరం నీళ్లు పారిస్తామని ప్రగల్భాలు పలికారు. తర్వాత ఎన్ని అడ్డంకులు ఎదురైనా అధిగమించి 2023 ఖరీఫ్ నాటికి పోలవరాన్ని పూర్తీ చేస్తామని సియం జగన్ రెడ్డి నిండు శాసనసభలో ప్రకటించారు. తర్వాత జలవనరుల మంత్రిగా వచ్చిన అంబటి రాంబాబు పోలవరం ఎప్పటిలోగా పూర్తి అవుతుందో చెప్పలేము అన్నారు. ఈ విధంగా పోలవరం పై మారీచుణ్ణి మించిన మాయావి తనంతో మొదటినుండి ప్రజలను మాయ చేస్తున్నారు. గట్టి చేతలు లేని వారి ఒట్టి మాటలతో ప్రజలకు ఒరిగేది ఏముంటుంది? జగన్ రెడ్డి భ్రష్ట నిర్వాహకాలతో ప్రాజెక్టు నిర్మాణ వ్యయ భారం పెరగనున్నది.పోలవరం పనులు ఎప్పటికి పూర్తీ అవుతాయో అగమ్యగోచరంగా మారింది. పోలవరం ప్రాజెక్టులో ప్రధానమైన అనకట్ట స్పిల్ వే కి ఎంతటి ప్రాధాన్యత ఉంటుందో, దయాఫ్రమ్ వాల్ కూడా అంతే కీలకమైనది. క్లిష్ట మైనది.ఇవి రెండూ ప్రాజెక్టుకు జీవ నాడులు. 50 లక్షల వరద వచ్చినా బయటికి పంపేందుకు స్పిల్‌వే ఉప కరించితే, డయాఫ్రమ్ వాల్ నదీగర్భంలో ఊట కిందకు రాకుండా నిలుపరిస్తుంది. ఇది ఈ పాటికే భూమి ఉపరితలం వరకు నిర్మాణం జరిగి 2020 లో వచ్చిన వరదలకు దెబ్బతిన్నదని భావిస్తున్న డయాఫ్రమ్ వాల్‌ను ప్రాజెక్టు హెడ్‌వర్క్స్ భద్రత రీత్యా కొత్తది నిర్మించాలని కేంద్ర జలవనరుల శాఖాధికారులు తర్జన భర్జనలు పడుతున్నట్లు వెలువడిన వార్తలు ఆంధ్ర ప్రదేశ్‌కు శరాఘాతం కానున్నాయి.

ఇదే నిజమైతే ఈ దశాబ్దానికి కూడా పోలవరం ప్రాజెక్టు వినియోగం లోనికి రావడం అనుమానమే అని చెప్పాలి. పూర్తికావడానికి సమయం పట్టడం అలా ఉంచితే డయాఫ్రమ్ వాల్ కొత్తది నిర్మించాలంటే అదనపు వ్యయం ఎవరు భరించాలి? దీనికి ఎన్నికోట్లు అవసర మౌతుంది? ఇప్పటికే ఏళ్ళు గడుస్తున్నా కేంద్ర ప్రభుత్వం రెండవ డిపిఆర్ తో పాటు పెట్టుబడి అనుమతులు ఇవ్వలేదు. పోలవరానికి కొసరి కొసరి నిధులు ఇస్తున్న కేంద్రప్రభుత్వం కొత్త డయాఫ్రమ్‌వాల్ నిర్మాణానికి నిధులు సకాలంలో ఇచ్చి సహకరిస్తోందా? 2019లో అధికారం చేపట్టిన వైసీపీ ప్రభుత్వ కాంట్రాక్టరును మార్చకుండా అదే స్పీడ్‌లో ప్రాజెక్టు పనులు సాగించివుంటే ఈ రోజు పోలవరానికి ఈ పరిస్థితి దాపురించేది కాదు. జగన్ అధికారం లోకి రాగానే రివర్స్ టెండరింగ్ అంటూ పోలవరంపై పగపట్టి పడగొట్టారు. కేంద్ర ప్రభుత్వం కాంట్రాక్టరును మార్చవద్దని కేంద్రం హెచ్చరించినా వినిపించుకోలేదు. 2018లో పూర్తయిన డయాఫ్రం వాల్‌పై 2020నాటికి ఈసీఆర్ఎఫ్ డ్యాం నిర్మించాలన్న విషయాన్నీ పట్టించుకోలేదు. కాఫర్‌డ్యాం గ్యాప్‌లు పూడ్చకపోడంతో 2020, 2021, 2022ల్లో వచ్చిన వరదలకు వరద నీరు డయాఫ్రం వాల్‌పై పడి దెబ్బతిన్నది.కాంట్రాక్టర్ మారిస్తే అప్పటివరకు పనులు చేసిన కాంట్రాక్టర్లకు రెండేళ్లు పూచీకత్తు బాధ్యత వుండదని ప్రాజెక్టు అథారిటీ చెప్పినా జగన్ రెడ్డి ప్రభుత్వం మూర్ఖంగా వ్యవహరించిడం తో ఇప్పుడు పోలవరం ప్రాజెక్టుకు గోడదెబ్బ, చెంపదెబ్బ రెండూ తగిలాయి.దీనికి జగన్ ప్రభుత్వం బాధ్యత కాదా? ఏదిఏమైనా సాగునీరు, త్రాగునీరు, విద్యుత్తు వంటి బహుళ ప్రయోజనాలు చేకూర్చే పోలవరం భవిష్యత్ ను అన్ని విధాలుగా అయోమయంలోకి నెట్టి అయిదుకోట్ల ఆంధ్రుల ఉసురు పోసుకొన్న సైంధవుడు ముఖ్యమంత్రి జగన్ రెడ్డి.

చైతన్యరథం

## నరసరావుపేట డాక్టర్...

# దోపిడీ మాస్టర్



- అధికారం అండగా అడ్డగోలు దందాలు
- వృత్తిపరంగా వైద్యుడు.. మచ్చుకైనా కనిపించని సేవా గుణం
- ఎమ్మెల్యే కబ్జా కోరల్లో నియోజకవర్గం
- రుషికొండలా మారిన కోటప్పకొండ
- వసూళ్ల రాణిగా మారిన ఎమ్మెల్యే భార్య

అమరావతి: పల్నాడు జిల్లా నరసరావుపేట నియోజకవర్గంలో అధికార పార్టీకి చెందిన అవినీతి అంబోతులు పడ్డాయి. స్థానిక ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి అండదండలతో ప్రజా ధనాన్ని నిలువునా దోచుకుంటున్నాయి. వైసీపీ నేతలు ప్రభుత్వ, ప్రైవేటు అనే తేడా లేకుండా భూములను కబ్జా చేస్తున్నారు. రైతులపొలాల్లో సెంట్ల చొప్పున భూమి కాజేసి కోట్ల రూపాయలు దండుకున్నారు. అడ్డగోలుగా చెరువులు, పంట పొలాలను తవ్వేసి మట్టిని అమ్మేసుకున్నారు. గ్రావెల్‌ను సైతం కొల్లగొట్టి కోట్ల రూపాయలు గడించారు. కమీషన్లకు కక్కుర్తి పడి అభివృద్ధి పనుల్లో నాణ్యతకు పాతర వేశారు. ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి.. నియోజకవర్గాన్ని అక్రమాలు, అవినీతి, అరాచకాలకు కేంద్ర బిందువుగా మార్చారు. గంజాయికి అడ్డాగా తయారుచేశారు. మొత్తంగా నియోజకవర్గంలో సుమారు రూ.690కోట్ల వరకు లూటీ చేశారు. ఇవన్నీ తెలిసినా ముడుపులకు అలవాటుపడ్డ అధికారుల చేతులు కట్టేసి, లేదంటే భయపెట్టి నిబంధనలన్నింటినీ తుంగలో తొక్కుతున్నారు. మొత్తం నియోజకవర్గాన్ని తమ గుప్పెట్లో పెట్టుకుని ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్నారు. వైసీపీ అధికారంలోకి వచ్చిన నాలుగేళ్లలో ఇప్పటికే 12మంది టీడీపీ నాయకులను పొట్టన బెట్టుకున్నారు. తమకు ప్రాణ రక్షణ కల్పించాలని పోలీసులను కోరుతున్నా వారి నుంచి స్పందన లేదు. వైసీపీ నేతలే దాడులుచేసి, టీడీపీ నాయకులపైనే ఎదురు కేసులు పెట్టిస్తున్నారు. చెప్పేది శ్రీరంగ నీతులు... అన్నట్టు తయారైంది గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి తీరు. ఓ వైపు శాండ్, ల్యాండ్, వైన్, మైన్, గంజాయి మాఫియాలతో కోట్లు కొల్లగొట్టిన గోపిరెడ్డి వాటిని ప్రశ్నించిన వారిపైకి రౌడీలను పంపి దాడులు, దౌర్జన్యాలు చేయిస్తున్నారు. హత్యా రాజకీయాలను ప్రోత్సహిస్తూ చాలాకాలంగా ప్రశాంతంగా ఉన్న పల్నాడును వల్లకాడు చేశారు. గోపిరెడ్డి అండతో అయాప్రాంతాల్లో వైసీపీ నాయకులు రానున్న ఎన్నికల్లో తమకు ప్రత్యర్థులు లేకుండా చేసేందుకు కుట్రలు పన్నుతున్నారు. 2024 ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని ఆర్థికంగా పార్టీ నాయకులు బలపడేందుకువీలుగా మాఫియాను ప్రోత్సహిస్తున్నారు.

### అన్నింటా సొంత లాభమే

ప్రజాసమస్యలు పరిష్కరించడంలో కంటే సొంత లాభమే చూసుకుంటున్నారు. వృత్తిపరంగా వైద్యుడు అయినప్పటికీ ఆయనలో సేవాగుణం మచ్చుకైనా కనిపించదు. అన్నీ దోపిడీ లక్షణాలే. ఏ పని చేసినా బంధుప్రీతి, సొంతలాభం మాత్రమే చూసుకుంటున్నారు. అవుట్ సోర్సింగ్, అంగన్‌వాడీ న్యూట్రిషన్ పోస్టుల నియామకానికి రూ.2 కోట్లకు పైగా వసూళ్లకు పాల్పడ్డారు. అనుమతులు లేకుండా ఇసుక ర్యాంపులను ఏర్పాటు చేసి పెద్ద ఎత్తున వసూళ్ల దందా సాగిస్తున్నారు. నియోజకవర్గంలో వివిధ ప్రభుత్వ శాఖల్లో అధికారుల నుంచి నెలవారీ మామూళ్ల వసూలు చేస్తున్నారు.

కాంట్రాక్టు పనులన్నీ బినామీలకు అప్పగించి, తద్వారా కమీషన్లు వసూలు చేసుకుంటున్నారు. ప్రతి పనికీ ఒక రేటు నిర్ణయించి దర్జాగా వసూళ్లకు పాల్పడుతున్నారు. సొంతపార్టీ వాళ్ల వద్ద కూడా మొహమాటం లేకుండా వసూళ్లు సాగించటం ఆయన ప్రత్యేకతగా చెప్పుకోవచ్చు. అర్ధరాత్రి, అపరాత్రి అని లేకుండా పిలవగానే వచ్చి వాలిపోయే 108 పథకాన్ని రెక్కలు విరగ్గొట్టి సొంత వైద్య వ్యాపారాన్ని ప్రోత్సహించుకుంటు న్నారు. వైద్యం కోసం తన వద్దకు వచ్చే రోగులకు నకిలీ ఆపరేషన్లు చేసి ఆరోగ్య శ్రీ ద్వారా ప్రభుత్వ ఖజానాను కాజేస్తున్నారు. గోపిరెడ్డి చారిట్రబుల్ ట్రస్ట్ పేరుతో కోవిడ్ టైంలో భారీగా నిధులు దోపిడీ చేశారు.

### ఎమ్మెల్యే అనుచరుల అక్రమ వ్యాపారాలు

ఎమ్మెల్యే ప్రధాన అనుచరుడు, అధికారపార్టీ ఎంపీపీ మోరంపూడి శ్రీనివాసరావు పెట్రుపాలెంలో కోటిన్నర విలువ చేసే గుట్కాతో పోలీసులకు పట్టుబడితే, పోలీసు అధికారులతో మాట్లాడి విడిపించారు. మరో అనుచరుడు చింత కిరణ్ ఆయిల్ ట్యాంక్‌లో తెలంగాణ నుంచి మద్యం తీసుకువస్తూ రాష్ట్ర సరిహద్దుల్లో గురజాల సీఐ తనిఖీల్లో పట్టుబడటంతో, రాత్రి సమయంలోనే సీఐని నరసరావుపేట పిలిపించుకుని మాట్లాడి విడిపించారు. ఎమ్మెల్యేకి డబ్బుల సంచులు మోసే వాళ్లలో వీళ్లిద్దరూ కీలక పాత్రదారులు కావటం గమనార్హం. నరసరావుపేట కేంద్రంగా పల్నాడు జిల్లా ఏర్పాటు కావడంతో, రియల్ ఎస్టేట్ భూములను మెరక చేసే పనులలో భాగంగా, అసైన్డ్ భూముల నుండి గ్రావెల్ అక్రమంగా తవ్వుతూ వైకాపా నాయకులు అవినీతికి పాల్పడుతున్నారు. పనులు చేయకుండా డబ్బులు వారి ఖాతాలో జమ చేసుకుంటున్నారు.

### మరో రుషి కొండలా కోటప్పకొండ

కోటప్పకొండను ఎమ్మెల్యే దానిని మరో రుషి కొండలా తయారు చేశారు. కోటప్పకొండ ఎదురుగా గ్రానైట్ అక్రమ తవ్వకాలు జరిపి సుమారు వంద కోట్ల రూపాయలు సంపాదించుకున్నారు. రేషన్ బియ్యం రీసైక్లింగ్ చేసి పక్క రాష్ట్రాలకు అధిక ధరలకు అమ్ముతు న్నారు. రియల్ ఎస్టేట్స్ వ్యాపారంలో భాగంగా రావిపాడు, ఇసుకపాలెం, ఉప్పలపాడు రోడ్డు, పాలపాడు రోడ్డు, వినుకొండ రోడ్డుల వద్ద సుమారు 600 ఎకరాలలో రియల్ ఎస్టేట్ వ్యాపారం జరుగుతుండగా, ప్రతి ఎకరాకి ఎమ్మెల్యేకి రూ.లక్ష కప్పం కట్టాలని బెదిరిస్తూ సుమారు రూ.60 కోట్ల రూపాయలు వసూలు చేసుకున్నారు. తన, మన అని తేడా లేకుండా ఏ పార్టీవారైనా రొక్కం కడితేనే వెంచర్‌కి అనుమతులు ఇస్తున్నారు.

ఇసుక వ్యాపారంలో తన బినామీ, సమీప బంధువు సాంబశివ రెడ్డి ద్వారా మైనార్టీ నాయకుడు షేక్ ఖజావలీకి అంజుమాన్ కమిటీ రాష్ట్ర అధ్యక్షుడిగా పదవి ఆశ చూపి ఉప్పలపాడు గ్రామ రెవిన్యూలో ఉన్న ఆయనకు చెందిన 100 ఎకరాలు కారు చౌకగా ఎకరం రూ. 36 లక్షలకి కొని, తరువాత అదే భూమిని ఎకరం 80 లక్షలకి అమ్మి సొమ్ము చేసుకున్నారు.

ప్రకాశ్ నగర్ 11 వార్డ్ పరిధిలోని జెండా చెట్టు దగ్గరలో నిర్మించిన అపార్ట్‌మెంట్లకు బినామీగా ఇంజనీర్ కమలాకర్ రెడ్డి పేరు పెట్టి, మార్కెట్‌లో ఎమ్మెల్యేనే అమ్ముకుంటున్నారు. సంతమాగులూరు మండల టీడీపీ నాయకులు గతంలో వినుకొండ రోడ్‌లో అపార్ట్‌మెంట్లు నిర్మించుకునేందుకు అనుమతుల కోసం తిరిగితే మధ్యవ్యక్తి ద్వారా అక్షరాలా రూ.5 లక్షల కప్పం చెల్లించిన తరువాతే వారికి అనుమతులు ఇచ్చారు. పట్టణ పరిధిలో ఏ అపార్ట్‌మెంట్ కట్టినా పెట్టుబడులు లేకుండా వాటాలు పొందుతున్నారు. సువర్ణ భూమి, సువర్ణ కుటీర అనే రియల్ ఎస్టేట్ వాళ్లకి భూ వివాదం వస్తే , ఇద్దరి దగ్గరా 40 లక్షలు రూపాయలు తీసుకొని వారి సమస్య పరిష్కారం చేశారు. జొన్నలగడ్డ గ్రామంలో తెలుగుదేశం పార్టీ సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేసి ఓడిపోయిన వ్యక్తి దగ్గర గోపిరెడ్డి చారిట్రబుల్ ట్రస్ట్ పేరుతో 5 లక్షలు తీసుకొని అపార్ట్‌మెంట్ల నిర్మాణానికి అనుమతులు ఇచ్చారు. నరసరావుపేట నడి బొడ్డున ప్రకాష్ నగర్‌లో సెంటు రూ. 20 లక్షలు ఉంటుంది. అటువంటి ఏరియాలో 40 సెంట్లు స్థలాన్ని అక్రమంగా స్వాధీనం చేసుకున్నారు. చిలకలూరిపేట రోడ్‌లో ఉన్న నాగూర్ వలీ టాకీస్ కొనుగోలు చేసి తన మామ, బావమరిది పేరు మీద రిజిస్ట్రేషన్ చేశారు. పాలపాడు రింగ్ రోడ్డు దగ్గరలో వాయుపుత్ర వెంచర్‌లో రెండు నెలలు క్రితం 20 సెంట్లు స్థలం స్వాధీనం చేసుకున్నారు.

### ఎమ్మెల్యే భార్య దందాలు

ఎమ్మెల్యే భార్య సుస్మితారెడ్డి అమరావతి ఏరియా ఇసుక రీచ్‌ల నుండి లారీల ద్వారా వస్తున్న ఇసుకను స్టాక్ పాయింట్లకు తరలించకుండా బయట వ్యక్తులకు అమ్ముకుంటూ సొమ్ము చేసుకుంటున్నారు. ఎమ్మెల్యే భార్య సుస్మితారెడ్డి మున్సిపల్ గ్రీనరీ కింద వర్కులు తీసుకుని, పనులు చేయకుండానే బిల్లులు చేసుకున్నారు. బచ్చు వెంకట సత్యనారాయణ (ప్రవల్లిక సత్యం మెడికల్) ప్రతి నెల రూ. 5 లక్షలు ఎమ్మెల్యే భార్యకి ఇస్తారు. వైకాపా నాయకులు నియోజకవర్గంలోని పలు ప్రభుత్వ దుకాణాలలో మద్యం సీసాలను దొంగతనం చేసి, బయట వ్యక్తులకు అధిక ధరలకు అమ్మడంతో ప్రభుత్వ సొమ్ముకు భారీగా గండిపడింది.

### మట్టి తవ్వకాలు మొత్తం ముగ్గురికే

పచ్చదనం పేరుతో మొక్కల పెంపకం కోసం నరసరావుపేట మున్సిపాలిటీ నిధులు భారీగా బినామీ పేర్లతో కాజేస్తున్నారు. నరసరావుపేట నియోజకవర్గ పరిధిలో మట్టి కావాలి అంటే టిప్పర్ 6000 రేటు నిర్ణయించారు. అందులోనూ నియోజకవర్గం మొత్తం మీద ముగ్గురు వ్యక్తులకు మాత్రమే అనుమతి ఇచ్చి, నియోజకవర్గ పరిధిలో ఏ వెంచర్‌కి మట్టి అవసరమైనా వారి నుండే తోలించుకోవాలని హుకుం జారీ చేశారు.

నరసరావుపేట, చేజార్ల రోడ్ కాంట్రాక్టర్ల దగ్గర నుంచి అక్రమంగా గోపిరెడ్డి భాస్కర్‌రెడ్డి కోటి యాభై లక్షల రూపాయలు తీసుకున్నారు. జేఎన్‌టీయూ భవనాలు నిర్మిస్తున్న కాంట్రాక్టర్ ఇప్పలా దానారెడ్డి దగ్గర భారీగా కమీషన్ తీసుకున్నారు. నియోజకవర్గ పరిధిలో స్థల వివాదాలు తన దగ్గరకు వస్తే .. ఇద్దరి దగ్గరా డబ్బులు వసూలు చేయటం ఎమ్మెల్యేకి అలవాటుగా మారింది.

(మిగతా వివరాలు 11వ పేజీలో)

# సీమలో డిక్లరేషన్‌పై తెలుగుయువత నేతల విస్తృత ప్రచారం

## - కరప్రతాలు పంపిణీ చేస్తూ అవగాహన సదస్సులు -





**అమరావతి/రాయలసీమ (చైతన్యరథం):** టీడీపీ ఆధ్వర్యంలో సోమవారం నుంచి మిషన్ రాయలసీమ డిక్లరేషన్‌పై తెలుగుయువత నేతలు విస్తృత ప్రచారం నిర్వహించారు. టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ యువగళం పాదయాత్రలో విడుదల చేసిన మిషన్ రాయలసీమ డిక్లరేషన్‌పై చిత్తూరు పార్లమెంటు పరిధిలోని అన్ని నియోజకవర్గాల్లో పర్యటించి ప్రజలకు అవగాహన కల్పించారు. జన సామర్థ్యమున్న ప్రాంతాలు, కళాశాలలు, బస్టాండ్లు, రైల్వే స్టేషన్లు తదితర ప్రాంతాలకు టీడీపీ నేతలు, కార్యకర్తలు వెళ్లి తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఐదేళ్లలో రాయలసీమ ప్రాంతాన్ని ఒక ప్రణాళిక ప్రకారం ఎలా అభివృద్ధి చేస్తారో కరపత్రాలు పంచి, ప్రజలకు వివరించారు. అనంతపురం జిల్లా కళ్యాణదుర్గ నియోజవర్గంలో మున్సిపాలిటీ పరిధిలోని ఆర్టీసీ బస్టాండ్ మిషన్ రాయలసీమ కరపత్రాలను రాష్ట్ర తెలుగు యువత కార్యదర్శి పులగూర్ల విరుపాక్షి, నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షుడు నీలా స్వామి, వెంకటనాయుడు కరపత్రాలు పంపిణీ చేసి రాబోయే రోజుల్లో సీమలో చేపట్టే అభివృద్ధిపై వివరించారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తూనే రాయలసీమకు ప్రత్యేక మేనిఫెస్టో ప్రకటించడాని స్వాగతిస్తూ నారా లోకేష్ చిత్రపటానికి తెలుగుయువత నేతలు పాలాభిషేకం చేశారు. తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు మాజీ శాసనమండలి సభ్యులు గుండుమల తిప్పేస్వామి ఆధ్వర్యంలో మడకశిర పట్టణంలో గణేష్ హొటల్ నందు మిషన్ రాయలసీమ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మడకశిర నియోజకవర్గం తెలుగు యువత అధ్యక్షులు బాలకృష్ణ, హిందూపురం పార్లమెంట్ ఉపాధ్యక్షులు కోట్ల రంగయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు. మిషన్ రాయలసీమ కార్యక్రమంలో బాగంగా చిన్నమండెం మండలంలో అన్నమయ్య జిల్లాలో తెలుగు యువత అధ్యక్షుడు తోపిరెడ్డి నవీన్ కుమార్ రెడ్డి ప్రజలకు మిషన్ రాయలసీమ గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో తెలుగు యువత కార్యనిర్వాహక కార్యదర్శి తుమ్మల ఓబులేసు, మండల తెలుగు యువత తోహిత్ ఖాన్, హిందూపురం పార్లమెంట్ తెలుగుయువత ప్రధాన కార్యదర్శి ఎగువింటి శ్రీనివాస్, పార్లమెంట్ కమిటీ సభ్యులు శ్రీకంఠపురం అంజి, సోమఘట్టా మంజునాథ్ నియోజకవర్గ కమిటీ సభ్యులు మహమ్మద్ అమీన్, ఈడీగా సురేష్, నూర బాషా, మారుతికుమార్ యువతేజ, మంజునాథ్ ఢాలి, అంజి గట్టు తదితరులు పాల్గొన్నారు.

తిరుపతి పార్లమెంట్ శ్రీకాళహస్తి నియోజకవర్గంలోని ఏర్పేడు మండలం పరిధిలోని పల్లంపేటలో తెలుగుయువత ఆధ్వర్యంలో మిషన్ రాయలసీమ కరప్రతాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తిరుపతి పార్లమెంట్ తెలుగు యువత అధ్యక్షులు అక్షింతల క్రిష్ణ యాదవ్, తిరుపతి పార్లమెంట్ తెలుగు యువత కార్యదర్శి బి. రాజ్ కుమార్ నాయుడు, శ్రీకాళహస్తి నియోజకవర్గం ఐటీడీపి కార్యదర్శి వి. లోకేష్, తెలుగు యువత నాయకులు శివ, శ్రీకాంత్, మల్లికార్జున్, అనిల్, హరికృష్ణ, వెంకటేశ్వర్లు, వాసు, శివరాజా, ప్రవీణ్, కోటి, సాయికిరణ్ తదితరులు పాల్గొన్నారు. పూతలపట్టు నియోజకవర్గం తెలుగదేశం పార్టీ ఇంచార్జీ కలికిరి మురళీమోహన్ చేతుల మీదుగా తెలుగు యువత అధ్వర్యంలో లో రాయలసీమ డిక్లరేషన్ పేరుతో మిషన్ రాయలసీమ కరపత్రాలు సోమవారం తవణంపల్లిలో విడుదల చేశారు.

# నరసరావుపేట డాక్టర్... దోపిడీ మాస్టర్

**10వ పేజీ తరువాయి..**

2021 మార్చి నెలలో మహా శివరాత్రి వేడుకలు రోజున రొంపిచర్లలో కోడి పందేలు నిర్వహించి భారీగా డబ్బులు వసూలు చేశారు. నరసరావుపేటను బెట్టింగ్ కేంద్రంగా మార్చారు. ఇవాళ క్రికెట్ బుకీలందరూ ఎమ్మెల్యేకి నెలనెలా మామూళ్లు ఇస్తుంటారు.

గ్రానెట్ అక్రమరవాణా సంబంధించి నరసరావుపేట పేట నియోజక పరిధిలో రోజుకి 100 లారీలు వెళ్తున్నాయి. దానికి సంబంధించిన లారీకి రూ. 5000 మాట్లాడించి బోర్డర్‌లో ఇబ్బందులు లేకుండా గురజాల డీఎస్పీ దగ్గరకు వెళ్లి తమ అనుచరులవి ఆపవద్దని కోరిన విషయం బయటపడటంతో అ డీఎస్పీని విధులు నుండి తొలగించారు. గ్రానెట్‌కి సంబంధించి అవినీతి బయటకు రావటంతో నరసరావుపేట ఆర్డీవో, సీటీవో, డీఎస్పీలతో తన హాస్పిటల్‌లోని 4 ఫ్లోర్ లోని సర్జరీ రూమ్‌లో సమావేశం నిర్వహించి, ఎలాగోలా బయటపడ్డారు. నరసరావుపేట మార్కెట్ సెంటర్‌లో ఉన్న సమత బార్ అండ్ రెస్టారెంట్ ని రావిపాడు లోకి మార్చడానికి 25 శాతం వాటా అడిగితే వాళ్ళు కుదరదు అంటే బార్ మార్చకుండా ఆపేశారు. చివరికి వాళ్ళు రూ. 15లక్షలు ఇచ్చిన తరువాత బార్ మార్చుకునేందుకు అనుమతి ఇచ్చారు. అరెపల్లి గ్రామంలో గోనుగుంట్ల శ్రీనివాసరావు అనే వ్యక్తికి చెందిన 100 ఎకరాల భూమిలో 20 ఎకరాలు అన్ లైన్ నుండి తప్పించారు. శ్రీనివాసరావు దీనిపై ఎమ్మెల్యే దగ్గరకి వస్తే దాని వివరాలు మొత్తం సేకరించి 2 నెలలు తిప్పుకున్నారు. తరువాత తూర్పుగోదావరి జిల్లా కొత్తపేటకు చెందిన గంగాధర్ రెడ్డి అనే వ్యక్తి గోనుగుంట్ల శ్రీనివాసరావు పొలం అక్రమించుకున్నారు. ఇదే విషయం మీద కొత్తపేట ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డి, గంగాధర్‌రెడ్డి నరసరావుపేట వచ్చి ఎమ్మెల్యే హాస్పిటల్ లోని పార్టీ కార్యాలయంలో రెండు సార్లు పంచాయతీ నడిపారు. తరువాత గంగాధర్ రెడ్డి దగ్గర 20 లక్షలు తీసుకొని వారికి అనుకూలంగా మాట్లాడారు. ఎమ్మార్వో కూడా న్యాయం చేయలేదు. గత ప్రభుత్వం హయాంలో రిజిస్ట్రార్ అఫీస్‌కి నూతన భవనం నిర్మాణం జరిగింది. కానీ వైసీపీ ప్రభుత్వం రాగానే జిల్లా రిజిస్ట్రార్ కార్యాలయాన్ని నూతన భవనంలోకి మార్చకుండా పాత జిల్లా రిజిస్ట్రార్ కార్యాలయంలోనే ఉంచేందుకు విధంగా డాక్యుమెంటు రైటర్ అయిన సింగం యోగఆంజనేయ శర్మ దగ్గర నుండి 20 లక్షలు తీసుకున్నారు. చివరికి మంత్రి వద్ద నుండి ఉత్తర్వులు తెప్పించి ...కొత్త భవనాన్ని జిల్లా రిజిస్ట్రార్ కార్యాలయంగా కాకుండా సీటీవో ఆఫీస్ గా మార్చారు.

### ఎమ్మెల్యే అక్రమాస్తుల్లో కొన్ని..

ఉప్పలపాడులో 160 ఎకరాలు: విలువ రూ.130 కోట్లు

ప్రకాష్‌నగర్ లో 40 సెంట్లు: విలువ రూ. 10 కోట్లు

బీసీ కాలనీ లో 10 సెంట్లు: విలువ రూ. 1 కోటి

నాగూర్‌వలీ టాకీసు కొనుగోలు (మామ, బావమరిది పేరు మీద) : విలువ 5 కోట్లు

పాలపాడు రోడ్, ప్రకాష్‌నగర్‌లో పునూరి కోటిరెడ్డి రెండు అపార్ట్‌మెంట్లలో ఒక్క దానిలో 25 శాతం వాటా: విలువ 3 కోట్లు.

వంక వేణు (ఎమ్మెల్యే భార్యకు బావ) పేరు మీద హైదరాబాద్‌లో హైటెక్ సిటీ దగ్గర లో 5 కోట్లు విలువ చేసే స్థలం.

# జలవనరుల ప్రాజెక్టులను నిర్వీర్యం చేసిన రాయలసీమ ద్రోహి జగన్ రెడ్డి

12వ పేజి తరువాయి...

జగన్ రెడ్డి ఖర్చు చేసింది రూ.515.79 కోట్లు మాత్రమే. ఇతర ప్రాజెక్టులదీ ఇదే తీరు. తన ఈ ద్రోహాన్ని కప్పి పెట్టుకోవడానికి రాయలసీమ లిఫ్టు పేరుతో జగన్నాటకం ఆడి కృష్ణ, గోదావరి జలాలను కేంద్రానికి ధారాదత్తం చేశారు. రూ.900 కోట్లు అవినీతికి పాల్పడ్డారు.

### తెలుగుదేశం హయాంలో రాయలసీమ జిల్లాల వారీగా ప్రాజెక్టులు

### పూర్తయిన ప్రాజెక్టులు

**జిల్లా ప్రాజెక్టు నిధులు (కోట్లు) ఎకరాలు**

**చిత్తూరు**

అవుకు టన్నెల్ రూ.452 1,600 ఎకరాలు ఆయకట్టు స్థిరీకరణ
అడవిపల్లి రిజర్వాయర్ రూ.218 80,000 ఎకరాలు ఆయకట్టు స్థిరీకరణ

**అనంతపురం**

టీబీపీ హైలెవల్ మెయిన్ కెనాల్ వర్కు రూ.310
మిడ్ పెన్నార్ సౌత్ కెనాల్ ఆధునికీకరణ రూ.124
గుంతకల్లు బ్రాంచి కెనాల్ ఆధునికీకరణ రూ.111
ధర్మవరం బ్రాంచ్ కెనాల్ అధునికీకరణ రూ.7
మారాల రిజర్వాయర్ రూ.40 18,000 ఎకరాలు ఆయకట్టు స్థిరీకరణ
చెర్లోపల్లి రిజర్వాయర్ రూ.98 5,500 ఎకరాలు ఆయకట్టు స్థిరీకరణ
మడకశిర బ్రాంచి కెనాల్ రూ.806 32,772 ఎకరాలు ఆయకట్టు స్థిరీకరణ -10వేల ఎకరాల నూతన ఆయకట్టు

**కడప**

గండికోట సీబీఆర్ లిఫ్ట్ రూ.1,744 60వేలు ఎకరాల ఆయకట్టు స్థిరీకరణ - 12,000 ఎకరాలకు నూతన ఆయకట్టు
నెం. 31వ రహదారి రూ.128 కడప - గుత్తి మధ్య ముంపును కాపాడం
గండికోట రిజర్వాయర్ రూ.755

**కర్నూలు**

ముచ్చుమర్రి ఎత్తిపోతల రూ.549 88,919 ఎకరాలకు సాగు నీరు - 10 మండలాలకు లబ్ధి
సిద్దాపుం ఎత్తిపోతల రూ.116 1,000 ఎకరాలకు ఆయకట్టు స్థిరీకరణ - 20,300 ఎకరాలకు నూతన ఆయకట్టు
పులకుర్తి ఎత్తిపోతల రూ.119 9,830 ఎకరాలకు ఆయకట్టు స్థిరీకరణ
గోరుకల్లు బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ రూ.840 1,90,000 ఎకరాలకు ఆయకట్టు స్థిరీకరణ
పులికనుమ ఎత్తిపోతల రూ.294 26,400 ఎకరాలకు అయకట్టు స్థిరీకరణ

తెలుగుదేశం హయంలో రాయలసీమను కోనసీమగా మార్చారు. జీడిపల్లి, భైరవతిప్ప, వేదవతి, గుండ్రేవుల వంటి ప్రాజెక్టులను నూతనంగా చేపట్టి ప్రాజెక్టులను పూర్తి చేశారు. పట్టిసీమ ద్వారా గోదావరి, కృష్ణా నదుల అనుసంధానం వల్లే రాయలసీమ సాగుకు సకాంలో నీరందించి చీని చెట్లను కాపాడిన ఘనత తెలుగుదేశం ప్రభుత్వానికే దక్కుతుంది. కుప్పం కంటే ముందే పులివెందులకు నీళ్లిచ్చాం కానీ జగన్ రెడ్డి కుప్పానికి నీళ్లందించకుండా కక్షసాధింపు చర్యలకు దిగారు. వచ్చే ప్రతి నీటి చుక్కను సద్వినియోగం చేసుకొని భూమినే జలాశయంగా మార్చుకునే విధంగా ప్రణాళికలు రచించాం. లోటు వర్షపాతం ప్రాంతాలలో రెయిన్ గన్స్, జిబా సాంకేతిక పరిజ్ఞానాన్ని సద్వినియోగం చేసుకున్నామని అచ్చెన్నాయుడు వివరించారు.

**రాయలసీమ దుర్భిక్ష నివారణ మిషన్ జాడేది?**

జగన్ ప్రభుత్వం ఆర్భాటంగా రాయలసీమ దుర్భిక్ష నివారణ మిషన్ (ఆర్డీఎంపీ) కింద 23 ప్రాజెక్టుల కోసం రూ.33,862 కోట్లతో భారీఎత్తున టెండర్లు కూడా పిలిచి ఉత్తుత్తి హడావుడి చేసింది. ఈ మిషన్ కింద ఉమ్మడి కర్నూలు జిల్లాలో ఆరు, కడప జిల్లాలో 10, అనంతపురం జిల్లాలో రెండు, చిత్తూరు, నెల్లూరు జిల్లాల్లో నాలుగు.. ఇలా మొత్తం 23 ప్రాజెక్టులు చేపట్టింది. తమ నిర్వాకంతో చివరికి కేంద్రం నిధులిస్తేనే పూర్తయ్యే పరిస్థితికి సీమ ప్రాజెక్టులను నెట్టేసింది. ఇప్పటికే రూ.1,650 కోట్ల విలువైన పనులు జరిగాయి. ఇందులో సుమారు రూ.వెయ్యి కోట్లకు పైగా బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయి. దీంతో కాంట్రాక్టర్లు పనులు చేయక చేతులెత్తేశారు. జగన్ శంకుస్థాపన చేసిన ప్రాజెక్టులకు నిధులు సమకూర్చేందుకు 'రాయలసీమ డ్రాట్ మిటిగేషన్ కార్పొరేషన్' ద్వారా నాబార్డు, ఏషియన్ డెవలప్‌మెంట్ బ్యాంకు (ఏడీబీ) వంటి ఆర్థిక సంస్థల చుట్టూ తిరిగినా అప్పు పుట్టలేదని అచ్చెన్నాయుడు తెలిపారు.

**అప్పర్ భద్రపై నోరుమెదపని జగన్**

తుంగభద్ర నది కె-8 సబ్ బేసిన్‌లో కేటాయించిన నీటిలో అంతర్గతంగా సర్దుబాట్లతో బచావత్ ట్రిబ్యునల్ కేటాయింపులకు లోబడే కర్నాటక ప్రభుత్వం అప్పర్ భద్ర ప్రాజెక్టు చేపట్టిందని కేంద్ర జలవనరుల శాఖ నివేదికను ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి 2022లో పంపింది. కేంద్ర జలవనరుల శాఖ ఫిబ్రవరి 15, 2022న అప్పర్ భద్ర ప్రాజెక్టుకు జాతీయ హెూదా కల్పించి రూ.5300 కోట్లు బడ్జెట్‌లో ప్రకటించింది.


కర్ణాటక ప్రభుత్వం బచావత్ ట్రిబ్యునల్‌లో కె- 8 సబ్ బేసిన్‌లో కేటాయించిన ప్రాజెక్టుల ఆధునీకరణ ద్వారా ఆదా అయ్యే నీళ్ళను, పోలవరం నిర్మాణం ద్వారా ఆదా అయ్యే కృష్ణా జలాల్లో కర్నాటకకు లభించే 21 టీఎంసిల నీటిలో 2.4 టిఎంసిల నీటిని అప్పర్ భద్ర ప్రాజెక్టుకు కేటాయింపులు చేసి ఈ ప్రాజెక్టుకు అనుమతులు సాధించింది. కానీ జగన్ ప్రభుత్వం కరువు పీడిత రాయలసీమలో చట్టబద్ధ నీటి హక్కులున్న ప్రాజెక్టులకు సంపూర్ణంగా నీటిని వినియోగించు కోవడానికి చేపట్టాల్సిన ప్రాజెక్టుల ప్రణాళికలు రూపొందించడంలో, వాటిని కేంద్ర జలవనరుల శాఖ ముందుంచి అనుమతులు సాధించడంలో పూర్తిగా నిర్లక్ష్యం వహించింది. సాగునీటి ప్రాజెక్టుల కోసం, ప్రజల ఆకాంక్షలను ఏ మాత్రం పట్టించుకోని జగన్ చర్యలను రాయలసీమ ప్రజలు గమనిస్తూనే ఉన్నారు. సకాలంలో బుద్ధి చెప్పేందుకు సిద్ధమవుతున్నారని అచ్చెన్నాయుడు హెచ్చరించారు.

# వైసీపీ రాక్షస పాలనలో ఎన్నో అవమానాలు, వేధింపులు

**- రాష్ట్రం గెలవాలి అంటే చంద్రబాబు గెలవాలి**

**- టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు కింజరాపు అచ్చెన్నాయుడు**

ఇచ్చాపురం (చైతన్యరథం): భవిష్యత్తుకు గ్యారంటీ చైతన్య రథయాత్ర ఇచ్చాపురం నియోజకవర్గం సోంపేట బహిరంగ సభలో టిడిపి రాష్ట్ర అధ్యక్షులు కింజరాపు అచ్చెన్నాయుడు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సభలో కింజరాపు అచ్చెన్నాయుడు మాట్లాడుతూ వైసీపీ రాక్షస పాలనలో ఎన్నో అవమానాలు, వేధింపులు ఎదుర్కొన్నామని చెప్పారు. టిడిపిని ఇబ్బంది పెట్టాలని, చంద్రబాబును వేధించాలని జగన్ రెడ్డి ఎన్నో ప్రయత్నాలు చేశాడని, అయినప్పటికీ కార్యకర్తల అండతో తిరిగి టిడిపి నిలదొక్కుకుందని చెప్పారు. 2014లో రాష్ట్ర విభజన నేపథ్యంలో చంద్రబాబు ముఖ్యమంత్రి అయ్యాక రాష్ట్రానికి స్వర్ణయుగం చూపించారని చెప్పారు. లోటు బడ్జెట్లో ఉన్న రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమ పథకాలు అందించిన ఘనుడు చంద్రబాబు అని చెప్పారు. 2019 ఎన్నికలలో జగన్ రెడ్డికి ఓట్లేసి ప్రజలు తప్పు చేశారని ఆయన పేర్కొన్నారు. తండ్రి అధికారాన్ని అడ్డం పెట్టుకుని లక్ష కోట్లు దోచుకున్న వ్యక్తికి అధికారం కట్టబెట్టడం తప్పు కాదా అని అయన ప్రజలను ప్రశ్నించారు. ఎన్నికలలో ఎక్కడికి వెళ్ళినా నా ఎస్సీలు, నా బిసిలు అని చెప్పిన జగన్ రెడ్డి నాలుగేళ్ల పాలనలో ఎస్సీ, బిసిల సంక్షేమానికి ఎగనామం పెట్టాడని ఆయన విమర్శించారు. ఎస్సీ, బిసిలను వేధించడానికి వైసీపీ నేతలు పోటీ పడుతున్నారని విమర్శించారు. ఇటీవల కేంద్రం ప్రకటించిన నివేదికలో ఎస్సీ, ఎస్టీ, బిసిలపై వేధింపుల్లో ఏపీ అగ్రస్థానంలో ఉందని చెప్పారు. ఏటా ఐదు లక్షల ఇళ్ళు నిర్మిస్తానని చెప్పిన జగన్ రెడ్డి ఆ లెక్కన ఈ నాలుగేళ్లలో 20 లక్షల ఇళ్ళు కట్టాలని, కానీ 20 ఇళ్ళు కూడా జగన్ రెడ్డి కట్టలేదని ఆయన



ఆరోపించారు. దశల వారీగా మద్యనిషేధం చేస్తానని మహిళలను మోసగించిన జగన్ రెడ్డి బూమ్ బూమ్ బీర్లు, ప్రెసిడెంట్ మెడల్ విస్కీ అమ్మి ఏటా 26 వేల కోట్ల అదాయం లాక్కుంటున్నాడని మండిపడ్డారు. మద్యం, ఇసుక అక్రమ అమ్మకాలతో సొమ్మంతా తాడేపల్లి ప్యాలెస్ కు తరలించుకుపోతున్నాడని అయన ఆరోపించారు. ఇటువంటి మోసగాడిని గద్దె దించడమే కాదు... వైసీపీ పార్టీని బంగాళాఖాతంలో కలిపేయాలని అచ్చెన్నాయుడు పిలుపునిచ్చారు.

# రాష్ట్రం బాగు పడాలంటే టీడీపీ అధికారంలోకి రావాలి

## - భవిష్యత్ గ్యారంటీ చైతన్య రథయాత్రల్లో నేతలు -




అమరావతి (చైతన్యరథం):

**టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడి పిలుపు మేరకు పార్టీ నేతలు సోమవారం రాష్ట్ర వ్యాప్తంగా భవిష్యత్ గ్యారంటీ చైతన్య రథయాత్రలు నిర్వహించారు. ఈ సందర్భంగా చంద్రబాబు ప్రకటించిన మినీ మేనిఫెస్టోలోని అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. రాష్ట్రం బాగుండాలంటే టీడీపీ తిరిగి అధికారంలోకి రావాల్సిందేనన్నారు.**

**జోన్ 1లో..**

శ్రీకాకుళం పార్లమెంటు పరిధిలోని ఇచ్ఛాపురం నియోజకవర్గం శాసనసభ సభ్యులు బెందాలం అశోక్ బాబు ఆధ్వర్యంలో భవిష్యత్ గ్యారంటీ బస్సు యాత్ర కంచిలి మెయిన్ రోడ్డులో ప్రారంభమయింది. హైవే దగ్గర ఉన్న ఈదుపురం గ్రోయిన్ పరిశీలించారు. ఇచ్ఛాపురం పురుషోత్తపురం వద్ద టిడ్కో ఇల్లు సందర్శించి సెల్ఫీ ఛాలెంజ్ చేశారు. స్వేచ్ఛావతి అమ్మవారి దర్శనం చేసుకుని ఆ ప్రాంతంలో ప్రజలతో సమావేశమయ్యారు. ఈదుపురం బాహుదా వంతెన సెల్ఫీ ఛాలెంజ్ చేశారు. సోంపేట గాంధీ మండపం వద్ద రచ్చబండ బహిరంగ సభ సమావేశం నిర్వహించారు. ఈ బస్సు యాత్ర కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు కింజరాపు అచ్చెన్నాయుడు,

పార్లమెంటు పార్టీ అధ్యక్షుడు కూన రవికుమార్. నియోజకవర్గ ఇన్చార్జిలు. బగ్గు మూర్తి.

కలమట వెంకటరమణ. గౌతు శిరీష, మాజీ శాసనసభ్యులు గౌతు శ్యామ్ సుందర శివాజీ, రాష్ట్ర పార్టీ కార్యదర్శులు వజ్జా బాబురావు. శాలిన ఢిల్లీ రావు.. సూరాడ చంద్రమోహన్. బోయిన గోవిందరాజులు.. రెడ్డిక సాధికారిత రాష్ట్ర అధ్యక్షుడు కొండా శంకర్, మాజీ జెడ్పిటిసి సదానందరావో. పార్టీ అధికార ప్రతినిధి. షిఫాన వెంకటరమణ. తెలుగు యువత కాయకుడు మెండ దాసు నాయుడు, రాష్ట్ర ఐటిడిపి కార్యదర్శి పుల్లటి రాజు. జిల్లా రైతు ప్రధాన కార్యదర్శి పుల్లటి సంతోష్, రాష్ట్ర తెలుగు యువత మీడియా కోఆర్డినేటర్ సంతోష్ పట్నాయక్. నాయకులు కార్యకర్తలు.ప్రజలు పాల్గొన్నారు

**జోన్ 2లో..**

పశ్చిమ గోదావరి జిల్లా పాలకొల్లు నియోజకవర్గంలో సోమవారం బస్సుయాత్ర నిర్వహించారు. టిడిపి జాతీయ ప్రధానకార్యదర్శి, పాలకొల్లు ఎమ్మెల్యే నిమ్మల రామానాయుడు ఆధ్వర్యంలో పాలకొల్లు రూరల్ మండలం దగ్గులూరు గ్రామం నుంచి బస్సుయాత్ర ప్రారంభమైంది. టిడిపి పొలిట్ బ్యూరో సభ్యుడు నిమ్మకాయల చినరాజప్ప, మాజీ ఎమ్మెల్సీ అంగర రామ్మోహన్ దగ్గులూరు గ్రామంలోని సాయిబాబా గుడి వద్ద పూజలు నిర్వహించి ప్రారంభించారు. అనంతరం దగ్గులూరులోని ప్రభుత్వ మెడికల్ కళాశాల కోసం చేపడుతున్న పనులను పరిశీలించారు. అనంతరం శివదేవుని చిక్కాల గ్రామంలోని జగనన్న కాలనీని సందర్శించి అరకొర రోడ్లు, సరైన వసతులు కల్పించకపోవడం వల్ల ఇక్కడ 42 ఎకరాల భూముల్లో లబ్ధిదారులు ఇల్లు నిర్మించుకోవడానికి సిద్ధపడటం లేదని, పాలకొల్లు చుట్టుప్రక్కల నివాసిత ప్రాంత లబ్ధిదారులకు 10 కిలోమీటర్లు సుదూర ప్రాంతంలో ఇళ్ల స్థలాలను కేటాయించడం వల్ల లబ్ధిదారులు ఆ ప్రాంతాలను వదిలి ఇక్కడికి వచ్చి ఇళ్లను నిర్మించుకోవడానికి వెనుకంజ వేస్తున్నారన్నారు. తర్వాత పూలపల్లిలోనే అంబేద్కర్ భవన్ సందర్శించి సెల్ఫీని తీసుకున్నారు. తదనంతరం పెంకులపాడులోని టిడ్కో గృహాలను సందర్శించిన టిడిపి ప్రభుత్వం అక్కడ నివసిస్తున్న మహిళలు తమకున్న సాధక బాధకాలను టిడిపి బృందానికి వివరించారు. దీంతో ఎమ్మెల్యే నిమ్మల రామానాయుడు మాట్లాడుతూ 90 శాతం పూర్తయిన గృహాలను 100% పూర్తిచేసి మిగిలిన లబ్ధిదారులకు అందించాలని, ఇక్కడ నివసిస్తున్న లబ్ధిదారులకు అన్ని వసతులు కల్పించాలని ఆయన అన్నారు. అనంతరం పూలపల్లి నుండి పాలకొల్లు బైపాస్ రోడ్డులోని ఎస్ కన్వెన్షన్ సెంటర్ వరకూ భారీ ర్యాలీతో చైతన్య రథయాత్ర నిర్వహించారు. అనంతరం ఎస్. కన్వెన్షన్ సెంటరులో సభ నిర్వహించారు.

ఈ సభలో టిడిపి పొలిట్ బ్యూరో సభ్యుడు, మాజీ మంత్రి చింతకాయల అయ్యన్నపాత్రుడు మాట్లాడుతూ... పేదల కోసం పుట్టిన పార్టీ తెలుగుదేశం అని, తెలుగు వాడి సత్తాను ప్రపంచానికి చాటి చెప్పిన మహనీయుడు ఎన్టీఆర్ అని చెప్పారు. తెలుగుదేశం పార్టీని కాపాడుకోవడం మనందరి బాధ్యత అన్నారు. ఎందరో మహానుభావులు పాలించిన ఆంధ్రప్రదేశ్ ఇప్పుడు ఒక దౌర్భాగ్య పాలనతో అల్లాడుతోందన్నారు. ఒక్క ఛాన్స్ అని అధికారంలోకి వచ్చాక జగన్ రెడ్డి రాష్ట్రాన్ని దోచేస్తున్నారని మండిపడ్డారు. రాష్ట్రంలో అధికారమిస్తే మద్యనిషేధం అమలు చేస్తానని చెప్పిన జగన్ రెడ్డి చెత్త మందు అమ్మి జనాల ప్రాణాలు తీస్తున్నారని మండిపడ్డారు. కూరగాయలు, కిరాణా షాపులలో కూడా ఫోన్ పే ఉందని, కానీ ప్రభుత్వ మద్యం షాపులలో ఫోన్ పే ఉండదని, ఆ డబ్బంతా తాడేపల్లి ప్యాలెస్ కు పోతోందని ఆరోపించారు. మద్యం మీద ఆదాయం చూపి అప్పులు తెచ్చిన దుర్మార్గుడు జగన్ రెడ్డి అని మండిపడ్డారు. మూడు రాజధానుల రాజకీయం చేస్తున్న 'తెలివి తక్కువ నేత అని ఎద్దేవా చేశారు. 35 లక్షల ఇళ్ళు కడతానని చెప్పిన జగన్ బురదలో ఇళ్ళ స్థలాలిచ్చాడని, అక్కడ ఎలా ఇల్లు కట్టాలని ప్రశ్నించారు. జగన్ భార్య యాజమాన్యంలోని భారతీ సిమెంట్ ధరలు ఇష్టారాజ్యంగా పెంచేశారని విమర్శించారు. పెన్షన్ పథకాన్ని పెట్టింది ఎన్టీఆర్, దానిని రెండు వేలకు పెంచిందని చంద్రబాబు అని

15లో..

**నేటి (18-07-2023) భవిష్యత్తుకు గ్యారంటీ టీడీపీ బస్సు యాత్రలు**

**జోన్-1:** శ్రీకాకుళం పార్లమెంట్‌లోని నరసన్నపేట నియోజకవర్గం మడపం గ్రామం నుంచి బస్సు యాత్ర ప్రారంభమవుతుంది.

**జోన్-2:** నరసాపురం పార్లమెంట్‌లోని భీమవరం నియోజకవర్గం నందమూరు గరువు సెంటర్ నుంచి బస్సు యాత్ర ప్రారంభమవుతుంది.

**జోన్-4:** తిరుపతి పార్లమెంట్‌లోని గూడూరు నియోజకవర్గం జ్యోతి వేబ్రిడ్జ్ నుంచి బస్సు యాత్ర ప్రారంభమవుతుంది.

**జోన్-5:** కడప పార్లమెంట్ లోని మైదుకూరు నియోజకవర్గం దువ్వూరు గ్రామం నుంచి బస్సు యాత్ర ప్రారంభమవుతుంది.





చైతన్యరథం

# రాష్ట్రం బాగు పడాలంటే టీడీపీ అధికారంలోకి రావాలి





14వ పేజి తరువాయి..

గుర్తు చేశారు. తాను సిఎం అయితే మూడు వేలు చేస్తానన్న జగన్ రెడ్డి ఇప్పుడు పెంచుకుంటూ పోతానని పెన్షన్లలో కోత పెడుతున్నాడని మండిపడ్డారు. తెలుగుమహిళ అధ్యక్షురాలు వంగలపూడి అనితపై అసభ్య రాతలు రాయించడాన్ని ఆయన తప్పుబట్టారు. ఈ రాష్ట్ర భవిష్యత్ కోసం మళ్ళీ తెలుగుదేశం ప్రభుత్వం రావాలని కోరారు. జగన్ రెడ్డి జైలుకెళ్ళడం ఖాయమని హెచ్చరించారు. పాలకొల్లు ఎమ్మెల్యే రామానాయుడు తమకంటే వయసులో చిన్నవాడైనా తమకు ఆదర్శప్రాయుడని అయ్యన్నపాత్రుడు చెప్పారు.



టీడీపి పొలిట్ బ్యూరో సభ్యులు, బిసి ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు కొల్లు రవీంద్ర మాట్లాడుతూ... రాష్ట్రానికే ఇప్పుడు రామానాయుడు ఒక రోల్ మోడల్ అని చెప్పారు. జగన్ పాలనలో బిసిలపై దాడులు, వేధింపులు, అక్రమ కేసులు పెరిగిపోయాయని మండిపడ్డారు. జగన్ దగ్గర బిసి మంత్రులకు ఎటువంటి అధికారాలు లేవన్నారు. ప్రాంతానికి ఒక సామంతరాజును పెట్టుకుని రాష్ట్రాన్ని దోచుకుంటున్నాడని ఆయన ఆరోపించారు. ఉత్తరాంధ్రలో కృష్ణ అనే ఉపాధ్యాయుడుని హత్య చేశారని, తన అక్కను వేధిస్తున్నారని చెప్పినందుకు పదవ తరగతి విద్యార్థిని చంపేశారని, మాచర్లలో చంద్రయ్య అనే టీడీపి కార్యకర్త జై చంద్రబాబు అని నినదిస్తుంటే గొంతు కోసి చంపారని చెప్పారు. బిసి నేతలైన చింతకాయల అయ్యన్నపాత్రుడు, కింజరాపు అచ్చెన్నాయుడు, యనమల రామకృష్ణుడు, తన పైనా అనేక కేసులు పెట్టి వేధించారని చెప్పారు. ఎన్ని కేసులు పెట్టినా బెదిరేది లేదని, భయం అనేది టీడీపి రక్తంలో లేదని చెప్పారు.

శాసనమండలి మాజీ చైర్మన్, టీడీపి పొలిట్ బ్యూరో సభ్యులు ఎంఏ షరీఫ్ మాట్లాడుతూ... ఎప్పుడు ఎన్నికలు వచ్చినా రాష్ట్రంలో టీడీపి గెలుపు ఖాయమని అన్నారు. చంద్రబాబు, లోకేష్ ల తరువాత అతి పెద్ద మెజారిటీ రామానాయుడుకు దక్కబోతోందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. రేపటి ఎన్నికలలో వైసీపికి ప్రతిపక్ష హోదా కూడా దక్కదని ఆయన హెచ్చరించారు. ఈ సభలో టీడీపి పొలిట్ బ్యూరో సభ్యులు, పెద్దాపురం ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప మాట్లాడుతూ... విభజిత ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి కోసం చంద్రబాబు రేయింబవళ్ళు శ్రమించారని చెప్పారు. తండ్రి అధికారాన్ని అడ్డం పెట్టుకుని లక్ష కోట్లు దోచుకున్న జగన్ రెడ్డి ఒక్క ఛాన్స్ అంటూ అధికారంలోకి వచ్చి విచ్చలవిడిగా రాష్ట్రాన్ని దోచేస్తున్నాడని ఆరోపించారు. రాష్ట్ర ప్రజలకు చంద్రబాబు పాలనకు, జగన్ రెడ్డి పాలనకు తేడా తెలిసిందని, రేపు ఎప్పుడు ఎన్నికలు వచ్చినా టీడీపికి అధికారం ఖాయమని, చంద్రబాబు ముఖ్యమంత్రి కావడం ఖాయమని ఆయన చెప్పారు.

టీడీపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ఎమ్మెల్సీ పంచుమర్తి అనూరాధ మాట్లాడుతూ... రామానాయుడుపై ఇక్కడి ప్రజాభిమానం వెలకట్టలేనిదన్నారు. ముఖ్యమంత్రి జగన్ రెడ్డి, ఆయన అబ్బతో సహా ఎవరొచ్చి రామానాయుడు మీద పోటీ చేసినా డిపాజిట్లు తెచ్చుకోలేరని చెప్పారు. తాను ఎమ్మెల్యేల కోటా ఎమ్మెల్సీగా పోటీ చేసినపుడు రామానాయుడు అందించిన సహకారం గురించి వివరిస్తూ.. రామానాయుడు రుణం ఏమిచ్చినా తీర్చుకోలేనిదని చెప్పారు. వైసీపీ పాలనలో మాఫియా రాజ్యం నడుస్తోందని ఆరోపించారు. రాష్ట్రంలో మహిళలకు రక్షణ కరువైందన్నారు. విజయవాడప్రభుత్వాసుపత్రిలో ఒక మహిళపై నలుగురు అత్యాచారం చేస్తే ఇప్పటి వరకూ దోషులపై చర్యలు లేవంటే ఈ రాష్ట్రంలో పరిస్థితి ఏమిటో అర్థమవుతుందన్నారు. ఇటీవల విజయవాడలో ఒక వైసీపీ నాయకుడు వస్త్ర వ్యాపారి తనకు సరుకు సరఫరా చేసిన వర్తకులపై చేసిన అనాగరిక, అసభ్యకర దాడి గురించి వివరించారు. చంద్రబాబు హయాంలో రాష్ట్రం ఎడ్యుకేషన్ హబ్, ఐటి హబ్ లుగా అభివృద్ధి చెందితే, వైసీపీ పాలనలో గంజాయి హబ్ గా తయారైందన్నారు.

ఈ సభకు అధ్యక్షత వహించిన టీడీపి జాతీయ ప్రధాన కార్యదర్శి, పాలకొల్లు ఎమ్మెల్యే నిమ్మల రామానాయుడు మాట్లాడుతూ.... పాలకొల్లులో మెడికల్ కళాశాల నిర్మాణానికి వైసీపీ ప్రభుత్వం శంకుస్థాపన చేసి ఒక్క రూపాయి కూడా విడుదల చేయలేదన్నారు. టీడీపి అధికారంలోకి వచ్చాక మన మెడికల్ కళాశాల నిర్మాణం చేసుకుందామని చెప్పారు. టిడ్కో ఇళ్ళ సమస్యలను ప్రస్తావించారు. అంబేద్కర్ భవన్ తో పాటు బిసి, తూర్పు కాపు, కాపు సంక్షేమ భవనాల సమస్యలను వివరించారు.

తూర్పుగోదావరి జిల్లా టీడీపి అధ్యక్షులు, మాజీ మంత్రి కెఎస్ జవహర్ మాట్లాడుతూ.... దళితులు నా మేనమామలని వారి ఓట్లతో గద్దెనెక్కిన జగన్ రెడ్డి దళితుల పైనే అత్యాచారాలు, హత్యలు చేయించారని ఆరోపించారు. ఇసుక అక్రమ రవాణాను ప్రశ్నించిన వరప్రసాద్ కు శిరోముండనం, కరోనా సమయంలో మాస్కులడిగిన సుధాకర్ ను పిచ్చోడిగా ముద్ర వేసి చంపారని, వైసీపీ ఎమ్మెల్సీ అనంతబాబు తన డ్రైవర్ సుబ్రహ్మణ్యంను హత్య చేసి డోర్ డెలివరీ చేశాడని ఆయన ఆరోపించారు.

టీడీపి పొలిట్ బ్యూరో సభ్యులు పితాని సత్యనారాయణ మాట్లాడుతూ... అధికార పార్టీని దమ్ముగా ఎదుర్కోవడంలో చంద్రబాబు, అచ్చెన్నాయుడు అయ్యన్నపాత్రుడుల సాటి నిమ్మల రామానాయుడు అని చెప్పారు. వైసీపీ కుట్రలను పటిష్టంగా ఎదుర్కొని రామానాయుడును గెలిపించుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. టీడీపి అధికారంలోకి వస్తే జగన్ మాదిరి అప్పులు చేసి సంక్షేమ పథకాలు అమలు చేయమని, సంపద సృష్టించి సంక్షేమం అమలు చేస్తామని స్పష్టం చేశారు. చంద్రబాబు ప్రకటించిన మినీ మేనిఫెస్టోను ఇంటింటికీ తీసుకువెళ్ళి ప్రచారం చేయాలని, ప్రతీ ఓటరును మన వైపు తిప్పుకోవాలని కోరారు. వైసీపీ పాలనకు చరమగీతం పాడాలని పిలుపునిచ్చారు. ఇసుక, మద్యం, మైనింగ్, పోర్టులు దోచుకున్న డబ్బుతో ఓట్లు కొని మళ్ళీ గెలవాలని జగన్ ప్రయత్నిస్తున్నాడని, టీడీపి కార్యకర్తలు అప్రమత్తంగా ఉండి వైసీపీ కుట్రలను ఎదుర్కోవాలని అయన పిలుపునిచ్చారు.

రాష్ట్ర టీడీపి ప్రధానకార్యదర్శి, ఎమ్మెల్సీ దువ్వారపు రామారావు మాట్లాడుతూ... సంక్షేమం పుట్టిందే టీడీపితో అని చెప్పారు. బిసిలకు రాజకీయ అవకాశాలు కల్పించింది

16లో..





చైతన్యరథం

# రాష్ట్రం బాగు పడాలంటే టీడీపీ అధికారంలోకి రావాలి



**15వ పేజీ తరువాయి..**

టిడిపి అని చెప్పారు. బిసిల సంక్షేమానికి వెచ్చించాల్సిన దాదాపు రూ. 45 వేల కోట్లు వైసీపీ దారి మళ్ళించిందని ఆయన ఆరోపించారు. చంద్రబాబు పాలనలో స్థానిక సంస్థల ఎన్నికలలో బిసిలకు 33 శాతం రిజర్వేషన్లు అమలులో ఉండేవని, వైసీపీ అధికారంలోకి వచ్చాక ఆ రిజర్వేషన్లలో 10 శాతం కోత పడిందని, ఫలితంగా 16 వేల మంది బిసిలు స్థానిక సంస్థల పదవులు కోల్పోయారని ఆయన వివరించారు.

ఉత్తరాంధ్ర పట్టభద్రుల నియోజకవర్గ ఎమ్మెల్సీ వేపాడ చిరంజీవిరావు మాట్లాడుతూ... వైసీపీ పాలనలో రాష్ట్రం అంధకారంలో పడిపోయిందని, ఈ రాష్ట్ర భవిష్యత్ ఏమిటనే ఆందోళన అందరిలో నెలకొందని చెప్పారు. అందుకే ఈ రాష్ట్ర భవిష్యత్ బాగు చేసేందుకే చంద్రబాబు మినీ మేనిఫెస్టో ప్రకటించారని ఆయన వివరించారు. చెత్త నుండి సంపద సృష్టించిన గొప్ప పాలకుడు చంద్రబాబు అయితే, ఆ చెత్తపైనే పన్నేసిన పాలకుడు జగన్ రెడ్డి అని ఆయన విమర్శించారు. మేనిఫెస్టోలోని సూపర్ సిక్స్ హామీల గురించి ఆయన స్పష్టంగా వివరించారు.

ఈ సభలో నూతన ఎమ్మెల్సీలు పంచుమర్తి అనురాధ, వేపాడ చిరంజీవిరావులను సత్కరించారు. మాజీ మంత్రులు గొల్లపల్లి సూర్యారావు, పీతల సుజాత, ఉండి ఎమ్మెల్యే మంతెన రామరాజు, మాజీ ఎమ్మెల్సీ అంగర రామ్మోహన్, మాజీ ఎమ్మెల్యే గన్ని వీరాంజనేయులు, తాడేపల్లిగూడెం, నర్సాపురం టిడిపి ఇంఛార్జులు వలవల బాబ్జీ, పొత్తూరి రామరాజు, ఆచంట జడ్పీటీసీ ఉప్పలపాటి సురేష్ బాబు, రాష్ట్ర టిడిపి కార్యదర్శులు పెచ్చెట్టి బాబు, పెచ్చెట్టి చంద్రమౌళి, వేంద్ర శ్రీను, పశ్చిమ గోదావరి జిల్లా టిడిపి అధికార ప్రతినిధి వీరవల్లి శ్రీనివాస్, టిడిపి ఎస్సీ సెల్ రాష్ట్ర కార్యదర్శి పొలమూరి ధర్మపాల్, జిల్లా తెలుగురైతు అధ్యక్షుడు పాతూరి రాంప్రసాద్ చౌదరి, ప్రధానకార్యదర్శి తమ్మినీడి నాగేశ్వరరావు, జిల్లా తెలుగుమహిళ అధ్యక్షురాలు శిరిగినీడి రాజ్యలక్ష్మి, టిడిపి నాయకులు ఆరుమిల్లి రామ శ్రీనివాస్, కోడి విజయభాస్కర్, గొట్టుముక్కల సూర్యనారాయణరాజు, మామిడిశెట్టి పెద్దిరాజు, గండేటి వెంకటేశ్వరరావు, కర్నేని రోజా రమణి, బొప్పన శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.





**జోన్ 4లో..**

తిరుపతి పార్లమెంటు పరిధిలోని సూళ్లూరుపేట నియోజకవర్గం...నాయుడుపేటలో ఇంచార్జ్ ఇన్చార్జ్ నెలవల సుబ్రహ్మణ్యం ఆధ్వర్యంలో బస్సు యాత్ర జరిగింది. నాయుడుపేట బస్టాండ్ సమీపంలో అంబేద్కర్ విగ్రహానికి, పొట్టి శ్రీరాములు విగ్రహానికి నివాళులర్పించారు. టిడ్కో ఇళ్ల దగ్గర, మావిళ్ళపాడులో ఇసుక అక్రమ రవాణా ప్రదేశంలో, తన్నాల్లి మెయిన్ రోడ్డు, సిసి రోడ్లు దగ్గర, తెలుగు గంగా కెనాల్ లింక్ దగ్గర సెల్ఫీ దిగారు. సాయంత్రం రచ్చబండ కార్యక్రమం జరిగింది. రచ్చబండ కార్యక్రమంలో తిరుపతి పార్లమెంట్ అధ్యక్షుడు జి నరసింహ యాదవ్, నియోజకవర్గ ఇన్చార్జ్ నెలవల సుబ్రహ్మణ్యం గారు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ ప్రవేశపెట్టిన మినీ మేనిఫెస్టోలోని అంశాలను ప్రజలకు వివరించారు, సత్యవేడులో వైసీపీ ఎమ్మెల్యే, మంత్రి వందల కోట్ల మేర దోపిడీ చేశారన్నారు. ఈ కార్యక్రమం లో కేంద్ర మాజీ మంత్రి పానబాక లక్ష్మి, మాజీ మంత్రి పరసా రత్నం, గూడూరు ఇంచార్జ్ పాశమ్ సునీల్ , పార్లమెంట్ జనరల్ సెక్రటరీ వేనాటి సతీష్, శ్రీకాళహస్తి మాజీ ఎమ్మెల్యే ఎస్‌సివి నాయుడు, రాయలసీమ మీడియా కోఆర్డినేటర్ శ్రీధర్ వర్మ, తిరుపతి ఇంచార్జ్ సుగుణమ్మ, నియోజవర్గ, రాష్ట్ర కమిటీ, జిల్లా కమిటీ నాయకులు , అనుబంధ కమిటీలు, నియోజకవర్గ, క్లస్టర్, మండల పార్టీ ప్రెసిడెంట్లు, నియోజకవర్గ నాయకులు పాల్గొన్నారు.

**జోన్ 5లో..**

కడప పార్లమెంట్ పరిధిలోని ప్రొద్దుటూరు నియోజవకర్గంలో బస్సుయాత్రను నియోజకవర్గం ఇంచార్జ్ జీ. వీ. ప్రవీణ్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ప్రొద్దుటూరు పట్టణంలోని పొత్తిపాడు రోడ్డు లో స్వర్గీయ ఎన్. టీ. రామారావు విగ్రహానికి పూల మాల వేసి యాత్ర ప్రారంభించారు. కొర్రపాడు రోడ్డులోని డంప్‌యార్డు దగ్గర, టీడ్కో ఇళ్ల దగ్గర సెల్ఫీ ఛాలెంజ్ అనంతరం గోపవరం, కొర్రపాడు,రాజుపాలెం గ్రామస్తులతో మాటా మంతి జరిపారు. అనంతరం రాజుపాలెం మండలం టంగటూరు లో రచ్చబండ కార్యక్రమం నిర్వహించారు.

ఈ యాత్రలో తెలుగుదేశం పార్టీ పార్లమెంట్ అధ్యక్షుడు మల్లెల లింగారెడ్డి, నియోజకవర్గ ఇంచార్జి ప్రవీణ్ కుమార్ రెడ్డి, పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి వికాస్ హరి, మాజీ ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులు రెడ్డి, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శులు గోవర్ధన్ రెడ్డి, హరిప్రసాద్, ముక్తియార్, మాజీ ఎమ్మెల్సీబచ్చల పుల్లయ్య, నియోజకవర్గ పరిశీలకులు ఏవీఆర్ ప్రసాద్, రాష్ట్ర నాయకులు సీఎం సురేష్, తెలుగుయువత రాష్ట్ర అధికార ప్రతినిధి నల్లబోతుల నాగరాజు, పార్లమెంట్ యువత అధికార ప్రతినిధి నేట్లపల్లి శివరామ కృష్ణా, తెలుగుమహిళ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు ఝాన్సీ, పార్లమెంట్ మీడియా కో ఆర్డినేటర్ జనార్ధన్, పార్లమెంట్ కార్యదర్శి నాగముని రెడ్డి, ఎస్సీ సెల్ పార్లమెంట్ అధ్యక్షుడు గన్నెపాటి మల్లేస్, ఎస్సీ సెల్ పార్లమెంట్ కార్యదర్శి గడ్డం శ్రీనివాసులు, తెలుగుమహిళ పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి శ్రీదేవి, టీడీపీ సీనియర్ నాయకులు అలంఖాన్ పల్లి లక్ష్మీరెడ్డి, జయరామ్, గంధం ప్రసాద్, నియోజకవర్గ టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



చైతన్యరథం

# వైసీపీ ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నిస్తే సోషల్ మీడియాలో వ్యక్తిత్వ హననం చేస్తారా?

### - జగన్ రెడ్డి అండతోనే రెచ్చిపోతున్న కిరాయి మూకలు -

**టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు కింజరాపు అచ్చెన్నాయుడు**



**అమరావతి (చైతన్యరథం):** జగన్ రెడ్డి పాలనలో ప్రజాస్వామ్య హక్కులు, భావప్రకటనా స్వేచ్ఛ వినియోగించుకునే అవకాశం లేకుండా పోయిందని టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు కింజరాపు అచ్చెన్నాయుడు విమర్శించారు. వైసీపీ ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నిస్తున్న టీడీపీ మహిళా నేతలపై సామాజిక మాధ్యమాల్లో నీచంగా పోస్టులు పెడుతున్నారని సోమవారం ఒక ప్రకటనలో ఆగ్రహం వ్యక్తం చేశారు. నాలుగేళ్లుగా రాష్ట్రంలో మహిళలకు కనీస భద్రత లేకపోవడంపై ప్రశ్నించిన టీడీపీ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు వంగలపూడి అనితపై సోషల్ మీడియాలో అసభ్య ప్రచారం చేయడం జగన్ రెడ్డి దిగజారుడు రాజకీయానికి పరాకాష్ట అన్నారు. వైసీపీ ఆవిర్భావం తర్వాత రాజకీయాల్లో నైతిక విలువలు పతనమయ్యాయి. మహిళలను కించపర్చేలా పోస్టులు పెట్టమని మీ రాజారెడ్డి రాజ్యాంగంలో రాసుందా? ఒక వ్యక్తి గురించి తప్పుగా ప్రచారం చేస్తే వాళ్లు ఎంత బాధపడతారో జగన్ రెడ్డికి ఏం తెలుసు? ప్రతిపక్ష పార్టీల్లోని మహిళలను మార్ఫింగ్ చిత్రాలతో అత్యంత అసభ్యకరంగా చిత్రీకరిస్తూ పోస్టులు పెడుతున్న వారి జోలికి పోలీసులు వెళ్లకపోవడం దేనికి సంకేతం? సీఎం జగన్ భార్య భారతిపై సోషల్ మీడియాలో పోస్టులు పెట్టారంటూ ఆగమేఘాలపై అరెస్టులు చేస్తున్న పోలీసులు...ఇతర మహిళలను అత్యంత నీచంగా దూషిస్తూ పోస్టులు పెడుతున్న వారిపై ఎందుకు చర్యలు తీసుకోవడంలేదు? దీనికి మహిళా కమిషన్ చైర్ పర్సన్ ఏం సమాధానం చెప్తారు? మహిళలకు ప్రభుత్వమే రక్షణ కల్పించకపోతే ఇంకెవరి దగ్గరకు వెళ్లాలి? ఇకనైనా ఇలాంటి దిగజారుడు చర్యలు మానుకోండి. లేకపోతే మహిళా లోకం మీకు తగిన బుద్ధి చెప్పడం ఖాయమని అచ్చెన్నాయుడు హెచ్చరించారు.

# బీసీల విషయంలో జగన్‌రెడ్డి కొంగజపం

- తడిగుడ్డతో గొంతులు కోస్తూ.. తోడుగా ఉన్నాననడం హాస్యాస్పదం
- బీసీల ఆస్తులు లాక్కుని వారి సమాధులపై.. జగన్ రెడ్డి అవినీతి సౌధాల నిర్మాణం
- టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు, మండలిలో ప్రతిపక్ష నేత యనమల రామకృష్ణుడు



**అమరావతి (చైతన్యరథం):** బీసీలకు జగన్ రెడ్డి చేసిన మేలు కన్నా వారి నుండి దోచుకున్నదే ఎక్కువ అని టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు, శాసన మండలిలో ప్రతిపక్ష నేత యనమల రామకృష్ణుడు విమర్శించారు. వైసీపీ నేతల దోపిడీకి బలవుతున్నది బీసీలనని సోమవారం ఒక ప్రకటనలో యనమల పేర్కొన్నారు. నాలుగేళ్లలో జరిగిన భూ కుంభకోణా లకు, భూ దోపిడీ, మైనింగ్ మాఫియాకు అధికంగా బలైంది బీసీలే. జనాభాలో సగానికిపైగా ఉన్న బీసీలకు న్యాయం చేయాల్సింది పోయి.. బీసీల ఆస్తులను దుర్మార్గంగా లాక్కుంటున్నారు. జగనన్న కాలనీలు, పవర్ ప్రాజెక్టులు, పరిశ్రమలు అంటూ బలహీన వర్గాల వారి నుండి 12వేల ఎకరాలకు పైగా అసైన్డ్ భూములను బలవంతంగా లాక్కుంటూ, కనీస పరిహారం కూడా ఇవ్వడం లేదు. బడుగు బలహీన వర్గాల వారి ఆస్తులు లాక్కుని, వారి సమాధులపై జగన్ తన అవినీతి సౌధాలు నిర్మించు కుంటున్నారు. అర్హత ఉన్నప్పటికీ బడుగు బలహీన వర్గాలకు సంక్షేమ పథకాల్లో కోత కోస్తున్నారు. నాలుగేళ్లలో బీసీలకు జరిగిన అభివృద్ధి ఏంటి? బీసీ కాలనీలను నిర్లక్ష్యం చేశారు. తాడేపల్లి ప్యాలెస్ చుట్టూ ఆగమేఘాలపై బడుగు బలహీన వర్గాల ఇళ్లు ఖాళీ చేయించి రోడ్లు వేయించుకున్న ముఖ్యమంత్రి బీసీ కాలనీలను నిర్లక్ష్యం చేశారు. సబ్ ప్లాన్ కింద కేటాయించిన రూ.75,760 కోట్లు దారి మళ్లించి బలహీన వర్గాలకు తీరని అన్యాయం చేశారు. టీడీపీ హయాంలో జనగణన కోసం అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రానికి పంపిస్తే ముఖ్యమంత్రి 28సార్లు ఢిల్లీ వెళ్ళినా ఒక్కసారి కూడా జనగణన గురించి నోరు మెదపలేదు. బీసీలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖ కోసం అందరూ ఉద్యమిస్తుంటే జగన్ రెడ్డి మాత్రం మౌనంగా ఉన్నారు. జగన్ రెడ్డి అరాచక విధానాలతో రాజధానికి భూములిచ్చిన రైతులు కూడా నష్టపో తున్నారు. రాజధాని నిర్మాణం కోసం భూములిచ్చిన వారిలో అత్యధిక శాతం బడుగు, బలహీన వర్గాల వారే. న్యాయబద్ధంగా వారికి చెల్లించాల్సిన కౌలు కూడా చెల్లించకుండా అరాచకాలతో వేధిస్తున్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు టీడీపీ ఇచ్చిన 34 శాతం రిజర్వేషన్లలో కోత కోసి 16,800 మంది బలహీన వర్గాలకు రాజకీయ నాయకత్వం లేకుండా అణగదొక్కారు. కక్ష సాధింపుల కోసం సుప్రీంకోర్టు దాకా వెళ్లి.. అనేక పిటిషన్లు వేసిన ప్రభుత్వం బీసీ రిజర్వేషన్లు తగ్గినపుడు ఎందుకు రివ్యూ పిటిషన్ వేయలేదు? బీసీల పక్షపాతి అంటే అర్హులకు కోత కోసి నిధులు దారి మళ్లించడమా? బాపట్లలో బీసీ పిల్లాడిపై పెట్రోల్ పోసి తగులబెట్టేస్తే కనీసం స్పందించిన దాఖలాల్లేవు. నిన్నటికి నిన్న విజయనగరం జిల్లాలో బీసీ వర్గానికి చెందిన కృష్ణ మాస్టారుని వైసీపీ నేతలు కారుతో తొక్కించి, రాడ్లతో కొట్టి, కళ్లు పొడిచి చంపేస్తే నోరు మెదపలేదు. ఇలా వందలాది హత్యలు, వేలాది దాడులు చేయించిన జగన్ రెడ్డికి బీసీ అనే పదం పలికే అర్హత ఉందా? అధికార పార్టీ నేతలు కొండల్ని దోచుకోవడంపై పెట్టిన శ్రద్ధ.. కొండెక్కిన ధరల్ని తగ్గించడంపై చూపడం లేదు. అసమర్థత, అవినీతితో నిత్యావసర వస్తువుల ధరల్ని ఆకాశాన్నంటించి బడుగు బలహీన వర్గాలు పస్తులుండే పరిస్థితి కల్పించారు. ఒక వైపు ఎఫ్ఆర్‌బిఎం నిబంధనలు ఉల్లంఘించి అప్పులు తెచ్చి రాష్ట్రాన్ని అప్పుల ఆంధ్రప్రదేశ్ గా మార్చారు. మరోవైపు ధరలు పెంచి పేదల కొనుగోలు శక్తిని దెబ్బతీసి రోడ్డుపాలు చేశారు. పేదలకు పెత్తందార్లకు యుద్ధం అంటూ.. పేదల్ని నిరుపేదలుగా మారుస్తున్నారు. పేదలపై ప్రేమ ఉంటే.. ధరల సంక్షోభ సమయంలో అన్న క్యాంటీన్లు, రాయితీపై వస్తువుల పంపిణీ, రైతు బజార్లను పటిష్టం చేయడం వంటి కార్యక్రమాలు ఎందుకు అమలు చేయడం లేదు? ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య తగ్గడం సదుపాయాల లేమికి నిదర్శనం కాదా? బలహీన వర్గాల వారిని విద్యకు దూరం చేస్తున్నారు. ఫీజు రీయింబర్స్ మెంట్ సక్రమంగా చెల్లించక పోవడంతో కాలేజీ యాజమాన్యాలు విద్యార్థుల్ని వేధిస్తున్న ఘటనలు కో కొల్లలుగా బయట పడుతున్నాయి. ఇంతగా బీసీలను అణచివేసి కూడా బీసీలకు అండగా ఉన్నా, ఆదరించేస్తున్నా అంటూ జగన్ రెడ్డి చేస్తున్న బూటకపు ప్రసంగాలు వినేందుకు ప్రజలు సిద్ధంగా లేరని గుర్తుంచుకోవాలని యనమల స్పష్టం చేశారు.

## వంగలపూడి అనితపై తప్పుడు ప్రచారం నీచం: పంచుమర్తి




**అమరావతి (చైతన్యరథం):** తెలుగుమహిళ రాష్ట్ర అధ్యక్షురాలు వంగలపూడి అనితపై సోషల్ మీడియాలో వైసీపీ పేటీఎమ్ బ్యాచ్ తప్పుడు ప్రచారం నీచమని టీడీపీ ఎమ్మెల్సీ పంచుమర్తి అనురాధ ఆవేదన వ్యక్తం చేశారు. వైసీపీ అక్రమాలను ప్రశ్నించే వారి వ్యక్తిత్వాన్ని హననం చేయటమే వైసీపీ పేటీఎమ్ బ్యాచ్ కూలి పనిగా మారిందన్నారు. మహిళల్ని కించపరిచేలా పోస్టులు పెడుతుంటే సాటి మహిళగా భారతిరెడ్డి ఏం చేస్తున్నారు? ముఖ్యమంత్రి భార్యగా ఆమెకు కనీస బాధ్యత లేదా? అనితపై అసభ్యకరంగా పోస్టులు పెట్టిన వారిపై వెంటనే చర్యలు తీసుకోవాలి. మహిళల ఆత్మగౌరవాన్ని కించపరిచేలా వ్యవహరిస్తున్న వైసీపీ పేటీఎమ్ బ్యాచ్‌కి ప్రజల చేతుల్లో చెప్పు దెబ్బలు ఖాయమని సోమవారం ఒక ప్రకటనలో అనురాధ హెచ్చరించారు.

# వైసీపీవి కక్ష పూరిత రాజకీయాలు

రాజాం (చైతన్యరథం): ఎంతో ప్రశాంతంగా ఉండే ఉత్తరాంధ్రాలో వైసీపీ ప్రభుత్వం రాక్షస క్రీడలకులకు తెరలేపారని మాజీ మంత్రి తెలుగుదేశం పార్టీ రాజాం నియోజకవర్గం ఇన్చార్జి కోండ్రు మురళీమోహన్ మండిపడుతూ సోమవారం నాడు పత్రికా ప్రకటన విడుదల చేశారు. తెర్లాం మండలం ఉద్దవోలు గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ ప్రభుత్వ ఉపాధ్యాయుడు ఎగిరెడ్డి.కృష్ణపై శనివారం నాడు ప్రత్యర్థులు దాడిచేసి హతమార్చిన అత్యంత కిరాతక హత్య ఇందుకు నిదర్శనం అన్నారు. ఇలాంటి హత్యా రాజకీయాలను తీవ్రంగా ఖండిస్తున్నాం అని కోండ్రు అన్నారు. రాజకీయ ఆధిపత్యం కోసం వైసీపీ చేస్తున్న వికృత క్రీడలను ప్రజలు ఎప్పటికప్పుడు గమనిస్తున్నారన్నారు. రాష్ట్రంలో లా అండ్ ఆర్డర్ పూర్తిగా క్షీణించిదన్నారు. రాష్ట్రాన్ని అన్ని విధాలా నాశనం చేసి సహజ



వనరులను సైతం వైసీపీ నాయకులు దోచుకుంటున్నారని మండిపడ్డారు. రాష్ట్రంలో ఎక్కడ చూసినా దాడులు భూ ఆక్రమణలు తో రాష్ట్రాన్ని వైసీపీ నేతలు అతలా కుతలం చేస్తున్నారని కోండ్రు ఆరోపించారు. ఈ వైసీపీ ప్రభుత్వం పాలనలో రాష్ట్రం మరో ముప్పై ఏళ్ళు వెనక్కు వెళ్లిందన్నారు. గ్రామీణ ప్రాంతాల నుంచి పట్టణాల వరకు రోడ్లు అస్తవ్యస్తం అయినా కనీసం ప్రభుత్వం మరమ్మత్తులు చెయ్యలేని దుస్థితిలో ఉందన్నారు.పదిలక్షల కొట్లకు పైగా అప్పుల ఊబిలో ముంచిన సీఎం జగన్ మోహన్ రెడ్డికికి రాబోయే రోజుల్లో ప్రజలు గట్టిగా బుద్ది చెపుతారన్నారు, వైసీపీ ప్రభుత్వం నాలుగేళ్ల పాలనలో నిరుద్యోగ యువతీ యువకులు ఉపాధి లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు.వైసీపీ ప్రభుత్వం అన్నిరంగాల్లో వైఫల్యం అయిందని అడ్డగోలుగా నిత్యావసర ధరలు, ఇసుక మాఫియా, రాష్ట్రంలో తీవ్రమైన తాగునీటి సమస్య, రైతులు పండించే పంటలకు గిట్టుబాటు ధరలు లేక రైతులు తీవ్రంగా నష్టపోతున్నారన్నారు. వైసీపీ ప్రభుత్వం పాలనలో రాష్ట్రం లో ఏ ఒక్క వర్గం రంగం అభివృద్ధి చెందకపోవడం, మౌలిక సదుపాయాలు లేని రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్‌ను తయారు చేసారని మండిపడ్డారు.

## జిల్లా ముస్లింలు, నూరు బాషాల సమావేశం జయప్రదం చేయండి



అనంతపురం (చైతన్యరథం): అనంతపురం జిల్లా కేంద్రంలో జరిగే జిల్లా ముస్లిం, నూరు బాషాల సమావేశంను జయ ప్రదం చేయాలని జిల్లా టిడిపి మైనార్టీ కమిటీ అధ్యక్షులు షేక్ సాలార్ భాష పిలుపునిచ్చారు. సోమవారం అనంతపురం జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జిల్లా, నగర టిడిపి మైనార్టీ నాయకులు, రాష్ట్ర కమిటీ మైనార్టీ నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా టీడీపీ నాయకులు సాలార్ భాష మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ప్రతి పార్లమెంట్ నియోజకవర్గంలో తెలుగు దేశం పార్టీ మైనార్టీ ముస్లింల సదస్సు సమావేశం లో భాగంగా ఈ నెల 30వ తేదీన అనంత పురం జిల్లా కేంద్రంలో జిల్లా టిడిపి మైనార్టీ కమిటీ తరపున సమావేశము జరుగునున్నట్లు తెలిపారు. ఈ సమావేశమునకు జిల్లాలోని అన్ని అసెంబ్లీ నియోజకవర్గాల టీడీపీ ఇన్‌ఛార్జ్‌లా సహాయ సహకారాలతో, అలాగే మైనార్టీ నాయకుల సహకారంతో సమావేశం జరుగుతుందన్నారు. జిల్లాలోని ప్రతి టీడీపీ మైనార్టీ కార్యకర్త నుంచి నాయకుల వరకు ఐక్యమత్యంతో కలిసికట్టుగా వచ్చే ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ విజయం సాధించేందుకు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర టిడిపి మైనార్టీ నాయకులు, జిల్లా కమిటీ నాయకులు, నగర టీడీపీ మైనార్టీ కమిటీ నాయకులు పాల్గొన్నారు.

## నెల్లూరు నగరంలో టీడీపీ వినూత్న ప్రదర్శన

**- నెల్లూరు కలెక్టరెట్ వద్ద నెత్తి మీద గ్యాస్ బండ, మెడలో కూరగాయలతో ఆందోళన -**






నెల్లూరు (చైతన్యరథం) : రాష్ట్రంలో రోజురోజుకు నిత్యవసర వస్తువుల ధరలు అకాశాన్ని అంటడంతో సామాన్యుడి పరిస్థితిని తెలియజేస్తూ తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో సోమవారం వినూత్న కార్యక్రమాన్ని నిర్వహించారు. పెరుగుతున్న గ్యాస్, నిత్యవసర వస్తువుల ధరల భారాన్ని తెలియజేసే విధంగా టిడిపి 26వ డివిజన్ ఇంచార్జి దాలాజి శివాచారి నెత్తిమీద గ్యాస్ బండ పెట్టుకొని మెడలో కూరగాయల హారాలు వేసుకొని స్థానిక ఏసీ మార్కెట్ నుంచి కలెక్టరేట్ వరకు వినూత్న ప్రదర్శన నిర్వహించారు. అనంతరం కలెక్టర్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టరేట్ వద్ద ఆయన మీడియాతో మాట్లాడుతూ నిత్యవసర వస్తువులను అదుపు చేయడం రాష్ట్ర ప్రభుత్వం తీవ్ర వైఫల్యం చెందిన ధ్వజమెత్తారు. రాష్ట్ర ప్రజలు నిత్యావసరాలు కొనే పరిస్థితులు తినే పరిస్థితులు కరువయ్యాయని పేర్కొన్నారు. భారతదేశానికి రైతు ను వెన్నెముకగా జవాన్‌ను రక్షకుడిగా వర్ణించుకుంటామని అలాంటి రైతులకు న్యాయం చేయలేని దుస్థితిలో వైసిపి ప్రభుత్వం ఉందని ధ్వజమెత్తారు. రాష్ట్ర ప్రజలు పడుతున్న బాధలు చూసి కూడా వైసీపీ శాసనసభ్యులు కళ్ళు లేని కబోదిలా వ్యవహరిస్తున్నారని, ఓట్లు వేసి గెలిపించిన ప్రజలకు తీరని అన్యాయం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రజలు బాగుపడాలంటే, అవినీతి నిర్మూలన జరగాలంటే చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అవ్వాలని కోరారు. టీడీపీ అధికారంలోకి వస్తే ఏటా మూడు సిలిండర్లు ఉచితంగా అందజేస్తామని తెలిపారు.

## వందశాతం తప్పులు లేని ఓటర్ల జాబితానే లక్ష్యంగా పనిచేయండి

**- బిఎల్‌ఓలు ఇంటింటి సర్వే పటిష్టవంతంగా నిర్వహించేలా చూడండి.**

**- ఒకే ఇంట్లో పది ఓటర్ల కంటే ఎక్కువ ఉంటే పక్కాగా వెరిఫై చేయించాలి.**

**- ఫామ్ 6, 7, 8లను ఎప్పటికప్పుడు ప్రజలకు అందుబాటులో ఉంచాలి..**

**- నెల్లూరు పార్లమెంట్ ఇన్‌ఛార్జ్ అబ్దుల్ అజీజ్**



**నెల్లూరు (చైతన్యరథం):** జిల్లాలో వందశాతం తప్పులు లేని ఓటర్ల జాబితానే లక్ష్యంగా పనిచేయాలని ఉమ్మడి నెల్లూరు జిల్లాలోని నియోజకవర్గాల టీడీపీ బూత్ లెవెల్ ఏజెంట్‌లకు నెల్లూరు పార్లమెంట్ టీడీపీ అధ్యక్షులు, నెల్లూరు రూరల్ నియోజకవర్గ ఇన్చార్జి అబ్దుల్ అజీజ్ సోమవారం ఒక ప్రకటన తెలిపారు. ఈ నెల 21వ తేదీ నుంచి నెల రోజుల పాటు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా ఓటర్‌ల జాబితా సమగ్ర సవరణ కార్యక్రమం జరగనుందన్నారు. జిల్లాలో తప్పులు లేని ఓటర్ల జాబితా రూపొందడానికి బాధ్యతగా కృషి చేయాలన్నారు. జిల్లాలో రూపొందిస్తున్న ప్రత్యేక ఎలక్టరోల్ పై బిఎల్వోలు ప్రతి ఇంటికి వెళ్లి ఖచ్చితంగా పరిశీలన చేసి పటిష్టవంతంగా జాబితా రూపొందేలా బూత్ లెవెల్ ఏజెంట్‌లు కృషి చేయాలని సూచించారు. ఈ క్రమంలో ఏవైనా విజ్ఞప్తులు, తొలగింపులు ఉంటే అప్పటికప్పుడే వాటిని నమోదు చేసుకొని పరిశీలించి పరిష్కారం అందేలా చూడాలని పిలుపునిచ్చారు. ఒకే ఇంట్లో పదిమంది ఓటర్ల కంటే ఎక్కువ మంది ఉంటే వాటిని పక్కాగా పరిశీలన చేయాలని సూచించారు. ఫామ్ 6,7,8 లను ఎప్పటికప్పుడు పరిష్కరించాలన్నారు. ఫామ్ 6బిలో ఓటర్ కార్డుకు ఆధార్ లింక్ చేయాలని, జిల్లాలో కొంత శాతం మేర పూర్తి చేశారని, మిగిలినవి కూడా పూర్తి చేయాలన్నారు. ఒకే రకమైన రెండు ఫోటోలు, డూప్లికేట్ ఓటర్లను పక్కాగా తొలగించాలని, ఈ విషయంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. 18-19 వయసు ఉన్న యువత కొత్త ఓటర్లుగా నమోదు చేసుకోవడానికి తగువిధంగా అవగాహన కల్పించాలన్నారు. నియోజకవర్గాల వారీగా జిల్లాలో అర్హులైన ఓటర్లు వందశాతం నమోదు కావాలని, ఇందుకు మండలాలలో ఓటరు చైతన్య కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు.

చైతన్యరథం

స్టార్మ్ వాటర్ డ్రైనేజీ పనులను పూర్తి చేయాలని..

# మున్సిపల్ కమిషనర్‌కు ఎంపీ కేశినేని లేఖ

- విజయవాడలో చిన్నపాటి వర్షానికే నీట మునిగే పరిస్థితి
- కేంద్ర ప్రభుత్వం నిధులిచ్చిన నత్తనడకన సాగుతున్న పనులు
- కమిషనర్‌కు లేఖను అందజేసిన టీడీపీ కార్పొరేటర్లు



**విజయవాడ (చైతన్యరథం):** వర్షాకాలం ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని విజయవాడలో స్టార్మ్ వాటర్ డ్రైనేజీ పనులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని ఎంపీ కేశినేని నాని రాసిన లేఖను మున్సిపల్ కమిషనర్ స్వప్నిల్ దిన్కర్‌కు తెలుగుదేశం పార్టీ కార్పొరేటర్లు అందజేశారు. ఈ లేఖలో ఎంపీ కేశినేని నాని విజయవాడ స్టార్మ్ వాటర్ డ్రైనేజీ పనులను ప్రస్తావిస్తూ.... విజయవాడలో చిన్నపాటి వర్షానికే నీట మునిగే పరిస్థితి నుండి బయట పడేలా 2016లో కేంద్ర ప్రభుత్వాన్ని ఒప్పించి స్టార్మ్ వాటర్ డ్రైనేజీ కోసం రూ.460 కోట్ల రూపాయలను మంజూరు చేయించాము. ఆ నిధులతో 2019 వరకు 55% పనులు పూర్తి చేశారు. మిగిలిన 45% పనులు నత్తనడకన జరుగుతున్నాయి. ఈ విషయమై నగరంలో జరుగుతున్న స్టార్మ్ వాటర్ డ్రైనేజీ పనులను త్వరితగతిన పూర్తి చేసి, నగర ప్రజలు ఇబ్బందికి గురి కాకుండా చూడాలని విజయవాడ మున్సిపల్ కమిషనర్ స్వప్నిల్ దిన్కర్‌కు రాసిన లేఖలో కేశినేని నాని పేర్కొన్నారు. మురుగునీటి పారుదల పనులపై సమగ్ర వివరణతో జాప్యానికి దారితీసిన అడ్డంకులను తెలియచేస్తే కేంద్రప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్తానన్నారు. కేంద్ర ప్రభుత్వం కేటాయించిన నిధులను సమర్థ వంతంగా వినియోగించా లని, నిర్ణిత ప్రమాణాలకు,అర్థిక నిబంధన లకు కట్టుబడి ఉండాలని కోరారు. నగర సమగ్రాభివృద్ధికి, ప్రజల శ్రేయస్సుకు కావాల్సిన ఏ అవసరానికైనా తన తక్షణ సహకారం ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టీడీపీ ఫ్లోర్ లీడర్ నెలిబండ్ల బాలస్వామి, డిప్యూటీ ఫ్లోర్ లీడర్ ఉమ్మడి చంటి, కార్పొరేటర్లు దేవినేని అపర్ణ, పొట్లూరి సాయిబాబు, ముమ్మనేని ప్రసాద్,చెన్నుపాటి క్రాంతి, వీరమాచినేని లలిత పాల్గొన్నారు.

## ప్రజల్ని రక్షించవలసిన పోలీసులకే రక్షణ లేకపోతే ఎలా?

- పోలీసులపై వైసీపీ నాయకుల దాడిని ఖండించిన సయ్యద్ రఫీ



**అమరావతి (చైతన్యరథం) :** రాష్ట్రంలో వైసీపీ పాలన ప్రారంభమైన నాటి నుంచి వైసీపీ నేతలు రౌడీలు, హంతకులుగా మారి టీడీపీ కార్యకర్తలపై దాడులు హత్యలకు పాల్పడటం దుర్మార్గమని టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి సయ్యద్ రఫీ ఆగ్రహం వ్యక్తం చేశారు. వైసీపీ నేతలు బరి తెగించి ప్రవర్తిస్తున్నా పట్టించుకోవాల్సిన పోలీసులు అధికార పార్టీ నేతలకు ఊడిగం చేయడం బాధాకరమన్నారు. ఈ మేరకు సోమవారం విడుదల చేసిన పత్రికా ప్రకటనలో రఫీ ప్రభుత్వంపై మండిపడ్డారు. దాడులు హత్యలకు పాల్పడుతున్న వైసీపీ నేతలను మరికొంతమంది పోలీసులు వారి భుజాలకు ఎత్తుకోవడం చూస్తుంటే రాష్ట్రంలో ఎటువంటి బానిస బతుకులు బతుకుతున్నారో అర్థం చేసుకోవచ్చు. గతంలో విశాఖపట్నంలో నడిరోడ్డుపై వైసీపీ నాయకుడు ఒకడు పోలీసు సబ్ ఇనస్పెక్టర్ పై దాడికి దిగాడు కాని అతనిపై ఎటవంటి చర్యలు తీసుకోలేదు. అనేక చోట్ల వైసీపీ కార్యకర్తలు పోలీసులపై దౌర్జన్యాలు చేశారు. జగన్‌రెడ్డి ఆ సంఘటనలను ఖండించిన పాపానికి పోలేదన్నారు. ఇక ఇప్పుడు పరిస్తితి మరింతర శ్రుతి మించి వైసీపీ రౌడీలు ఏకంగా పోలీసులపై దాడికి దిగుతున్నారు. అదీ పోలీసు స్టేషన్లలోనే ఒక దళిత పోలీసు సబ్ ఇన్సెపెక్టర్ పైనే దాడి జరగడం అత్యంత దుర్మార్గం. ప్రజల్ని రక్షించ వలసిన పోలీసులకే రక్షణ లేకపోతే ఎలా అని రఫీ ప్రశ్నించారు. పోలీసులు వైసిపి కి కొమ్ము కాస్తూ ప్రజలకు రాజ్యాంగం ఇచ్చిన హక్కులను తుంగలో తొక్కడం వల్లే ఈ దుస్థితి దాపరించింది. వైఎస్ జగన్ రెడ్డి దీనికి ఏం సమాధానం చెపుతారు? ఎం చర్యలు తీసుకుంటారు? అని సయ్యిద్ రఫీ డిమాండ్ చేశారు.

## సంక్షేమానికి నాంది పలికిన నాయకుడు ఎన్టీఆర్

- అన్నా క్యాంటీన్‌లో పేదలకు అన్నదానం చేసిన జ్యోతుల నెహ్రూ



**జగ్గంపేట(చైతన్యరథం):** పేదవాడి సంక్షేమానికి పప్రదంగా నాంది పలికిన నాయకుడు ఎన్టీఆర్ అని రాష్ట్ర టీడీపీ ఉపాధ్యక్షుడు జ్యోతుల నెహ్రూ అన్నారు. ప్రతి సోమవారం జగ్గంపేట సెంట ర్లో ఎన్టీఆర్ స్మారక మందిరం కాంస్య విగ్రహం వద్ద పేదలకు అన్నా క్యాంటీ న్ ద్వారా అన్నదానం చేయడం విధితమే. నాయకంపల్లి గ్రామానికి చెందిన సొసైటీ మాజీ చైర్మన్, సీనియర్ టిడిపి నాయకులు క్లస్టర్ ఇంచార్జ్ పాలకుర్తి అదినారాయణ ఆర్థిక సహాయంతో జ్యోతుల నెహ్రూ పేదలకు అన్నదానం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఎస్వీఎస్ అప్పల రాజు, మారిశెట్టి భద్రం, పోతుల మోహనరావు,గ్రామ టిడిపి అధ్యక్షులు ప్రధాన కార్యదర్శి, నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## టీడీపీతోనే పేద ప్రజల భవిష్యత్తు

- ఎస్వీఎస్ అప్పలరాజు, మారిశెట్టి భద్రం



**జగ్గంపేట(చైతన్యరథం):** రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యదర్శి ఎస్వీఎస్ అప్పలరాజు, జగ్గంపేట మం దల టిడిపి అధ్యక్షులు మారిశెట్టి భద్రం ముఖ్య అతిథిగా హాజరై ఇంటింటికి తిరిగి మేనిఫెస్టో కరపత్రాలు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. టీడీపీ రాష్ట్ర ప్రజల భవిష్యత్తుకు బంగారు బాట వేస్తూ మహానాడు వేదిక సూపర్ సిక్స్ పథకాలను ప్రకటించడం జరిగిందని అందులో ముఖ్యంగా మహిళలకు రైతులకు బీసీలకు, అణగారిన వర్గాలకు పెద్దపీట వేస్తూ పథకాల రూపొందిం చడంపై ప్రజల్లో టిడిపిపై అభిమానం పెరిగి టీడీపీ వైపు మొగ్గు చూపుతున్నారని చంద్రబాబును ముఖ్యమంత్రిగా జ్యోతు ల నెహ్రూన్‌ను ఎమ్మెల్యేగా గెలిపించు కోవడానికి సిద్ధంగా ఉన్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ టిడిపి అధ్యక్షులు మునిరెడ్డి నాగేశ్వరరావు, మాజీ సర్పంచ్ సుంకర సీతారా మయ్య, వార్డు సభ్యులు టీడీపీ నాయకులు, కార్యకర్తలు , అభిమానులు పాల్గొన్నారు.



జగ్గయ్యపేట పట్టణంలో శ్రీరాం తాతయ్య అధ్వర్యంలో నిర్విరామంగా 378 రోజులుగా కొనసాగుతున్న అన్నా క్యాంటీన్‌లో అన్నదాన మహాయజ్ఞం. పేదలు ఆకలితో తిరిగి వెళ్ళకూడదని ఆకలిగొన్న ఎంతోమంది నిరు పేదలకు, అన్న క్యాంటీన్లో 705 మంది కడుపు నిండా భోజనం చేశారు.

# దుర్మార్గపు ఆలోచనలతో ఎన్నికల్లో గెలవాలని చూస్తున్న జగన్

- నిన్న నరసరావుపేటలో జరిగిన దాడి ఘటనపై పల్నాడు ఎస్పీకి ప్రత్తిపాటి ఫిర్యాదు
- ఎమ్మెల్యేనే దగ్గరుండి దాడులు చేయించడం ఎక్కడైనా జరిగిందా?
- మాజీ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు



**పల్నాడు (చైతన్యరథం):** తెలుగుదేశం పార్టీ నాయకులను, కార్యకర్తలను భయభ్రాంతులకు గురిచేసి వచ్చే ఎన్నికల్లో ఎలగైనా గెలవాలని సీఎం జగన్ కుట్రపన్నుతున్నారని మాజీమంత్రి, తెదేపా రాష్ట్ర ఉపాధ్యక్షులు ప్రత్తిపాటి పుల్లారావు విమర్శించారు. సీఎం జగన్ రాష్ట్రంలో ఒకవైపు అరాచకం, అల్లకల్లోలం చేసి భయభ్రాంతులకు గురిచేయడం.. మరోవైపు డేటా చౌర్యానికి పాల్పడి తెదేపా సానుభూతిపరుల ఓట్లను ఏ విధంగా గల్లంతు చేయాలనే దుర్మార్గపు ఆలోచన చేస్తున్నారని మండిపడ్డారు. ఆదివారం నరసరావుపేటలో తెదేపా నేతలపై జరిగిన దాడి ఘటనను పల్నాడు జిల్లా రవిశంకం రెడ్డికి దృష్టికి ప్రత్తిపాటి తీసుకెళ్లారు. నరసరావుపేట ఇన్‌ఛార్జి చదలవాడ అరవిందబాబుతో కలిసి ప్రత్తిపాటి పుల్లారావు ఎస్పీ రవిశంకర్‌రెడ్డిని కలిసి ఫిర్యాదు చేశారు. దాడులకు తెగబడిన వైకాపా వర్గీయులపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రత్తిపాటి, అరవిందబాబు ఎస్పీని కోరారు. ఎస్పీ కార్యాలయం వద్ద ప్రత్తిపాటి పుల్లారావు మీడియాతో మాట్లాడుతూ దాడులు జరుగుతున్నప్పుడు అధికార పార్టీ ఎమ్మెల్యే ఘటనాస్థలికి వెళ్లడమనేది చాలా అరుదుగా జరుగుతుందని.. అధికార పార్టీ ఎమ్మెల్యే వెళ్లితే ఏ విధంగా ఉద్రిక్త పరిస్థితులు ఏర్పడతాయో.. ఏ విధంగా అధికార పార్టీ నాయకులు, కార్యకర్తలు రెచ్చిపోతారో నరసరావుపేట ఘటనే ఉదాహరణని ప్రత్తిపాటి వ్యాఖ్యానించారు. దాడులను నియంత్రించాల్సిన బాధ్యత పోలీసులపైనే ఉంటుందని.. కూతవేటు దూరంలో ఎస్పీ కార్యాలయం ఉందని... దాడులు జరగడానికి అవకాశం లేదని.. అలాంటిది ఎమ్మెల్యేనే ప్రత్యక్షంగా వెళ్లి రెచ్చగొట్టారని ప్రత్తిపాటి తెలిపారు. తెదేపా ఇన్‌ఛార్జి అరవిందబాబు కారును ధ్వంసం చేసి ఆయనపై దాడి చేయబోయారని.. నలుగురికి దెబ్బలు తగిలాయని ప్రత్తిపాటి పేర్కొన్నారు. తెదేపా నేత చల్లా సుబ్బారావు ఆక్రమించారనే విషయం తీసుకొస్తున్నారని.. అమరావతి హెూమ్స్‌లో 40 మంది శ్రీనివాసరావు అనే వ్యక్తికి రూ.కోటి దాకా చెల్లించారని.. అధికార పార్టీ బలం, సహకారంతోనే ఐపీ పెట్టి శ్రీనివాసరావు పరారైనట్లు స్థానికులు చెబుతున్నారని ప్రత్తిపాటి పేర్కొన్నారు. డబ్బులు ఎలా రాబట్టుకోవాలనే విషయమై 40 మంది శ్రీనివాసరావు ఇంటి వద్దకు వెళ్లడం జరిగిందని.. చల్లా సుబ్బారావు ఆక్రమించినట్లు పక్కదారి పట్టించడం జరిగిందని అన్నారు. అమరావతి హెూమ్స్ గేటెడ్ కమ్యూనిటీలో 40 మంది నుంచి డబ్బులు వసూలు చేసి ఐపీ పెట్టిన శ్రీనివాసరావును తప్పించే దురాలోచనతో కనిపిస్తోందని ప్రత్తిపాటి తెలిపారు. ప్రైవేటు ఆస్తి వ్యవహారంలా తీసుకొచ్చారని... అలాంటి చోటకు ఎమ్మెల్యే వెళ్లడమే నిన్న జరిగిన ఘటనకు ప్రధాన కారణమని ప్రత్తిపాటి వ్యాఖ్యానించారు. బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఎస్పీని కోరినట్లు ప్రత్తిపాటి తెలిపారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు జరగకుండా పోలీస్‌శాఖకు కార్యాచరణ కూడా ఉండాల్సిన అవసరం ఉందన్నారు. నాదెండ్ల మండలం కనపర్రులో కూడా మంత్రి రజిని ఒత్తిడి మేరకు వైకాపా నాయకుడు గుంజి శ్రీనివాసరావు దివ్యాంగుడు కోటేశ్వరరావు ఇంటిని బలవంతంగా స్వాధీనం చేసుకుని తాళాలు వేసుకున్నారన్నారు. నిష్పక్షపాతంగా విచారణ జరిపి భవిష్యత్తులో రాళ్లదాడులు, అరాచకాలు జరగకుండా చూడాలని ఎస్పీ కోరామని ప్రత్తిపాటి పేర్కొన్నారు. ఒకవైపు అరాచకం, మరోవైపు తెదేపా సానుభూతిపరుల ఓట్లను తొలగించి గెలవాలనే కుయుక్తులు పన్నుతున్నారని ప్రత్తిపాటి విమర్శించారు. నరసరావుపేట టీడీపీ ఇంచార్జ్ డాక్టర్ చందలవాడ అరవింద్ బాబు నాదెండ్ల మండలం అధ్యక్షులు బండారుపల్లి సత్యనారాయణ పలువురు నాయకులు పాల్గొన్నారు.

# మార్కాపురంలో జరుగబోయే లోకేష్ పాదయాత్రను విజయవంతం చేయండి

**- పార్టీ శ్రేణులకు మాజీ ఎమ్మెల్యే కందుల నారాయణ రెడ్డి పిలుపు**



**మార్కాపురం (చైతన్యరథం):** ఈ నెల 21 22 23వ తేదీలలో టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్‌బాబు యువగళం పాద యాత్రలో భాగంగా మార్కాపురం నియోజకవర్గంలోని పెదారికట్ల గ్రామం నుండి చినారికట్ల గ్రామం మీదుగా కంబాలపాడు, పోతవరం గ్రామాల మీదుగా పొదిలిలో బహిరంగ సభ నిర్వహించి అనంతరం కాటూరువారి పాలెం, తలమల్ల, ఉప్పలపాడు గ్రామాల మీదుగా మర్రిచెట్లపాలెం బ్రిడ్జి వరకు పాదయాత్ర ఉంటుంది. ఈ సందర్భంగా పాదయాత్ర సన్నాహాల్లో భాగంగా మార్కాపురం మాజీ శాసనసభ్యులు నారాయణరెడ్డి కొనకనమిట్ల మరియు గొట్లగట్టు గ్రామాలలో సభలు నిర్వహించారు. తొలి రోజు పెదారికట్ల నుంచి జరిగే పాదయాత్రలో మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని, పొదిలిలో 2రోజు జరిగే బహిరంగ సభకు నియోజకవర్గం లోని కార్యకర్తలు వేల సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కొనకనమిట్ల మండల ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా పెదారికట్ల నుండి మరిచెట్లపాలెం వరకు తెలుగుదేశం నాయకులతో పర్యటించి రూట్ మ్యాప్ ఖరారు చేశారు.

# పేదల ఇళ్ళు కూల్చడాన్ని అడ్డుకున్న నసీర్

**- జిల్లా కలెక్టర్,మున్సిపల్ కమిషనర్‌కు వినతిపత్రం సమర్పించిన నసీర్**



**గుంటూరు (చైతన్యరథం):** గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు 10వడివిజన్ స్టేడియం వెనకల వాటర్‌ట్యాంక్ పక్కన గల పేద ప్రజలు నివసిస్తున్న ఇళ్లను తొలిగింపును గుంటూరు తూర్పు నియోజకవర్గం ఇంచార్జ్ టీడీపీ జాతీయ అధికార ప్రతినిధి మహమ్మద్ నసీర్ అడ్డుకున్నారు. ఆయన మాట్లాడుతూ..పేదల ఇళ్లకు భరోసా లేదు. గుంటూరు తూర్పు పొన్నూరు రోడ్డులోని 40సంవత్సరాల నుండి నివసిస్తున్న పేదల ఇళ్లను డ్రైనేజీ పైపు మరమ్మతుల కోసం హుటాహుటిన ఎటువంటి సూచన చెయ్యకుండా మొదట 2ఇళ్లలను తీసేయ్యటం, తరువాత 4 ఇళ్లలను తీసేయ్యటం మిగతా 200 ఇళ్లలను కూడా తీసేయ్యాలనడం దారుణమని, ముందుగా కూల్చిన పేదలకు ఇళ్ళు ఇచ్చి ఆదుకోవాలని, లేకపోతే మిగతా వాళ్ళు ఉన్న పళంగా ఇళ్ళు ఖాళీ చేయించే ప్రయత్నం చెయ్యటం దారుణమని, ఇది కేవలం పేదలకు నిరాశ్రయులను చెయ్యటం అని నసీర్ తెలిపారు. పేదలకు ఇళ్లను కూల్చాడాన్ని నిరసిస్తూ తగిన న్యాయం చేసే వరకు ఏ ఇంటిని కూల్చవద్దని బాధితులతో కలిసి వెళ్లి గుంటూరు జిల్లా కలెక్టర్‌ని మున్సిపల్ కమిషనర్‌ని నసీర్ కలిసి వినతి పత్రం సమర్పించారు.

చైతన్యరథం

# హంతకులకు కొమ్ముకాస్తున్న జగన్‌రెడ్డి

▲ రేపల్లెలో హత్యకు గురైన కుటుంబానికి న్యాయమెప్పుడని ప్రశ్నించిన టీడీపీ నేతలు



**విజయవాడ (చైతన్యరథం):** హంతకులకు జగన్‌రెడ్డి కొమ్ముకాస్తున్నారని, హత్య చేసిన రౌడీలకు వత్తాసు పలుకుతూ.. బాధితులకు అన్యాయం చేస్తున్నాడు అని టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి లుక్కా సాయిరాం ప్రసాద్ గౌడ్ వ్యాఖ్యానించారు. వైసీపీ నాయకుల గుండాయిజానికి బలైన బీసీ విద్యార్థి అమర్నాథ్‌గౌడ్ చిత్రపటానికి సోమవారం నేతలు పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా లుక్కా సాయిరాం ప్రసాద్ మాట్లాడు తూ... బాపట్ల జిల్లా రేపల్లెలో హత్యకు గురైన గౌడ సామాజిక వర్గానికి చెందిన అమర్నాథ్ కుటుంబానికి ఎప్పుడు న్యాయం చేస్తారో జగన్ రెడ్డి సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. తాలిబాన్స్ సైతం ఆశ్చర్యపోయేలా రాష్ట్రంలో వైసీపీ నేతలు అరాచకాలకు పాల్పడుతున్నారు అన్నారు. అమర్నాథ్ సజీవ దహనం రాష్ట్రంలో శాంతి భద్రతల దుస్థితికి నిదర్శనమని, గంజాయి మత్తులో నలుగురు యువకులు తన సోదరిని వేధిస్తుంటే, ప్రశ్నించినందుకు పెట్రోల్ పోసి తగులబెట్టేంత ఉన్మాదానికి ముఖ్యమంత్రి జగన్ రెడ్డే బాధ్యత వహించాలి అన్నారు. తన కమిషన్ల కోసం, ఖజానా నింపుకోవడం కోసం అడ్డగోలుగా గంజాయి అక్రమ వ్యాపారాలకు తెరలేపి యువతను హంతకులుగా జగన్ రెడ్డి తయారు చేస్తున్నారు అన్నారు. అరాచకాన్ని ప్రశ్నిస్తే.. పెట్రోల్‌తో తగులబెట్టే పాశవిక పరిస్థితులకు జగన్ రెడ్డి పాలనే కారణం అన్నారు. బడుగు బలహీన వర్గాల ధన, మాన ప్రాణాలకు జగన్ రెడ్డి ఏ విధమైన భరోసా ఇస్తున్నట్లు అని ప్రశ్నించారు. రేపల్లెలో జరిగిన ఘటన ముమ్మాటికీ.. జగన్ రెడ్డి చేతకాని పాలనే కారణం. చంద్రబాబు బాధ్యతగల ప్రతిపక్ష నేతగా బాధిత కుటుంబానికి రూ.10 లక్షలు ఆర్థిక సాయం అందించి, మృతుడి సోదరిని దత్తత తీసుకుని, ఆమెను ఎన్టీఆర్ ట్రస్ట్ స్కూల్లో చేర్చారు. కానీ, మరింత బాధ్యతగా వ్యవహరించాల్సిన జగన్ రెడ్డి బ్యాచ్, ఆయన మంత్రి జోగి రమేష్, ఎంపీ మోపిదేవి బాధితుడి ఇంటికొచ్చి రాజకీయాలు మాట్లాడటమే కాకుండా కుల సంఘాలను హెచ్చరించి తమ వక్రబుద్ధి బయటపెట్టుకున్నారని అన్నారు. నెలరోజులవుతున్నా ఇంత వరకు నిందితులకు ఎందుకు శిక్ష పడలేదో సమాధానం చెప్పాలన్నారు.

జగన్ రెడ్డికి ఏమాత్రం చిత్తుసుద్ధి ఉన్నా.. తక్షణమే ఫాస్ట్ ట్రాక్ కోర్టు ఏర్పాటు చేసి నిందితులను కఠినంగా శిక్షించాలి. వారం రోజులు గడువు ఇస్తున్నాం. నిందితులకు శిక్ష పడకుంటే రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలకు దిగుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం అధ్యక్షులు పలగాని శివ, ప్రధాన కార్యదర్శి బెజవాడ తిరుపతి గౌడ్, బి సి కన్వీనర్ సింగం వెంకన్న, బీసీ ప్రధాన కార్యదర్శి పిరియా సోమేశ్వరరావు, వైకుంఠం గౌడ్, మరక శీను యాదవ్, వేణుగోపాల్ గౌడ్, గోవింద్ గౌడ్, రంగనాథ్, వీరంకి శ్రీను, షేక్ బాజీ, గురుమూర్తి తదితరులు పాల్గొన్నారు.

# మండలాలలో పలుచోట్ల 'ఇంటిగ్రేటెడ్ శిక్షణా కార్యక్రమాలు'



**నూజివీడు (చైతన్యరథం):** తెలుగుదేశం పార్టీ క్లస్టర్, యూనిట్, బూత్ ఇన్చార్జిలకు, గ్రామ పార్టీ అధ్యక్షులు, ఇతర ముఖ్య నాయకులకు 'ఇంటిగ్రేటెడ్ శిక్షణ కార్యక్రమం' జరిగింది. నూజివీడు నియోజకవర్గ టీడీపీ కార్యాలయంలో చాట్రాయి, ముసునూరు మండలాల ఇంటిగ్రేటెడ్ శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నూజివీడు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ మాజీ శాసన సభ్యులు ముద్దరబోయిన వెంకటేశ్వరరావు హాజరయ్యారు. ఈ శిక్షణా కార్యక్రమంలో వోటర్ వెరిఫికేషన్, మన టి.డి.పి యాప్ ఉపయోగాలు మరియు ఆర్.టి.ఎస్ సంబంధించి శిక్షణ ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ముద్దరబోయిన వెంకటేశ్వరరావు మాట్లాడుతూ..పార్టీ గెలుపు అంతా పోల్ మేనేజ్మెంట్ మీద ఆధార పడి ఉందని, దొంగ ఓటర్ల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచిం చారు. ఈ నెల 21వ తేదీ నుంచి ఆగష్టు 21 వ తేదీ వరకు భారత ఎన్నిక కమిషన్ ఆదేశానుసారం జరిగే ఓటర్ల వెరిఫికేషన్ కార్యక్రమంలో బూత్ లెవల్ అఫీసర్ లతో గ్రామంలోని బూత్ లెవల్ ఏజెంట్ కలిసి పాల్గొని ఓటర్ల పోలింగ్ స్టేషన్ల క్రమబద్ధీకరణ / ఓటర్ లిస్టులో తప్పులు తొలగించడం/ ఏపిక్ కార్డులలో ఫోటో సరిగా లేని సందర్భంలో కొత్త ఫోటోలను జత చేయడం /ఓటర్ లిస్టులోని సెక్షన్, విభాగంలను నిబంధనల ప్రకారం సరిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో చాట్రాయి మండ ల క్లస్టర్ ఇంచార్జ్, ఏలూరు పార్లమెంట్ తెలుగు రైతు ప్రధాన కార్యదర్శి మోరం పూడి శ్రీనివాసరావు, ముసునూరు మండల ప్రధాన కార్యదర్శి కందుల పిచ్చయ్య, ముసునూరు మండల క్లస్టర్ ఇంచార్జ్ తల్లిబోయిన సత్యనా రాయణ, రాష్ట్ర తెలుగు యువత కార్యనిర్వహణ కార్యదర్శి గద్దె రఘుబాబు , యూనిట్ ఇంచార్జ్ మాదాసు చంద్ర కళ, రాజారావు, గ్రామ పార్టీ అధ్యక్షులు, యూనిట్, బూత్ ఇన్చార్జులు టీడీపీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.




**పెనుకొండ (చైతన్యరథం):** పెనుకొండ నియోజకవర్గం టీడీపీ కార్యాలయంలో ఇంటిగ్రేటెడ్ శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సత్యసాయి జిల్లా టీడీపీ అధ్యక్షులు నియోజకవర్గం ఇంచార్జ్ బికె.పార్థసారథి హాజరయ్యారు. అనంతరం పార్థసారథి మాట్లాడుతూ.. జగన్ రెడ్డి పాలన లో అన్ని వర్గాలు పూర్తిగా దెబ్బ తిన్నాయని, బూత్, యూనిట్, క్లస్టర్ ఇంచార్జిలు, గ్రామ పార్టీ అధ్యక్షులు అందరూ కష్టపడి పని చేయాలని జగన్ వైఫల్యాలను గ్రామ స్థాయిలో ప్రజలకు వివరించాలని గ్రామ స్థాయిలో అత్యంత కీలకమైన ఓటర్ వెరిఫికేషన్ ఎప్పటి కప్పుడు పరిశీలన చేసుకోవాలని జగన్ దొంగ ఓట్లు చేర్చి గెలవాలని చూస్తున్నారని, అందుకే అందరూ ఫీల్డ్ వర్క్‌తో పాటు టెక్నాలజీని సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు.



**భీమడోలు, ఉంగుటూరు (చైతన్యరథం):** భీమడోలు- ఉంగుటూరు మండలాల క్లస్టర్ ఇన్చార్జిలు, యూనిట్ ఇంచా ర్జులు, బూత్ ఇన్చార్జిలకు ,ఇతర ముఖ్య నాయకులకు ఇంటిగ్రేటెడ్ శిక్షణ కార్యక్రమం ఏలురు జిల్లా టీడీపీ అధ్యక్షులు గన్ని వీరాంజనేయులు సమక్షంలో భీమడోలు కాంపు కార్యాలయంలో జరిగింది. ఈ శిక్షణా కార్యక్రమంలో ఓటర్ వెరిఫికేషన్, టీడీపీ యాప్ ఉపయోగాలు , ఆర్ టి ఎస్ సంబంధించి శిక్షణ ఇవ్వడం జరిగింది. గన్ని మాట్లాడుతూ.. పార్టీ గెలుపు అంతా పోల్ మేనేజ్మెంట్ మీద ఆధారపడి ఉంది. దొంగ ఓటర్లపట్ల అప్రమత్తంగా ఉండండి. క్లస్టర్ ఇంచార్జులు, యూనిట్ ఇంచార్జులు, బూత్ ఇన్చార్జులు, ఇతర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.



**పోలవరం(చైతన్యరథం):** కొయ్యలగూడెం మండల కేంద్రంలో మండల పార్టీ అధ్యక్షులు పారేపల్లి నరేష్ అధ్యక్షతన జరిగిన ఇంటిగ్రేటెడ్ శిక్షణా కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా నియోజకవర్గం కన్వీనర్ బొరగం శ్రీనివాసులు, ఏలూరు పార్లమెంట్ తెలుగురైతు ఉపాధ్యక్షులు ఉండవల్లి సోమ సుందరం, పిన్నమనేని మధుసూదన్ హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో బూత్, యూనిట్, క్లస్టర్ ఇంచార్జిలకు, గ్రామ పార్టీ అధ్యక్షులకు ఆర్టిఎస్, మన టీడిపి యాప్, ఓటర్ వెరిఫికేషన్ కి సంబందించిన అంశాలపై శిక్షణ ఇవ్వటం జరిగింది. ఈ కార్యక్రమంలో క్లస్టర్లు, ఇంచార్జిలు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రాంతీయం

చైతన్యరథం

# జగన్ ప్రభుత్వం చేతగానితనం వల్లే అమర్నాథ్ గౌడ్ మృతి

**నింధితుల్ని శిక్షించాలని గుంటూరులో టీడీపీ బీసీ విభాగం నేతల నిరసన**



**గుంటూరు (చైతన్యరథం):** రాష్ట్రంలో వైసీపీ పాలన తాలిబన్ల కంటే ఘోరంగా మారిందని, నాలుగేళ్ల వైసీపీ పాలనలో నిత్యం దాడులు, అరాచకాలతో సాగిందని గుంటూరు జిల్లా బిసి విభాగం అధ్యక్షులు వేములకొండ శ్రీనివాస్ ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమవారం టీడీపీ రాష్ట్ర బిసి విభాగం అధ్యక్షులు కొల్లు రవీంద్ర పిలుపు మేరకు... జిల్లా బిసి విభాగం అధ్యక్షులు వేములకొండ శ్రీనివాస్ ఆధ్వర్యంలో గుంటూరులో నిరసన ప్రదర్శన చేపట్టారు. హత్య రాజకీయాలు పెంచి పోషిస్తున్న జగన్ రెడ్డి... బాధితులకు అన్యాయం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. బాపట్ల జిల్లా చెరుకుపల్లి మండలం ఉప్పాలవారిపాలెం గ్రామానికి చెందిన అమర్నాథ్‌గౌడ్‌ను అత్యంత పాశవికంగా హత్య చేసిన నిందితులను ఫాస్ట్ ట్రాక్ కోర్ట్ ఏర్పాటు చేసి వెంటనే శిక్షించాలని డిమాండ్ చేశారు. అమర్నాథ్ సజీవ దహనం రాష్ట్రంలో శాంతి భద్రతలకు దుస్థితికి నిదర్శనమన్నారు. గంజాయి మత్తులో నలుగురు యువకులు తన సోదరిని వేధిస్తుంటే, ప్రశ్నించినందుకు పెట్రోల్ పోసి తగులబెట్టారంటే పరిస్థితులు ఏవిధంగా ఉన్నాయో అర్థం చేసుకోవచ్చునన్నారు. తన కమిషన్ల కోసం, ఖజానా నింపుకోవడం కోసం అడ్డగోలుగా గంజాయి అక్రమ వ్యాపారాలకు తెరలేపి యువతను హంతకులుగా తయారు చేస్తున్నారని, రేపల్లెలో జరిగిన ఘటన ముమ్మాటికీ జగన్ రెడ్డి చేతకాని పాలనే కారణమని ధ్వజమెత్తారు. బాధిత కుటుంబానికి న్యాయం చేయాల్సిన అధికార పార్టీ నేతలు రాజకీయాలు చేయడం దుర్మార్గమన్నారు. జగన్ రెడ్డికి ఏమాత్రం చిత్తసుద్ధి ఉన్నా.. తక్షణమే ఫాస్ట్ ట్రాక్ కోర్టు ఏర్పాటు చేసి నిందితులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. జగన్‌రెడ్డి అధికారంలోకి వచ్చాక గత నాలుగేళ్లలో సుమారు 26 మంది బీసీల్ని వైసీపీ రౌడీలు అత్యంత కిరాతకంగా, పాశవికంగా హత్య చేశారని, వందలాది మందిపై తప్పుడు కేసులు పెట్టారు. వేలాది మందిపై దాడులకు పాల్పడ్డారని టీడీపీ గుంటూరు పశ్చిమ బిసి నాయకులు నిమ్మల శేషయ్య ఆగ్రహం వ్యక్తం చేశారు. బిసి బాలుడు అమర్నాథ్ ని హత్య చేసిన నిందితులను వెంటనే కఠినంగా శిక్షించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా బీసీ విభాగం నాయకులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## జగన్‌రెడ్డి కేటు.. డూప్లికేట్ మేనమామ అని తేలిపోయింది

- అమర్‌నాథ్‌గౌడ్ కుటుంబానికి వెంటనే న్యాయం చేయాలి
- ఫాస్ట్ ట్రాక్ కోర్టు ఏర్పాటు చేసి నిందితులను కఠినంగా శిక్షించాలి
- మంగళగిరి నియోజకవర్గ టీడీపీ బీసీ సెల్ అధ్యక్షులు కారంపూడి అంకమ్మరావు

**మంగళగిరి (చైతన్యరథం):** బాపట్ల జిల్లా ఉప్పాలవారి పాలెంలో బీసీ బిడ్డ అమర్నాథ్ గౌడ్‌ను హత్య చేసిన హంతకులను శిక్షించాలని మంగళగిరి నియోజకవర్గ టీడీపీ బీసీ సెల్ విభాగం నాయకులు డిమాండ్ చేశారు. సోమవారం మంగళగిరి పట్టణం అంబేద్కర్ సెంటర్‌లో టీడీపీ బీసీ నేతలు, బీసీ సాధికార సమితి సభ్యులు ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమం చేపట్టారు. ముందుగా మంగళగిరి టీడీపీ పార్టీ కార్యాలయంలో అమర్నాథ్‌కు నివాళులు అర్పించారు. అనంతరం టీడీపీ కార్యాలయం నుంచి అంబేద్కర్ సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించి అంబేద్కర్ కూడలిలో నినాదాలతో హోరెత్తించారు. ఈ సందర్భంగా నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షులు కారంపూడి అంకమ్మరావు మాట్లాడుతూ.. సోదరిని వేధింపులకు గురి చేస్తున్న వ్యక్తిని అడ్డుకున్నందుకు పెట్రోల్ పోసి కాల్చివేయడం అమానుషం, అత్యంత దారుణమన్నారు. అమర్నాథ్‌ను అధికార వైసీపీకి చెందిన రౌడీ మూకలు పెట్రోల్ పోసి అత్యంత పాశవికంగా చంపేసిన ఘటన జరిగి నెల రోజులైనా ఇంతవరకు నిందితులకు శిక్ష పడలేదని, బాధిత కుటుంబానికి న్యాయం చేస్తామని చెప్పిన జగన్ ప్రభుత్వం తప్పించుకుంటోందని విమర్శించారు. రాష్ట్రంలో బీసీలపై జరుగుతున్న హత్యా రాజకీయాలు జగన్మోహన్ రెడ్డి కంటికి కనిపించడం లేదని వాపోయారు. గత నాలుగు సంవత్సరాలుగా బీసీలపై దాడులు హత్యలు జరుగుతున్న వైసీపీలో ఉన్న బీసీ నేతలు కళ్లప్పగించి చూడటం తప్ప మాట్లాడే పరిస్థితి లేదన్నారు. వైసీపీ అధికారంలోకి వచ్చిన నాటి నుండి బడుగు బలహీన వర్గాలపై దాడులు, హత్యలు నిత్యకృత్యమయ్యాయని ఆరోపించారు. ప్రజల ధన, మాన ప్రాణాలకు జగన్ రెడ్డి ఏ విధమైన భరోసా ఇస్తున్నారని ప్రశ్నించారు.

హత్యకు గురైన గౌడ సామాజిక వర్గానికి చెందిన అమర్నాథ్ కుటుంబానికి ఎప్పుడు న్యాయం చేస్తారో జగన్ రెడ్డి సమాధానం చెపాలని డిమాండ్ చేశారు. చంద్రబాబు బాధ్యతగల ప్రతిపక్ష నేతగా బాధిత కుటుంబానికి రూ. 10 లక్షల సాయం అందించి, మృతుడి సోదరిని దత్తత తీసుకుని, ఆమెను ఎన్టీఆర్ ట్రస్ట్ స్కూల్లో చేర్చినట్లు చెప్పారు. బాధిత కుటుంబానికి భరోసా ఇవ్వాల్సింది పోయి నిందితులకు వంత పాడుతూ బిడ్డను కోల్పోయి పుట్టెడు శోకంలో ఉన్న కుటుంబాన్ని మరింతక్షోభకు గురి చేస్తున్నారని అన్నారు. ఇంత వరకు నిందితులకు ఎందుకు శిక్ష పడలేదో సమాధానం చెప్పాలన్నారు. జగన్ రెడ్డికి ఏ మాత్రం చిత్తశుద్ధి ఉన్నా తక్షణమే ఫాస్ట్ ట్రాక్ కోర్టు ఏర్పాటు చేసి నిందితులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. వారం రోజుల గడువు ఇస్తున్నాం. నిందితులకు శిక్ష పడకుంటే రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలకు దిగుతామని హెచ్చరిం చారు. ఈ నిరసన కార్యక్రమంలో నియోజకవర్గ టీడీపీ వ్యవహారాల సమన్వయకర్త నందం అబద్దయ్య, తమ్మిశెట్టి జానకీదేవి, తోట పార్థసారథి, గోవాడ దుర్గారావు, గుత్తికొండ ధనుంజయరావు, కాంద్రు శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.



## 'ఇంటిగ్రేటెడ్ శిక్షణా' కార్యక్రమంలో వనమాడి కొండబాబు



**కాకినాడ (చైతన్యరథం):** రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఆదేశాలు మేరకు సోమవారం కాకినాడ జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు కాకినాడ సిటీ నియోజకవర్గ ఇంచార్జ్ మాజీ శాసనసభ్యులు వనమాడి కొండబాబు అధ్యక్షతన కాకినాడ పట్టణ క్లస్టర్స్, యూనిట్ ఇన్చార్జిలు, బూత్ ఇంచార్జిలకు ఇంటిగ్రేటెడ్ శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కొండబాబు మాట్లాడుతూ.. వైసీపీ ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై, మరియు పెరిగిన నిత్యవసర వస్తువుల ధరలతో రాష్ట్ర ప్రజలు వైసిపి ప్రభుత్వంపై పూర్తి వ్యతిరేకతో ఉండడం జరుగుతుందని, ప్రజా సమస్యలపై ఎమ్మెల్యేలు, వైసిపి నాయకులపై ప్రజలు తిరగబడి ప్రశ్నించే రోజులు నేడు ఏర్పడ్డాయని, గత ఎన్నికల్లో వైసీపీ పార్టీ మోసపూరిత మాయ మాటలతో ప్రజలను నమ్మించి అధికారం చేపట్టడం జరిగిందని, నేడు మరల దొంగ ఓటర్లు చేర్చి లబ్ది పొందాలని కుట్రలు పన్నుతుందని, ఈ నెల 21వ తేదీ నుంచి వచ్చే నెల ఆగస్ట్ 21 వరకు ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు రాష్ట్ర వ్యాప్తంగా ఓటర్ వెరిఫికేషన్ కార్యక్రమం జరుగుతుందని, బూత్ స్థాయి అధికారులు ప్రతి ఇంటికి వెళ్లి ఓటర్స్ వివరాలు పరిశీలిస్తారని, అన్ని రాజకీయ పార్టీలు కూడా తమ బూత్ ఏజెంట్లను పంపించవచ్చుని, కావున బూత్ కన్వీనర్లు అధికారులతో పాటు ప్రతి ఇంటికి వెళ్లి ఓటర్లు వివరాలు కరెక్ట్‌గా ఉన్నాయా లేదా ఫేక్ ఓటర్లను యాడ్ చేశారా, తెలుగుదేశం పార్టీ సానుభూతిపరులు ఓట్లను ఏమైనా తొలగించారా అనేది ప్రతి బూత్ కన్వీనర్ పరిశీలించి అధికారులకు ఫిర్యాదు చేయాలని ఆయన సూచించారు.

### వైసీపీకి నిద్ర లేకుండా చేస్తున్న..

# మిని మేనిఫేస్టో పథకాలు : పరిటాల సునీత

- పథకాలను ఇంటింటికి చేర్చాల్సిన బాధ్యత మనదే
- రాప్తాడులో ఈ సారి ఖచ్చితంగా టీడీపీ జెండా ఎగురుతుంది
- టీడీపీ శ్రేణులకు సునీతమ్మ దిశానిర్దేశ్యం



**రాప్తాడు (చైతన్యరథం):** మహానాడు వేదికగా పార్టీ అధినేత చంద్రబాబునాయుడు ప్రకటించిన మినీ మ్యానిఫెస్టోలోని సూపర్ సిక్స్ పథకాలు వైసీపీ నాయకులకు నిద్ర లేకుండా చేస్తున్నాయని మాజీమంత్రి పరకాల సునీత అన్నారు. రాప్తాడు మండల నాయకులతో సునీత సమావేశమయ్యారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్, యూనిట్, సెక్షన్ ఇన్ చార్జిలు, సర్పంచ్ లు, ఎంపిటిసిలు, మహిళలు, యువత, రాష్ట్ర, పార్లమెంట్, నియోజకవర్గ కమిటీల నాయకులు, సాధికార కమిటీల నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పరిటాల సునీత మాట్లాడుతూ... మహానాడులో ప్రకటించిన భవిష్యత్తుకు గ్యారెంటీ సంక్షేమ పథకాల గురించి నాయకులు వివరించారు. మ్యానిఫెస్టో ద్వారా ఎవరెవరికి ఏవిధంగా లబ్ధి చేకూరనుందని ఈ సందర్భంగా పరిటాల సునీత వివరించారు. మ్యానిఫెస్టోలో ప్రధానంగా ఉన్న ఆరు అంశాల గురించి వివరించారు. మహాశక్తి, యువగళం, అన్నదాత, ఇంటింటికీ సురక్షిత మంచినీరు, బీసీలకు రక్షణ చట్టం, పూర్ టూ రిచ్ పథకాల గురించి కూలకశంగా చెప్పారు. ఈ మినీ మ్యానిఫెస్టోను నాయకులు, కార్యకర్తలు గ్రామ గ్రామాన ప్రతి ఇంటికీ తీసుకెళ్లాలన్నారు. ఇందుకు సంబంధించిన కర పత్రాలు తీసుకుని ఏ పథకం ద్వారా ఎంత లబ్ధి చేకూరుతుంది.. మీ భవిష్యత్ కోసం చంద్రబాబు తీసుకున్న నిర్ణయాలు ఏంటన్నది పూర్తిగా వివరించాలన్నారు. రానున్న రోజుల్లో పూర్తి మ్యానిఫెస్టో కూడా వస్తుందని చెప్పాలన్నారు. ఎన్నికల యుద్ధంలోకి దిగుతున్న మనకు చంద్రబాబు మ్యానిఫెస్టో ద్వారా మనకు మరింత బలాన్ని ఇచ్చారని సునీత అన్నారు.

పార్టీలో ఇంకా చాలా మంది నిస్తేజంగా ఉన్నారని.. వారు దానిని వీడి ప్రజల్లోకి విస్తృతంగా వెళ్లాలన్నారు. ప్రత్యేకించి రాప్తాడు నియోజకవర్గంలో ఎమ్మెల్యే దౌర్జన్యాల విషయంలో నాయకులు మరింత శక్తివంతంగా పోరాడాలని సూచించారు. నియోజకవర్గంలో గత నాలుగేళ్లలో జరిగిన భూదోపిడీలు, ఎర్రమట్టి మాఫియా అక్రమాల గురించి ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు ఎన్నికలు సమీపిస్తున్నాయని ఇకనుంచి ఎవరూ నిర్లక్ష్యంగా ఉండవద్దని సూచించారు. మినీ మేనిఫెస్టో ప్రతి ఒక్కరు ఇంటింటికి తీసుకెళ్లాలని సూచించారు. ప్రజలకు ఏ కష్టం వచ్చినా మనం ఉన్నామనే భరోసా ఇవ్వాలని నాయకులకు దిశా నిర్దేశం చేశారు.

---

## ఎన్ఆర్ఐల ప్రకృతి వ్యవసాయం ప్రశంసనీయం

- అమెరికాలోని టెక్సాస్ రాష్ట్రంలో ప్రకృతి వ్యవసాయ క్షేత్రాలను పరిశీలించిన 'ఆళ్ళ'



**టెక్సాస్ (చైతన్యరథం):** అమెరికా దేశంలోని మన ఎన్ఆర్ఐలు చేస్తున్న ప్రకృతి వ్యవసాయం అద్భుతం అని సాగునీటి వినియోగదారుల సంఘాల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు ఆళ్ళ వెంకట గోపాల కృష్ణారావు పేర్కొన్నారు. సోమవారం అమెరికా దేశంలోని టెక్సాస్ రాష్ట్రంలో ఆంధ్రప్రదేశ్ కు చెందిన ఎన్అర్ఐ లు చేస్తున్న ప్రకృతి వ్యవసాయాన్ని సాగునీటి వినియోగదారుల సంఘాల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు ఆళ్ళ వెంకట గోపాల కృష్ణారావు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆళ్ళ వెంకట గోపాల కృష్ణారావు మాట్లాడుతూ... టెక్సాస్ రాష్ట్రంలో ఆర్గెల్ ప్రాంతంలో ఆంధ్రప్రదేశ్ కు చెందిన విజయవాడ ప్రాంత ఎన్ ఆర్ ఐ లు వెల్ది ప్రదీప్ చౌదరి, కొల్లూరు అశోక్, పాలడుగు రామకృష్ణ తదితరులు "కృషి ప్రొడ్యూస్" అనే సంస్థను ఏర్పాటు చేసి 30 ఎకరాల్లో ఏ విధమైన క్రిమిసంహారక మందులు వాడకుండా సహజసిద్ధంగా నూటికి నూరు శాతం ప్రకృతి వ్యవసాయ పద్ధతిలో గోంగూర, మునగ,బెండ, దోస, బీర తదితర కూరగాయలను సాగు చేస్తున్నట్లు తెలిపారు. ఈ వ్యసాయ క్షేత్రంలో సాగునీటిని సబ్మెర్సిబుల్ గొట్టపు బావుల ద్వారా డ్రిప్పు విధానంలో మొక్క వేరుకు అందిస్తూ పూర్తిస్థాయి యాంత్రికరణ ద్వారా గింజలు నాటి మన ప్రాంతంలో పంచగవ్య విధానం లాగా బంగాళ దుంపను ఊరబెట్టి నేలలో సహజంగా ఉన్న సూక్ష్మ క్రిములను అభివృద్ధి చేయుట ద్వారా నేలను సారవంతం చేస్తున్నారని అన్నారు. అనంతపురం జిల్లాలో మాదిరిగా మొక్కల మధ్యలో కలుపు రాకుండా మల్చింగ్ విధానం అనుసరిస్తు న్నారని, పండిన పంటను కోసిన మూడు గంటల లోపు డల్లాస్ నగరంలో స్థానికంగా ఉన్న ఇండియా సూపర్ బజార్లకు అందించడం ద్వారా తెలుగువారి ఆరోగ్యానికి ఉపయోగపడే సహజసిద్ధమైన కూరగాయలను అందించడం గొప్ప విషయం అన్నారు. ఈ విధానంలో తక్కువ ఖర్చుతో ప్రకృతి వ్యవసాయం చేయడం వల్ల పెట్టిన పెట్టుబడికి వందకు వంద శాతం లాభాలు వస్తున్నట్లు "కృషి ప్రొడ్యూస్" సంస్థ నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో కృష్ణా జిల్లాకు చెందిన ఎన్ఆర్ఐలు తుమ్మల రాంబాబు,కాకర్ల సత్యనారాయణ, మూల్పురి రామకృష్ణ, తుమ్మల చంద్రశేఖర్, త్రిపురనేని ఏసుబాబు తదితరులు పాల్గొన్నారు.

---

## వైసీపీ పాలనలో కాపులకు తీవ్ర అన్యాయం

**- మాజీ ఎమ్మెల్యే పిల్లి అనంతలక్ష్మీ సత్యనారాయణమూర్తి ఆరోపణ**



**కాకినాడ (చైతన్యరథం):** వైసీపీ పాలనలో కాపులకు తీవ్ర అన్యాయం జరిగిందని కాకినాడ రూరల్ మాజీ ఎమ్మెల్యే పిల్లి అనంతలక్ష్మి సత్యనారాయణమూర్తి ఆరోపించారు. కాకినాడ జిల్లా కాకినాడ రూరల్ నియోజకవర్గం కాకినాడ కార్పొరేషన్ పరిధిలోని 50వ డివిజన్ లో సోమవారం వస్తున్నా మీ గ్రామానికి మీ అనంతలక్ష్మి కార్యక్రమాన్ని తెదేపా రాష్ట్ర కార్యదర్శి పిల్లి సత్యనారాయణ మూర్తితో కలిసి ఆమె నిర్వహించారు. డివిజన్‌లోని ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ వైఫల్యాలను వివరించి, కరపత్రాలను పంపిణీ చేశారు. వైసీపీ మూడున్నరేళ్ల పాలనలో రాష్ట్రంలో అభివృద్ధి కుంటుపడిందన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ..రాష్ట్రంలోని కాపులకు సీఎం జగన్ ఏమి మేలు చేశారని ప్రశ్నించారు. తమ ప్రభుత్వ హయాంలో కాపులను బీసీల్లో చేర్చాలని, 5శాతం రిజర్వేషన్లను ఈడబ్ల్యూఎస్ కోటాలో ఇవ్వాలని తీర్మానం చేసి కేంద్రానికి పంపామన్నారు. దీనిపై సుప్రీంకోర్టు ఈడబ్ల్యూఎస్ కోటాలో రాష్ట్రాలు ఇష్టం వచ్చిన రీతిలో కులాల ప్రాతిపదిక ఇచ్చుకోవచ్చునని తెలిపినా ఈ ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. రాష్ట్రంలో జరుగుతున్న పరిణామాలను కాపు కుల స్థులంతా నిశితంగా పరిశీలించి తగిన నిర్ణయం తీసుకోవాలన్నారు. కాపు సామాజిక వర్గానికి చంద్రబాబుహయాంలో చేకూరిన లబ్ధిని వివరించారు. వైసిపి పాలనలో పేదలతో పాటు అన్ని వర్గాలకు జరుగుతున్న అన్యాయాన్ని ప్రజలంతా గ్రహించి, రానున్న ఎన్నికల్లో టీడీపీని గెలిపించి చంద్రబాబును మళ్లీ ముఖ్య మంత్రిని చేయాలని మాజీ ఎమ్మెల్యే అనంతలక్ష్మి సత్యనారాయణమూర్తి కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కర్రి వెంకటరాజు, పలివెల త్రిమూర్తులు గాయత్రి, సరిదే నాగ హరినాథ్, కటకంశెట్టి ప్రభాకర్, మట్ట సత్యనారాయణ, వాసంశెట్టి.వరప్రసాదు, బత్తిన రామ్ కుమార్, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర ప్రజల భవిత మారాలంటే..

# చంద్రబాబు 'భవిష్యత్‌కు గ్యారెంటీ' అమలు కావాలి

- సంక్షేమ పథకాలు అమలు కావాలంటే చంద్రబాబు సీఎం కావాలి
- ముస్లిం మైనార్టీలను మోసం చేసిన జగన్‌రెడ్డికి బుద్ధి చెప్పాలి
- టీడీపీ ముస్లిం నేతలు



**విజయవాడ పశ్చిమ (చైతన్యరథం) :** చంద్రబాబు ప్రకటించిన మినీ మేనిఫెస్టో భవిష్యత్తు గ్యారంటీ తో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీల అభివృద్ధికి ఎంతగానో ఉపయోగపడుతుందని, రాష్ట్ర ప్రజల భవిత మారాలంటే చంద్రబాబు భవిష్యత్ గ్యారెం టీ అమలు కావాలని ఎంఎస్ బేగ్ అన్నారు. రాష్ట్ర టీడీపీ ఆదేశాల మేరకు విజయవాడ పార్లమెంట్ సభ్యులు కేశినేని శ్రీనివాస్ నాని సూచనల మేరకు నియోజకవర్గంలోని 41 డివిజన్ నందు డివిజన్ అధ్యక్షులు షేక్ సుభాని, క్లస్టర్ ఇంచార్జ్ సయ్యద్ కరీముల్లా ఆధ్వర్యంలో భవిష్యత్ గ్యారెంటీ కార్యక్రమం భవానీపురం చైతన్య అపార్ట్మెంట్ పాకల నుండి ప్రారంభించడం జరిగింది.

**ఎంఎస్ బేగ్ మాట్లాడుతూ..** ముస్లిం మైనార్టీ సోదరుల రక్షణ, ప్రత్యేక బడ్జెట్, సంక్షేమ పథకాలు తిరిగి అమలు కావాలంటే చంద్రబాబు ప్రభుత్వమే రావాలని ముస్లిం మైనార్టీ సోదరులంతా కోరుకుంటున్నారు. ఈ అరాచక ప్రభుత్వం పోవాలి.. అమలు కాని హామీలిచ్చి అమలు చేయకుండా ముస్లిం మైనార్టీలను మోసం చేసిన జగన్‌కు బుద్ధి చెప్పాలన్నారు. ముస్లిం మైనార్టీల్లో వచ్చే మార్పు జగన్‌రెడ్డి ప్రభుత్వ పతనానికి నాంది పలుకుతుందని ముస్లిం మైనార్టీలు ఏ జెండా ఎత్తుకుంటే.. ఆ జెండానే రేపు అధికారంలోకి వస్తుంది.. ఆ జెండానే టీడీపీ జెండా, అని ముస్లిం మైనార్టీ సోదరుల సహకారంతో చంద్రబాబుముఖ్యమంత్రి కావడం ఖాయంఅని అన్నారు.

**డివిజన్ అధ్యక్షులు షేక్ సుభాని మాట్లాడుతూ..** టీడీపీని మరల అధికారంలోకి తీసుకోని రావడానికి ప్రతి ఒక సభ్యుడు కూడా ఈ భవిష్యత్ గ్యారెంటీ కరపత్రాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లి పూర్తిగా వివరించాలన్నారు. ఈ జగన్మోహన్ రెడ్డి చేస్తున్న అవినీతి, అక్రమం, అన్యాయం పాలనకు అంతం తీసుకురావాలని అన్నారు.

**క్లస్టర్ ఇంచార్జ్ సయ్యద్ కరిముల్లా మాట్లాడుతూ..** సైకో పాలను పూర్తిగా అంతమొందించదానికి చంద్రబాబు రూపొందించిన బ్రహ్మాస్త్రం, భవిష్యత్తుకు గ్యారెంటీ అని అన్నారు. రానున్న రోజుల్లో మా ఈ భవిష్యత్తు గ్యారెంటీ అనే ఉద్యమాన్ని మరింత బలంగా ప్రజల్లోకి చేరువ అయ్యేలా చూడాలని, ఈ దగా ప్రభుత్వాన్ని గద్దె దించే దాకా విశ్రమించేది లేదని అన్నారు.

ఈ కార్యక్రమంలో 41వ డివిజన్ డివిజన్ సెక్రెటరీ గద్దం ప్రసన్న ఆంజనేయులు ,గుండు బాలాజీ, గంగవరపు ప్రభాకర్ పశ్చిమ నియోజకవర్గ మహిళా కార్యదర్శి షేక్ నసీమా యూనిట్ ఇన్చార్జిలు షేక్ సమద్ భాష శానం వాణి డివిజన్ మైనార్టీ నాయకులు, కమిటీ సభ్యులు, డివిజన్ అధ్యక్షులు కార్యదర్శులు యూనిట్ ఇంచార్జ్ లు క్లస్టర్ ఇంచార్జ్ లు రాష్ట్రం మరియు జిల్లా కమిటీ సభ్యులు మహిళ, యువత అనుబంధ సంఘాల సభ్యులు,టిడిపి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# అక్రమ మద్యాన్ని అరికట్టండి

## మాలేపాటి సుబ్బానాయుడు



**కావలి (చైతన్యరథం):** కావలి నియోజక వర్గ పరిధిలో బెల్ట్ షాపుల ద్వారా అక్రమ మద్యం ఏరులై పారుతున్నదని దీనిని నివారించవలసిన అవసరం ఎంతైనా ఉందని అధికారులను మాలేపాటి సూచించారు. కావలి నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ మాలేపాటి సుబ్బా నాయుడు మండల టీడీపీ శ్రేణులతో కలిసిపట్టణంలోని ఎక్సైజ్ శాఖ సూపరింటెండెంట్‌ని కలవడం జరిగింది. అధికార పార్టీ గ్రామస్థాయి కార్యకర్తల నుండి నియోజకవర్గ స్థాయి నాయకుల వరకు ప్రతి గ్రామంలో బెల్ట్ షాపులు పెట్టుటకు వేలం పాట నిర్వహించి తద్వారా అక్రమ మద్యాన్ని ఏరులై పారిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రొహిబిషన్, ఎక్సైజ్‌శాఖ వారు కనీసం దాడులు చేస్తున్నట్లు ఎక్కడా దాఖలాలు లేవని, తమరు చర్యలు చేపట్టవలసిన అవసరం ఎంతైనా ఉందని తెలిపారు. ప్రభుత్వమే ఎక్సైజ్ శాఖ ద్వారా మద్యం అమ్ముతున్నప్పుడు ఒక్కరికి ఒక్క సీసా ఇస్తున్నప్పుడు బెల్ట్ షాపులకు మద్యం సీసాలు ఎక్కడ నుండి సరఫరా అవుతున్నాయని ప్రశ్నించారు. ప్రభుత్వం ఆదాయం కొరకు ఎక్సైజ్ శాఖ వారే ఈ బెల్ట్ షాపుల ఏర్పాటుకు తోడ్పాటు అందిస్తున్నట్లుగా ఉన్నదని, ఎక్సైజ్ శాఖ ఇప్పటికైనా ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టికొని బెల్ట్ షాపుల ద్వారా అక్రమ మద్యం సరఫరాను అరికట్టవలసిందిగా వినతి పత్రాన్ని సమర్పించడం జరిగింది. అరికట్టని పక్షంలో త్వరలోనే తమ పార్టీ శ్రేణులతో కలిసి భారీగా ఎక్సైజ్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని మాలేపాటి హెచ్చరించారు.

# నెల్లూరులో టీడీపీ జెండాను ఎగురవేయాలి

- బూత్ లెవల్‌లో మరింత బలపడదాం
- ఈ నెల 21 నుంచి నెలరోజులుపాటు ఓటర్ల సవరణ కార్యక్రమం
- టీడీపీ నేత కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి







**నెల్లూరు (చైతన్యరథం):** తెలుగుదేశం పార్టీని మరింత బలోపేతం చేసి రూరల్ టీడీపీ జెండాను ఎగర వేసేందుకు ప్రతి ఒక్కరు సమిష్టిగా పనిచేయాలని టిడిపి నేత కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి పిలుపునిచ్చారు. నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కార్యాలయంలో రూరల్ పరిధిలోని 266 బూత్ కన్వీనర్ల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈనెల 21 నుంచి వచ్చే నెల 20 వరకు ఓటర్ల జాబితాలో మార్పులు చేర్పులు జరుగుతున్నాయని బూత్ లెవెల్ కన్వీనర్లు ఈ కార్యక్రమంలో క్రియాశీలకంగా పాల్గొని సరైన ఓటర్ల జాబితా రూపకల్పనలో తమ వంతు భాగస్వాములుగా చేరాలన్నారు. 18 సంవత్సరాలు నిండిన నూతన ఓటర్లను ఓటర్ల జాబితాలో చేర్పించాలన్నారు. తప్పుల్లేని ఓటర్ల జాబితా రూపకల్పనకు టిడిపి కార్యకర్తలు కూడా తమ వంతు సహకారం అందించాలన్నారు. నెల్లూరు రూరల్ పరిధిలోని 266 బూత్ లెవెల్‌లో టిడిపి క్యాడర్ అత్యంత బలోపేతంగా ఉందని ఎప్పుడు ఏ అవసరం వచ్చినా నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కార్యాలయం కార్యకర్తలకు నిరంతరం అందుబాటులో ఉంటుందన్నారు. కష్టపడే కార్యకర్తకు ఎప్పుడూ గుర్తింపు వస్తుందని అధికారంలోకి రాగానే ప్రతి ఒక్కరిని గుర్తుంచు కుంటామన్నారు ఈ కార్యక్రమంలో , టిడిపి రాష్ట్ర కార్యదర్శి జన్ని రమణయ్య జలదంకి సుధాకర్, సాబీర్ ఖాన్, అల్లా బక్షు తదితరులు పాల్గొన్నారు.

చైతన్యరథం

# సమిష్టి కృషితోనే విజయం తథ్యం

- ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ పనిచేయాలి
- నియోజకవర్గ టీడీపీ శ్రేణులకు మాజీ మంత్రి కన్నా లక్ష్మీనారాయణ సూచన



**సత్తెనపల్లి(చైతన్యరథం):** 2024 ఎన్నికల్లో టీడీపీ గెలుపే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ పనిచేయాలని, నియోజకవర్గంలో పార్టీకి పూర్వవైభవం తీసుకు రావాలని శ్రేణులకు మాజీ మంత్రి, నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ కన్నా లక్ష్మీనారాయణ సూచించారు. సోమవారం నియోజకవర్గంలోని మండల పార్టీ అధ్యక్షులు, పట్టణ అధ్యక్షులు, నియోజకవర్గంలోని ప్రముఖ నాయకులు, క్లస్టర్ పరిధిలో ప్రతినిధులతో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కన్నా మాట్లాడుతూ... రానున్న ఎన్నికల్లో సమిష్టిగా పనిచేసి పార్టీని గెలిపించాలని కోరారు. నాలుగున్నరేళ్ల వైసీపీ పాలనలో అరాచకం, అవినీతి తప్ప అభివృద్ధి శూన్యమన్నారు. ప్రశ్నించిన వారిపై దాడులకు పాల్పడటం వైసీపీకి వెన్నతో పెట్టిన విద్యగా మారిందన్నారు. ఒక్కఛాన్స్ అంటూ అధికారంలోకి వచ్చిన వైసీపీ ప్రభుత్వం రాష్ట్రాన్ని 30 ఏళ్ల వెనక్కి తీసుకెళ్లారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రాభివృద్ధి టీడీపీతోనే సాధ్యమని, మహానాడు వేదికగా చంద్రబాబునాయుడు విడుదల చేసిన సూపర్ సిక్స్ పథకాల పట్ల ప్రజల్లో సానుకూల భవన ఉందన్నారు. భవిష్యత్తుకు గ్యారెంటీ టీడీపీ చేపట్టబోయే పథకాలను నియోజకవర్గ ప్రజలకు తెలియజేసేలా నేతలు ఇంటింటి ప్రచారం చేయాలని కన్నా సూచించారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నేతలు, కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే రోశయ్యకు అభివృద్ధి చేయడం చేతగాక మాపై ఆరోపణలా?

- డెయిరీపై రాజకీయాలు చేయడం దుర్మార్గం
- పత్రికా సమావేశంలో మండిపడ్డ ధూళిపాళ్ళ నరేంద్రకుమార్



**పొన్నూరు (చైతన్యరథం):** తెలుగు దేశం పార్టీ ఒక చరిత్ర కలిగిన పార్టీ అని, అభివృద్ధి, సంక్షేమంతో రాష్ట్రాన్ని అగ్రగామిగా నిలపాలని టీడీపీ నిరతరం పాటుపడుతుందని, వైసీపీ మాత్రం ప్రజలను భయపెట్టి పరిపాలన చేయాలని చూస్తోందని టీడీపీ మాజీ ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ మండిపడ్డారు. క్రమ శిక్షణకు మారుపేరు అయిన టీడీపీ ఏమైనా పొరపాటునా తప్పు చేస్తే బహిరంగ క్షమాపణ చెప్పడానికి కూడా వెనుకాడదని, కానీ వైసీపీ నాయకులు మాత్రం తప్పులు చేసి ఏదో డిగ్రీలు సాధించినట్లుగా వ్యవరహరించడం దుర్మార్గమన్నారు. పొన్నూరు అభివృద్ధికి ఎమ్మెల్యే చేసేంది ఏమీ లేదని, సంగం డెయిరీపై అరోపణలు చేయడం బాధాకరమన్నారు. పొన్నూరు పట్టణంలో రోడ్ విస్తరణ పనులలో వైసీపీ నాయకులు కావాలనే మాపై దుష్ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. గతంలోనే రోడ్ విస్తరణ పనులకు సంబంధించి టీడీపీ ప్రభుత్వం అన్ని అనుమతులు ఇచ్చి నిధులు మంజూరు చేయించిదని, ఎన్నికల కోడ్ రావడంతో పనులు ఆగిపోయాయన్నారు.

పొన్నూరు నియోజకవర్గ అభివృద్ధికి వైసీపీ చేసింది శూన్యమని, నాలుగేళ్ల గడిచినా ఎక్కడ పనులు అక్కడే ఆగిపోయయాన్నారు. రోడ్డు విస్తరణలో భవనాలు కోల్పోయిన వారికి టీడీపీ ప్రభుత్వం రూ.21 కోట్లు కేటాయించిందదని, వ్యాపార దుకాణాలు విస్తరణలో నష్టపోయే వారికి మరో రూ.7కోట్ల నిధులు కేటాయించడం జరిగిందన్నారు. ప్రపంచ బ్యాంకు ద్వారా రోడ్ విస్తరణ పనులకోసం 117కోట్ల రూపాయల నిధుల మంజూరు చేయాలని కోరామన్నారు. ఇటీవల సంగం డెయిరీ గేటు ముందు వైసీపీ ఎమ్మెల్యే కిలారు రోశయ్య రెచ్చగొట్టే వ్యాఖ్యాలు చేయడయం దుర్మార్గమన్నారు. డెయిరీ విషయంలో అవాకులు చవాకులు పేలితే చూస్తూ ఊరుకునేది లేదన్నారు. రాజకీయాలకు సంబంధం లేని డెయిరీ పై ఆరోపణలు చేయడం సరికాదున్నారు. కళ్ళ ముందు దోపిడీ జరుగుతున్నా నిమ్మకు నీరు ఎత్తకుండా కూర్చునే కలెక్టర్ వేణుగోపాల్ రెడ్డి లాంటి అధికారుల్ని తాను ఈ జీవితంలో ఎప్పుడూ చూడలేదన్నారు.

## బీసీల అంతానికి జగన్ పంతం

- 30 రోజులు గడుస్తున్న అమర్నాథ్ గౌడ్ కేసు విషయంలో ప్రభుత్వానికి నిర్లక్ష్యం తగదు
- కనీసం కుటుంబాన్ని పరామర్శించిన పాపాన పోలేదు
- తోట్లవల్లూరు మండలంలో 9 గ్రామాల్లో అమర్నాథ్‌కు నివాళులు



**పామర్రు (చైతన్యరథం):** బీసీల అంతానికి జగన్ పంతం పట్టాడని రాష్ట్ర తెలుగుదేశం పార్టీ బీసీ ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి వీరంకి వెంకట గురుమూర్తి తోట్లవల్లూరు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు వీరపనేని శివరాం ప్రసాద్ అన్నారు. బాపట్ల జిల్లా చెరుకుపల్లి మండలం ఉప్పాల వారి పాలెం కు చెందిన 10 వ తరగతి విద్యార్థి అమర్నాథ్ గౌడ్ ను అత్యంత కిరాతకంగా చంపి వైసిపి ప్రభుత్వానికి చీమకుట్టినట్లు కూడా లేకపోవడం బాధాకరమన్నారు. సోమవారం తోట్లవల్లూరు మండలంలో రొయ్యూరు బొద్దపాడు చిన్న పులిపాక వల్లూరు పాలెం తోట్లవల్లూరు గరికపర్రు కనకవల్లి పెనమకూరు దేవరపల్లి గ్రామాలలో అమర్నాథ్ గౌడ్ నివాళులర్పించి, తక్షణమే ఫాస్ట్ ట్రాక్ కోర్ట్ ఏర్పాటు చేసి, అంతకులను కఠినంగా శిక్షించాలని, అమర్నాథ్ తల్లికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని, ఈ హత్యలో కీలక సూత్రధారి జెస్సి రెడ్డిని తక్షణమే అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు. అమర్నాథ్ గౌడ్ కుటుంబాన్ని పరామర్శించిన చంద్రబాబు నాయుడు పది లక్షల ఆర్థిక సహాయం చేయడమే కాకుండా, అమర్నాథ్ అక్కను దత్తత తీసుకుని ఎన్టీఆర్ మోడల్ స్కూల్లో చేర్పించడం జరిగిందని అన్నారు. జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం వచ్చిన తర్వాత బీసీలను అత్యంత కిరాతకంగా అనగదొక్కుతున్నారని, రాబోయే రోజుల్లో బీసీలందరూ ఈ ప్రభుత్వాన్ని పతనం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు చెన్నుపాటి శ్రీధర్ వీరంకి పరుశురాం వీడే వాసు కొనకళ్ళ వాసు గొరిపర్తి గోపయ్య వల్లూరు రాంబాబు చిరుమామిళ్ల మోహన మంజు బొడ్డు సుగుణాకర్ రావు బచ్చుల చింతయ్య వీరంకి చిరంజీవి వీరంకి వరహాలరావు కొల్లి శ్రీనివాస్ రెడ్డి గొళ్ళ శివ తెలుగు నాని డొక్కు శివ శంకర్ వీరంకి నాగార్జున వీరంకి కృష్ణ దౌల సలాం వల్లూరు అశోకు కొల్లా రాంకోటి అబ్దుల్ కుద్దూస్ తదితరులు పాల్గొన్నారు.

చైతన్యరథం

# అమర్నాథ్ గౌడ్ హత్యకు కారకులను వెంటనే శిక్షించాలి

- నేరస్తులకు కొమ్ముకాస్తున్న జగన్‌రెడ్డి
- గన్ కంటే ముందు జగన్ వస్తాడు అన్నారు ఎక్కడ???
- జంగారెడ్డి గూడెం అంబేద్కర్ విగ్రహం వద్ద టీడీపీ నేతల ధర్నా
- టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ దాసరి శ్యామ్ చంద్ర శేషు



**జంగారెడ్డిగూడెం (చైతన్యరథం):** నెల రోజుల క్రితం బాపట్ల జిల్లా రేపల్లె నియోజకవర్గ పరిది లోని ఉప్పలవారిగూడెంలో బిసి గౌడ సామాజిక వర్గానికి చెందిన 10వ తరగతికి చదువుతున్న అమర్నాథ్ గౌడ్ అనే బాలుడు తన అక్కను కొంతమంది ఇబ్బంది పెడుతున్నారని వాళ్ళని మా అక్కని ఇబ్బంది పెట్టొద్దు మా ఇంట్లో చెబుతాను అని అన్నందుకు రెడ్డి సామాజిక వర్గానికి చెందిన కొంతమంది ట్యూషన్ కి వెళ్లి వస్తున్న ఆ బాలుడిని పట్టుకుని నోట్లో బట్టలు కుక్కి కాళ్ళు చేతులు కట్టేసి పెట్రోలు పోసి సజీవదహనం చేసి నేటికి నెల రోజులు అయినా నేటికి నిందితుల కు శిక్ష పడకపోవడం అత్యంత దారుణం అని టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ దాసరి శ్యామ్ చంద్ర శేషు అన్నారు.జంగారెడ్డిగూడెం బస్టాండ్ వద్ద గల బాబాసాహెబ్ అంబెడ్కర్ విగ్రహం వద్ద బిసిసెల్ రాష్ట్ర కార్యదర్శి చిట్టిబోయిన రామలింగేశ్వరరావు ఆధ్వర్యంలో బీసీసెల్ పట్టణ, మండల అధ్యక్షులు పాకనాటి అంజి భూసా సత్యనారాయణ రెడ్డిల అధ్యక్షతన ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమం లో పాల్గొన్న టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ దాసరి శ్యాం చంద్ర శేషు మాట్లాడుతూ గన్ కంటే ముందు జగన్ వస్తాడు అని చెప్పారు ఈ రాష్ట్రం నేరాల్లో మొదటిస్తానంలో ఉంది ముఖ్యంగా మహిళలు, ఎస్సిలు బిసిలపై దాడులు పరాకాష్టకు చేరాయి దశ దిశ లేని దిక్కుమాలిన దిశ చట్టం చేశారు ఒక్కరికైనా శిక్ష పడిందా? అని ప్రశ్నించారు. ఈ రాష్ట్రంలో సీఆర్పీసి, ఐపిసి కాకుండా వైసీపీ అమలవుతుంది అని అన్నారు.. ప్రధాన నిందితులలో ఉన్న జెస్సి రెడ్డిని ఇంకా ఎందుకు అరెస్టు చేయలేదని ప్రశ్నించారు. విశ్వబ్రాహ్మణ రాష్ట్ర డైరెక్టర్ చిట్రోజు తాతాజీ మాట్లాడుతూ.. పసి బాలుడిని పెట్రోలు పోసి అత్యంత కిరాతకంగా సజీవదహనం చేయడం అత్యంత దారుణమైన ఘటన ఇది జరిగి నెల రోజుల అయినా ఇంకా శిక్ష పడకపోవడం ముఖ్యమంత్రి అసమర్థత, జగన్ నేరస్తులకు కొమ్ము కాస్తున్నారని, వెంటనే వారిని చట్ట ప్రకారం శిక్షించాలని డిమాండ్ చేశారు.

ఈ ధర్నా కార్యక్రమంలో జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి బొబ్బర రాజ్ పాల్, పట్టణ పార్టీ ప్రధాన కార్యదర్శి తుటికుంట రాము, నంబరు రామచంద్రరాజు, గుల్లపూడి శ్రీదేవి, గౌడసాధికార డైరెక్టర్ మిడతా పెంటయ్య, కృష్ణ బలిజ డైరెక్టర్ చేను ప్రసాద్, కొంచదా ఉమా ప్రసాద్, కోనేటి చంటి, గెడా సుబ్ర హ్మణ్యం, కాశాని ప్రసాద్, ఘంటా రామా రావు, గొల్లమందల శ్రీనివాస్, రాగాని రామకృష్ణ, మన్యం దుర్గారావు, రాగాని శ్రీను, త్రిమూర్తులు, పితాని నాగు, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగంచడంలో చంద్రబాబును మించిన నాయకుడు లేరు : వేగుళ్ళ

- ఇంటిగ్రేటెడ్ శిక్షణా కార్యక్రమంలో పాల్గొన్న టీడీపీ నాయకులు



**మండపేట (చైతన్యరథం) :** సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించడంలో నారా చంద్రబాబు నాయుడుకి మించిన నాయకుడు దేశంలో ఏ ఒక్కరూ లేరని ఎమ్మెల్యే వేగుళ్ళ అన్నారు. తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసినటువంటి ఇంటిగ్రేటెడ్ 2వ శిక్షణా కార్యక్రమం ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వ రరావు అధ్వర్యంలో జరిగింది. ఈ సమావేశా నికి మండపేట నియోజకవర్గ పార్టీ పరిశీలకులు మాజీ ఎమ్మెల్యే చిన్నం బాబు రమేష్, అమలాపురం పార్లమెంట్ ఐ టిడిపి కో ఆర్డినేటర్ మానేపల్లి బాలాజీ వేమా, ఆర్‌టిఎస్ పరిశీలకులుగా బొబ్బా ప్రభాత్ కుమార్, ఓటర్ వెరిఫికేషన్ పరిశీలకులు సాయిపృథ్వీ పాల్గొన్నారు. మండపేట నియోజకవర్గ క్లస్టర్ యూనిట్, బూత్ , గ్రామ, వార్డు అధ్యక్షులను ఆహ్వా నించి సాంకేతిక విధానం పార్టీ ప్రతిష్టకు కృషి చేసే శిక్షణా కార్యక్రమం జరిగిందన్నారు. అమలాపురం పార్లమెంట్ ఐ టిడిపి కో ఆర్డినేటర్ మానేపల్లి బాలాజీ వేమా, ఆర్‌టీఎస్ పరిశీలకులుగా బొబ్బా ప్రభాత్ కుమార్ శిక్షణ కార్యక్రమంలో మాట్లాడుతూ.... బూత్ ఇన్‌ఛార్జ్ బాధ్యత తీసుకొని నియోజకవర్గ ఇన్చార్జి , క్లస్టర్ యూనిట్ ఇన్చార్జిని మీ బూత్ పరిధిలో ప్రోగ్రాం చేసే విధంగా సహకరించాలి. మన టీడీపీ యాప్ ఉప యోగించి ఎంతటి చిన్న సమస్యనైనా పార్టీ లోని అగ్ర నాయకులకు చేరే విధంగా సమస్యలతో పాటు ఆలోచ నలో కూడా పంచుకోవడానికి వీలుగా ఉంటుంది. ఈ సందర్భంగా శాసన సభ్యులు వేగుళ్ళ జోగేశ్వరరావు మాట్లాడుతూ.. సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించ డంలో నారా చంద్రబాబు నాయుడుకి మించిన నాయకుడు దేశంలో ఏ ఒక్కరూ లేరని అన్నారు.


అదే ఆశక్తితో తెలుగుదేశం పార్టీ కార్యక్రమాలలో అర్‌టియస్, బాట్, మన టీడీపీ, ఐటీడీపీ వంటి అప్ లను ప్రవేశపెట్టి తెలుగుదేశం పార్టీ కార్యకర్తలతో ఉత్సాహన్ని పార్టీని అన్ని విధాలా సమరోత్సాహంతో ముందుకు నడిపిస్తున్నారని ఆయన అన్నారు. ఇంటిగ్రేటెడ్ శిక్షణ ద్వారా అనేక ఫలితాలు పొందబో తున్నామని అన్నారు.

ఆర్టీఎస్ లో గ్రూప్ లో పనిచేసిన ప్రతి కార్యక్రమం యొక్క వివరాలను పెట్టాలి, పైనుంచి వచ్చిన సమా చారం లేదా ఆదేశాల మీద తక్షణమే స్పందించి పని చేయాలని, నియోజకవర్గలో జరిగే ప్రతి కార్యక్ర మం గురించి ఇచ్చే పిలుపు లేదా పని గురించి షేర్ చేయటం లాంటివి ఈ ఆర్టీఎస్ లో పెట్టాలని తెలియ జేశారు. ఈ శిక్షణ కార్యక్రమంలో రాష్ట్ర , జిల్లా , నియోజకవర్గ, మండల, వార్డు అధ్యక్షులు, వార్డు ఇంచార్జులు, గ్రామ పార్టీ అధ్యక్షులు, అనుబంధ విభాగాల ప్రతినిధులు, క్లస్టర్, యూనిట్ ఇన్‌ఛార్జులు, బూత్ కమిటీ కన్వీనర్లు , సోషల్ మీడియా ప్రతి నిధులు, తెలుగుదేశం పార్టీ నాయకులు , కార్యకర్తలు పాల్గొన్నారు.

## పలుచోట్ల ఇంటిగ్రేటెడ్ శిక్షణా కార్యక్రమాలు



**తిరువూరు (చైతన్యరథం):** నియోజకవర్గ టీడీపీ కార్యాలయంలో క్లస్టర్ ఇన్‌ఛార్జి, యూనిట్ ఇన్ ఛార్జి, బూత్ కన్వీనర్స్, మరియు సీనియర్ నాయకులతో ఇంటిగ్రేటెడ్ శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మన టీడీపీ, ఆర్‌టీఎస్, టెలిగ్రామ్ వెరిఫికేషన్ శిక్షణ గురించి చిరుమామిళ్ళ కృష్ణ, అశోక్ అవగాహన ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో తిరువూరు నియోజకవర్గ టీడీపీ ఇన్ ఛార్జి శావల దేవదత్, మాజీ శాసనసభ్యులు నల్లగట్ల స్వామిదాస్, జిల్లా ప్రధాన కార్యదర్శి వాసం మునియ్యా , మండల పార్టీ అధ్యక్షులు వెదురు వెంకట నర్సిరెడ్డి, టౌన్ పార్టీ అధ్యక్షులు బొమ్మ సాని మహేష్, కౌన్సిలర్ లు షేక్ అబ్దుల్ హుస్సేన్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు



**గురజాల (చైతన్యరథం):** పిడుగురాళ్ల మండల,మాచవరం మండలాల్లోని మండల/ పట్టణ/వార్డ్/గ్రామ పార్టీ అధ్యక్షులకు మరియు క్లస్టర్/యూనిట్/బూత్ ఇన్చార్జిలకు అర్టిఎస్/ టెలిగ్రామ్ బాట్/మన టీడీపీ యాప్/ ఓటర్ వెరిఫికేషన్/ హౌస్ మ్యాపింగ్ లపై ఇంటిగ్రేటెడ్ శిక్షణ కార్యక్రమం గురజాల మాజీ శాసనసభ్యులు యరపతినేని శ్రీనివాసరావు అధ్వర్యంలో జరిగింది.

చైతన్యరథం

## తమిళనాడులో నిలిచిపోయిన 75,000 ట్రక్కులు



సేలం: తమిళనాడులో భారీ వర్షాల కారణంగా రాష్ట్ర వ్యాప్తంగా 75,000 పైగా ట్రక్కులు ఎక్కడికక్కడ నిలిచిపోయాయి. ఈట్రక్కులు ఢిల్లీ, పంజాబ్, హిమాచల్ ప్రదేశ్, జమ్మూ కాశ్మీర్‌లకు చేరుకోవాల్సి ఉందని తమిళనాడు లారీ ఓనర్స్ ఫెడరేషన్ అధ్యక్షుడు తెలిపారు. అదే విధంగా తమిళనాడుకు రావాల్సిన 25,000కు పైగా ట్రక్కులు ఉత్తరాది రాష్ట్రాల్లో నిలిచిపోయాయన్నారు. ఈ ట్రక్కుల్లో కొబ్బరికాయలు, దిరుధాన్యాలు, మందులలో ఉపయోగించే ముడి పదార్థాలు, అగ్గిపెట్టెలు, బాణసంచా, వస్త్రాలు, ఉక్కు ఇనుము సామాన్లు ఉన్నాయన్నారు. ఉత్తర భారత రాష్ట్రాల నుంచి తమిళనాడుకు చేరుకోవాల్సిన యాపిల్స్, మెషిన్లు, టెక్స్‌టైల్ మెటీరియల్స్ వంటి వస్తువులు అక్కడే నిలిచిపోయాయి.

## తమిళనాడు మంత్రి నివాసాల్లో ఈడీ సోదాలు

చెన్నై: డీఎంకే నేత, తమిళనాడు ఉన్నత విద్యా శాఖ మంత్రి కె.పొన్ముడి, ఆయన కుమారుడు, ఎంపీ గౌతం సిగమణి నివాసాలపై సోమవారం మనీలాండరింగ్ కేసులో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ సోదాలు నిర్వహించింది. రూ.10 లక్షల విదేశీ కరెన్సీతో సహా రూ.60లక్షలకు పైగా నగదును స్వాధీనం చేసుకుంది. రాష్ట్ర రాజధాని చెన్నై, విల్లుపురం లోని తండ్రీకొడుకుల ఇళ్లలో సోదాలు జరిగాయి. రాష్ట్రంలో అధికార డీఎంకే ఈ చర్యను 'రాజకీయ ప్రతీకారం'గా అభివర్ణించింది. మంత్రి పొన్ముడి విల్లుపురం జిల్లాలోని తిరుక్కోయిలూరు అసెంబ్లీ స్థానం నుండి ఎమ్మెల్యేగా ఉండగా, అతని కుమారుడు సిగమణి కల్లకురిచ్చి లోక్‌సభ స్థానానికి ప్రాతినిధ్యం వహిస్తున్నారు. పొన్ముడి 2007 మరియు 2011మధ్య రాష్ట్ర మైనింగ్ మంత్రిగా ఉన్నప్పుడు జరిగిన అవకతవకలతో ఈ మనీలాండరింగ్ కేసు ముడిపడి ఉంది. క్వారీ లైసెన్స్ షరతులను ఉల్లంఘించినట్లు ఆరోపణలు ఉన్నాయి. దీనివల్ల ఖజానాకు సుమారు రూ. 28 కోట్ల నష్టం వాటిల్లిందని ఈడీ అభియోగాలు మోపింది. మంత్రి, ఆయనతో సంబంధం ఉన్న వారిపై అవినీతి ఆరోపణలపై దర్యాప్తు చేస్తోంది. గత జూన్‌లో మద్రాస్ హైకోర్టు ఈ కేసుపై విచారణను నిలిపివేయడానికి నిరాకరించింది. మంత్రి తన కుమారుడు, ఇతర కుటుంబ సభ్యుల కోసం మైనింగ్/క్వారీ లైసెన్సులు పొందారని, లైసెన్సుల అనుమతించిన పరిమితికి మించి ఎర్ర ఇసుకను తవ్వినట్లు ఆరోపణలు ఉన్నాయి. డీఎంకె అధ్యక్షుడు, తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకె స్టాలిన్ బెంగళూరులో కాంగ్రెస్ నేతృత్వంలోని ప్రతిపక్ష సమావేశంలో పాల్గొనాల్సి ఉండగా, ఈడీ తాజా దాడులకు దిగటం గమనార్హం. ఇది భయపెట్టే ప్రయత్నంగా స్టాలిన్ పేర్కొన్నారు.ఇది రాజకీయ ప్రతీకార చర్య, డీఎంకేను నిలువరించే లక్ష్యంతోనే ఈడీ దాడులకు దిగిందని పార్టీ అధికార ప్రతినిధి ఏ శరవణన్ అన్నారు. గుట్కా కుంభకోణం, అక్రమాస్తుల కేసుల్లో అన్నాడీఎంకే నేతలపై కేంద్ర అధికారుల నుంచి ఎలాంటి చర్యలు లేవని ఆరోపించారు.

## కాంగ్రెస్ వ్యతిరేకించినప్పటికీ ఢిల్లీ ఆర్డినెన్స్ ఆమోదంలో కేంద్రానికి ఇబ్బంది లేనట్టే

న్యూఢిల్లీ: ఢిల్లీ ఆర్డినెన్స్ విషయంలో కాంగ్రెస్ మద్దతును ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) పొందినప్పటికీ, రాజ్యసభలో ఈ బిల్లు ఆమోదం విషయమై ఎలాంటి ఇబ్బంది ఎదురయ్యే అవకాశం లేదు. నవీన్ పట్నాయక్ బిజూ జనతా దళ్ (బీజేడీ), జగన్ రెడ్డికి చెందిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలు మద్దతు ఇస్తున్నంత వరకు ఈ ఆర్డినెన్స్ విషయంలో బీజేపీకి అంతా సాఫీగానే జరిగిపోయే పరిస్థితులు ఉన్నాయి. ఢిల్లీలో అధికార యంత్రాంగంపై ఎన్నికైన రాష్ట్ర ప్రభుత్వానికే నియంత్రణాధికారం ఉంటుందని ఇటీవల సుప్రీం కోర్టు ఉత్తర్వులు ఇచ్చిన విషయం తెలిసిందే. అయితే ఆ ఉత్తర్వులను పూర్వ పక్షం చేస్తూ ఢిల్లీ అధికార యంత్రాంగంపై నియంత్రణ కోసం కేంద్ర ప్రభుత్వం ఒక ఆర్డినెన్స్ తీసుకు వచ్చింది. ఆ ఆర్డినెన్స్‌ను ప్రస్తుత పార్లమెంటు సమావేశాల్లోనే ఆమోదింపచేసుకోవాలనే పట్టుదలతో కేంద్రం ఉంది. రాజ్యసభకు తాజాగా జరుగుతున్న ఎన్నికల్లో ప్రత్యర్థి అభ్యర్థులు లేకుండానే నామినేషన్ల పర్వం ముగియడంతో ఐదుగురు బీజేపీ సభ్యులు, ఆరుగురు తృణమూల్ సభ్యులు 11 రాజ్యసభ స్థానాలకు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. తాజా ఎన్నికల తరువాత కాంగ్రెస్ బలం ఒక సీటు కోల్పోయి 30 స్థానాలకు పడిపోగా, బీజేపీ బలం ఒక స్థానాన్ని కైవసం చేసుకుని 93కి చేరుకునే అవకాశం ఉంది. 245 మంది సభ్యుల రాజ్యసభలో ఏడు సీట్లు జూలై 24 తర్వాత ఖాళీ అవుతాయి. జమ్మూ, కాశ్మీర్‌లో నాలుగు సీట్లు, ఉత్తరప్రదేశ్‌లో రెండు నామినేటెడ్, ఒక సాధారణ తసీటు ఖాళీ అవుతాయి. వచ్చే వారం, వర్షాకాల సమావేశాలు జరుగుతున్నప్పుడు, రాజ్యసభలో మొత్తం సీట్లు 238కి తగ్గుతాయి మెజారిటీ మార్క్ 120 అవుతుంది. అధికార నేషనల్ డెమోక్రటిక్ అలయన్స్ (ఎన్‌డిఎ)లోని బీజేపీ, మిత్రపక్షాలకు 105మంది సభ్యులు ఉంటారు. ఐదుగురు నామినేటెడ్, ఇద్దరు స్వతంత్ర ఎంపీల మద్దతుపై బీజేపీ కూడా నమ్మకంగా ఉంది. ప్రభుత్వానికి అనుకూలంగా ఉన్న సభ్యుల సంఖ్య 112 అవుతుంది. ప్రతిపక్షాల విషయానికొస్తే, ఢిల్లీ ఆర్డినెన్స్‌కు 105 మంది సభ్యులు వ్యతిరేకంగా ఉన్నారు. రాజ్యసభలో ఆర్డినెన్స్ ఆమోదం పొందాలంటే ప్రభుత్వానికి తొమ్మిదేసి మంది సభ్యులు ఉన్న బీజేడీ, వైసీపీ మద్దతు కావాలి. ఢిల్లీ ఆర్డినెన్స్ స్థానంలో బిల్లు ఓటింగ్‌కు వచ్చినప్పుడు తమ నిర్ణయం వెల్లడిస్తామని బీజేడీ పేర్కొంది. వైసీపీ అధినేత జగన్‌రెడ్డి ఇంకా తన నిర్ణయాన్ని వెల్లడించలేదు. గత ఏడాది, వివాదాస్పద బిల్లుపై రాజ్యసభలో ఓటింగ్ సందర్భంగా ఈ రెండు పార్టీలు మధ్యే మార్గంగా వాకౌట్ చేశాయి. ఇది సభలో మెజారిటీ మార్కును తగ్గించడం ద్వారా ప్రభుత్వానికి సహాయపడింది. ఈసారి కూడా అలాగే చేస్తే మెజారిటీ మార్కును 111కి పడిపోతుంది. బీజేపీ, దాని మిత్రపక్షాలకు ఉన్న 112 మంది సభ్యుల బలంతో బిల్లు గట్టెక్కుతుంది. బీజేడీ, వైసీపీ బిల్లుకు వ్యతిరేకంగా ఓటేస్తే ప్రభుత్వానికి ఇబ్బంది తప్పదు. అయితే ఆ పరిస్థితి కనిపించటం లేదు. ఢిల్లీ ఆర్డినెన్స్‌పై ఓటింగ్‌కు ముందు రాజ్యసభకు ఇద్దరు సభ్యులను నామినేట్ చేసే అవకాశం కూడా ప్రభుత్వానికి ఉంది. దాని బలం 114కి పెరుగుతుంది. రాజ్యసభలో ఒక్కో సభ్యుడు ఉన్న మాయావతికి చెందిన బహుజన్ సమాజ్ పార్టీ (బిఎస్‌పి), జనతాదళ్ సెక్యులర్, తెలుగు దేశంపార్టీ (టీడీపీ) నుండి కూడా కేంద్ర ప్రభుత్వం మద్దతును ఆశిస్తోంది.

## 2,400 కోట్ల విలువైన డ్రగ్స్ ధ్వంసం

### వర్చువల్‌గా వీక్షించిన అమిత్ షా

న్యూఢిల్లీ: అన్ని రాష్ట్రాల యాంటీ నార్కోటిక్స్ టాస్క్ ఫోర్స్(ఎఎన్‌టిఎఫ్)ల సమన్వయంతో సోమవారం దేశంలోని వివిధ ప్రాంతాల్లో రూ. 2,300 కోట్ల విలువైన మాదకద్రవ్యాలను నార్కోటిక్స్ కంట్రోల్ బ్యూరో(ఎన్‌సిబి) ధ్వంసం చేసింది. కేంద్ర హోంమంత్రి అమిత్ షా వర్చువల్ విధానంలో డ్రగ్స్ విధ్వంసాన్ని పర్యవేక్షించారు. న్యూఢిల్లీలో డ్రగ్స్ ట్రాఫికింగ్, జాతీయ భద్రత అనే అంశంపై జరిగిన ప్రాంతీయ సదస్సుకు షా అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా 2,416కోట్ల అంచనా విలువ కలిగిన 1,44,000 కిలోల డ్రగ్స్ ధ్వంసం చేశారు.ఈ డ్రగ్స్‌లో ఎన్‌సిబి హైదరాబాద్ యూనిట్ స్వాధీనం చేసుకున్న 6,590 కిలోలు, ఇండోర్ యూనిట్ స్వాధీనం చేసుకున్న 822 కిలోలు, జమ్మూ యూనిట్ స్వాధీనం చేసుకున్న 356 కిలోలు ఉన్నాయని హోం వ్యవహారాల మంత్రిత్వ శాఖ(ఎంహెచ్ఎ) తెలిపింది.

అస్సాంలో1,486 కిలోలు, చండీగఢ్‌లో 229 కిలోలు,గోవాలో 25కిలోలు, గుజరాత్‌లో 4,277 కిలోలు,హర్యానాలో 2,458కిలోలు,జమ్మూ కాశ్మీర్‌లో 4,069కిలోలు, మధ్యప్రదేశ్‌లో 1,03,884 కిలోలు, 159మహారాష్ట్రలో కిలోలు, త్రిపురలో 1,803 కిలోలు, ఉత్తరప్రదేశ్‌లో 4,049 కిలోల డ్రగ్స్‌ను ధ్వంసం చేశారు.

దీంతో ఈ ఏడాదిలో ధ్వంసం చేసిన డ్రగ్స్ మొత్తం దాదాపు 10 లక్షల కిలోలకు చేరుకుంది. ఈ డ్రగ్స్ మొత్తం విలువ రూ. 12,000 కోట్లు.

## యూట్యూబర్ ఇంట్లో ఐటీ సోదాలు

న్యూఢిల్లీ: ఉత్తరప్రదేశ్‌లోని ఒక యూట్యూబర్ ఇంట్లో ఆదాయపు పన్నుశాఖ దాడులు నిర్వహించగా 24 లక్షల రూపాయల నగదు దొరికింది. తస్లీమ్ అనూ వ్యక్తి కొన్నేళ్లుగా యూట్యూబ్ ఛానెల్‌ని నడుపుతున్నాడని, ఒకకోటి రూపాయల పైనే సంపాదించాడని ఆదాయపు పన్ను అధికారులు తెలిపారు. యూట్యూబర్ చట్టవిరుద్ధమైన మార్గాల ద్వారా డబ్బు సంపాదించాడని అధికారులు చేబుతుండగా, తస్లీమ్ కుటుంబం మాత్రం ఆ ఆరోపణలను తిరస్కరించింది.యూపీలోని బరేలీలో ఉంటున్న తస్లీమ్, షేర్ మార్కెట్‌కు సంబంధించిన వీడియోలు తీస్తూ, ఆదాయపు పన్ను కూడా చెల్లిస్తున్నాడని అతని సోదరుడు ఫిరోజ్ పేర్కొన్నాడు. ట్రేడింగ్ హబ్ 3.0అనే యూట్యూబ్ ఖాతాను తన సోదరుడు నిర్వహిస్తున్నాడని తెలిపాడు. వారి మొత్తం ఆదాయం రూ.1.2 కోట్లపైన ఉందన్నాడు. ఇప్పటికే రూ.4 లక్షల పన్నులు చెల్లించారన్నారు. మా యూట్యూబ్ ఛానెల్ నుండి మాకు మంచి ఆదాయం వస్తుంది,ఇది నిజం. ఈ దాడి చాలా ప్రణాళికాబద్ధమైన కుట్ర అని ఫిరోజ్ అన్నాడు. తస్లీమ్ తల్లి కూడా తన కొడుకును తప్పుగా ఇరికించారని ఆరోపించారు.

# క్రిమియా వంతెనపై పేలుళ్లు



కీవ్: ఉక్రెయిన్ ప్రయోగిస్తున్న నీటి డ్రోన్లు రష్యాను కలవరపెడుతున్నాయి. ఈ డ్రోన్లను ప్రయోగించి అత్యంత కీలకమైన క్రిమియా వంతెనపై ఉక్రెయిన్ మరోసారి పేలుళ్లు జరిపింది. రష్యా, క్రిమియాలను కలుపుతూ రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ ప్రతిష్టాత్మకంగా నిర్మించిన కెర్చ్ వంతెనపై మరోసారి పేలుళ్లు సంభవించాయి. ఈ పేలుళ్లలో ఇద్దరు మృతి చెందారు. 2014లో ఉక్రెయిన్ నుండి క్రిమియాను రష్యా స్వాధీనం చేసుకుంది. తరువాత క్రిమియా ద్వీపకల్పాన్ని రష్యాతో కలుపుతూ కెర్చ్ జలసంధిపై 19 కిలోమీటర్ల పొడవైన ఈ వంతెనను పుతిన్ నిర్మించారు. 2018లో ఒక ట్రక్కును నడపడం ద్వారా ఈ వంతెనను పుతిన్ స్వయంగా ప్రారంభించారు. ఈ కెర్చ్ వంతెన, ఉక్రెయిన్‌లోని రష్యన్ సైనికులకు సామాగ్రిని రవాణా చేయడానికి కీలకమైన మార్గంగా పనిచేస్తుంది. గత ఏడాది అక్టోబర్‌లో, శక్తివంతమైన పేలుడులో వంతెన కొంత భాగం దెబ్బతింది. వంతెనను దాటుతున్నప్పుడు ట్రక్కు పేలడంతో పేలుడు సంభవించిందని, ముగ్గురు వ్యక్తులు మరణించారని రష్యా అధికారులు తెలిపారు. దీనిని ఉక్రేనియన్ భద్రతా దళాలు పాల్పడిన ఉగ్రవాద దాడిగా అప్పట్లో పుతిన్ అభివర్ణించారు. ఆ తర్వాత రాజధాని కీవ్‌తో సహా ఉక్రేనియన్ నగరాలపై ప్రతీకార దాడులకు ఆదేశించారు. క్రిమియాకు ఇంధనం, ఆహారం, ఇతర ఉత్పత్తుల సరఫరాకు ఈ వంతెన కీలకమైనది, ఇక్కడ సెవాస్టోపోల్ నౌకాశ్రయం రష్యా నల్ల సముద్ర నౌకాదళానికి స్థావరంగా ఉంది. గత ఏడాది ఫిబ్రవరి 24న ఉక్రెయిన్‌పై మాస్కో దండెత్తిన తర్వాత, దక్షిణ ఉక్రెయిన్‌లోని ఖేర్సన్ ప్రాంతం మరియు దాని పక్కనే ఉన్న కొన్ని జపోరిజిజియా ప్రావిన్స్‌ని స్వాధీనం చేసుకోవడానికి క్రిమియా నుండి బలగాలను పంపిన తర్వాత రష్యా దళాలకు ఇది ప్రధాన సరఫరా మార్గంగా మారింది. కాగా ఈ వంతెనను సోమవారం తమ దళాలు నీటిలో ప్రయాణించే డ్రోన్‌లను ఉపయోగించి పేల్చి వేశాయని ఉక్రెయిన్ ప్రకటించింది. క్రిమియన్ వంతెనపై నేటి దాడి నౌకాదళం చేపట్టిన ప్రత్యేక ఆపరేషన్ అని పేర్కొంది. బ్రిడ్జిని చేరుకోవడం కష్టమైనప్పటికీ చివరికి అది సాధ్యమైంది తెలిపింది. ఈ రోడ్డు కం రైలు వంతెనపై అత్యవసర పరిస్థితి కారణంగా సోమవారం తెల్లవారుజామున ట్రాఫిక్ నిలిపివేసినట్లు రష్యా మద్దతుగల క్రిమియా పాలకుడు సెర్గీ అక్సియోనోవ్ చెప్పారు.

## తీరానికి కొట్టుకు వచ్చి భారీగా తిమింగలాలు మృతి



లండన్: స్కాట్లాండ్‌లోని పశ్చిమ ఐల్స్ బీచ్‌లో 50కి పైగా పైలట్ తిమింగలాలు సామూహికంగా తీరానికి కొట్టుకువచ్చి మృతి చెందినట్లు బీబీసీ నివేదించింది. ఐల్స్ తీరానికి 55 తిమింగలాలు కొట్టుకువచ్చాయి. సమాచారం అంది రెస్క్యూ టీమ్‌లు వచ్చేసరికి దాదాపు 15 మాత్రమే సజీవంగా ఉన్నాయి. కదలికలు చురుగ్గా ఉన్న రెండు చురుకైన తిమింగలాలను తిరిగి సముద్రంలోకి పంపించేందుకు ప్రయత్నించారు. అయినా ఫలితం లేకపోయింది. రెస్క్యూ టీమ్‌ల కళ్ల ముందే మొత్తం అన్ని తిమింగలాలు మృతి చెందాయి. ఇవి ఒడ్డుకు కొట్టుకు రావటానికి కారణాలు తెలియరాలేదు. బహుశా ఆడ తిమింగలాన్ని అనుసరించి మిగిలినవి వచ్చి ఉంటాయని భావిస్తున్నారు. ఈ జాతి తిమింగలాల్లో బంధాలు బలంగా ఉంటాయి. చనిపోయిన తిమింగలాలలో ఒకటి పిల్ల తిమింగలానికి జన్మనిచ్చే క్రమంలో తీవ్ర అస్వస్థతకు లోనైనట్లుగా కనిపిస్తోందని రెస్క్యూ టీమ్ సభ్యుడొకరు చెప్పారు. అది ఒడ్డుకు కొట్టుకు రావటంతో దానిని అనుసరిస్తూ మిగిలినవి వచ్చి ఉంటాయని భావిస్తున్నారు.

## చైనా దక్షిణ ప్రాంతంలో తుఫాన్ భయం

**- భారీగా ప్రజల తరలింపు, అనేక విమానాలు రద్దు -**

బీజింగ్: చైనా దక్షిణ ప్రాంతం, దాని దగ్గర్లో ఉన్న వియత్నాం దేశాలకు భారీ తుఫాన్ ప్రమాదం పొంచి ఉంది. ముందు జాగ్రత్తగా సోమవారం చైనా దక్షిణ ప్రాంతంలో వేల మంది ప్రజలను ఖాళీ చేయించి, సురక్షిత ప్రాంతాలకు తరలించారు. పదుల సంఖ్యలో విమాన సర్వీసులు రద్దు చేశారు. సోమవారం రాత్రి ఈ తుఫాన్ తీరాన్ని తాకే సమయంలో గ్వాంగ్‌డాంగ్ నుండి హైనాన్ ప్రావిన్సుల వరకు దక్షిణ తీరప్రాంతాన్ని శక్తివంతమైన గాలులలో, భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని చైనా వాతావరణ యంత్రాంగం తెలిపింది. ఇక్కడ రెండవ అతి పెద్ద హెచ్చరిక ఆరెంజ్ అలర్ట్ జారీ చేశారు. వియత్నాంలో కూడా అధికారులు సోమవారం మధ్యాహ్నం నుండి క్వాంగ్ నిన్హ్ , హై ఫాంగ్ ప్రావిన్సులలో సుమారు 30,000 మందిని తరలించారు. ఇటీవలి సంవత్సరాలలో గల్ఫ్ ఆఫ్ టోంకిన్‌ను తాకిన అతిపెద్ద తుఫానులలో ఇఇఇ కూడా ఒకటి కావొచ్చని వియత్నాం విపత్తు ప్రతిస్పందన కమిటీ తెలిపింది. పర్యాటకులు సురక్షితం కాని దీవులను విడిచిపెట్టాలని సూచించారు. విమానయాన సంస్థలు అనేక సర్వీసులను రద్దు చేశాయి. ప్రధాన మంత్రి ఫామ్ మిన్ చిన్హ్.. తక్షణ సహాయ, పునరావాస పనుల



కోసం సిద్ధం కావాలని విపత్తు ప్రతిస్పందన బృందాలను ఆదేశించారు, భారీగా వరదలు సంభవించే అవకాశం ఉందని విపత్తు ప్రతిస్పందన కమిటీ హెచ్చరించింది. ఆసియా ఆర్థిక కేంద్రం హాంకాంగ్ స్టాక్ మార్కెట్‌లో సోమవారం ట్రేడింగ్ రద్దు చేశారు. సోమవారం మధ్యాహ్నం 2:00 గంటల సమయంలో హాంకాంగ్‌కు నైరుతి దిశలో 280 కిలోమీటర్ల దూరంలో ఈ తుఫాన్ ఉందని నగర వాతావరణ అబ్జర్వేటరీ తెలిపింది. తుఫాను కారణంగా లోతట్టు ప్రాంతాలలో వరదలు వచ్చే అవకాశం ఉందని హెచ్చరించింది. ఫెర్రీలతో పాటు నగరంలోని ప్రజా రవాణా సర్వీసులు చాలా వరకు నిలిపివేశారు. విమానాల రద్దు, ఆలస్యం కారణంగా వేలాది మంది ప్రయాణికులు ఇబ్బందులు పడ్డారని హాంకాంగ్ ఎయిర్‌పోర్ట్ అథారిటీ తెలిపింది.

## తాబేలుకు సీటీ స్కాన్



అలబామా: చాలా అరుదైన ఘటనగా చెప్పుకునేలా అమెరికాలోని ఒక వైద్యశాలలో తాబేలుకు సీటీ స్కాన్ నిర్వహించారు. అంతరించిపోతున్న జాతికి చెందిన కెంప్స్ రిడ్లీ సముద్రపు తాబేలుకు అలబామాలోని డెకాటూర్ మోర్గాన్ హాస్పిటల్‌లో సీటీ స్కాన్ చేశారు. 2019లో ఒక మత్స్యకారుని చేపల వలలో ఈ తాబేలు చిక్కుకుంది. అప్పుడు దాని ఒంటిపైన ఉన్న చిప్పకు గాయం కావటంతో ఇన్‌ఫెక్షన్లకు గురయ్యే అవకాశం ఉండటంతో దానిని తిరిగి సముద్రంలోకి పంపలేదు. కాలే అని పేరు పెట్టి ఈ తాబేలును కుక్ మ్యూజియం ఆఫ్ నేచురల్ హిస్టరీలో ఉంచారు. మ్యూజియం సిబ్బంది దానిని కంటికి రెప్పలా చూసుకుంటున్నారు. వైద్య సమస్యల కారణంగా, దీనికి క్రమం తప్పకుండా పశువైద్యులె పర్యవేక్షిస్తున్నారు.

ఈ నేపథ్యంలో గతంలో తగిలిన గాయం ఎంతవరకు నయమయిందో తెలుసుకు నేందుకు పశువైద్యులు, మ్యూజియం వైద్య సిబ్బందితో పాటు ఆసుపత్రి వైద్యుల ఆధ్వర్యంలో ఆదివారం సీటీ స్కాన్ తీశారు. డెకాటూర్ మోర్గాన్ హాస్పిటల్‌లో సీటీ స్కాన్ తీసిన మొదటి జంతువుగా ఈ విధంగా కాలే చరిత్ర సృష్టించింది. స్కానింగ్ సమయంలో తాబేలును టేబుల్ నుండి దూకకుండా ఉంచడానికి, కదలకుండా పట్టుకోవటానికి పశువైద్యుల సాయం తీసుకోవాల్సి వచ్చిందని ఒక రేడియాలజిస్ట్ చెప్పారు. కెంప్స్ రిడ్లీ అనేది ప్రపంచంలోని అత్యంత అరుదైన సముద్ర తాబేళ్లలో ఒకటి. వాటి జనాభా 1940, 1980ల మధ్య భారీగా క్షీణించింది. ప్రస్తుతం ఇవి అంతరించిపోతున్న జాతుల జాబితాలో ఉన్నాయి.

# పాత రుచి కొత్త రంగు స్టిక్కర్ సీఎం



బాబు కట్టిన
టిడ్కో ఇళ్ళకు





రంగులు వేసి
తానే కట్టినట్టు బిల్డప్

బాబు తెచ్చిన
కంపెనీలు






తానే తెచ్చినట్టు
హడావిడి

చంద్రన్న భీమా





వైఎస్ఆర్ భీమాగా
మారింది

ముఖ్యమంత్రి
ఐ కేంద్రాలు






కంటి వెలుగుగా
మార్పు

ఎన్టీఆర్ భరోసా
పెన్షన్







వైఎస్ఆర్ పెన్షన్
కానుకగా పేరు మార్పు

బాబు కట్టిన
వైజాగ్ ఉడా పార్క్






వైఎస్ఆర్ పార్క్ గా
పేరు మార్పు

ప్రతిభా
పురస్కారాలకు






అబ్దుల్ కలాం పేరు
తీసేసి వైఎస్ పేరు

బడి పిలుస్తుంది
కాస్తా






రాజన్న బడి బాట
అయ్యింది